8-2Pg1exHMNWJQEV.qxd:8-2Pg1exHMNWJQEV.qxd 1/1/02 7:09 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
8-2-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 08 పేజీలు: 16 వెల: 8.00

ట్రేడ్ డీల్‌తో రైతులకు నష్టంరాదు: పీయూష్ గోయల్ 5లో
ఉక్రెయిన్-రష్యా యుద్ధం జూన్‌లోగా ముగింపు!

## 10 మంది నగరపాలక కమిషనర్ల బదలీ
### ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పది మంది నగర పురపాలక కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. పోస్టింగ్ కోసం వేచి ఉన్న కొందర్ని పలు చోట్ల నియమించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం వేచి ఉన్న ఎం.జస్వంతరావును అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్‌గా నియమించారు. అక్కడి కమిషనర్ బి.బాలస్వామిని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్‌గా బదిలీ చేశారు. పల్నాడు పట్టణాభివృద్ధి సంస్థ కార్యదర్శి జి.సాంబశివరావును గుంటూరు నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ చేశారు. అక్కడి డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్యను పల్నాడు పట్టణాభివృద్ధి సంస్థ కార్యదర్శిగా నియమించారు. గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్‌ను ఆదోని మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు.

అక్కడి కమిషనర్ ఎం.కృష్ణను సీఆర్‌డీఏకి పంపారు. ఆయనకు సీఆర్‌డీఏ కమిషనర్ పోస్టింగ్ ఇవ్వనున్నారు. పోస్టింగ్ కోసంవేచి ఉన్న పి.సింహాచలంను ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థలో ఖాళీగా ఉన్న కార్యదర్శిస్థానంలో నియమించారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ కార్యదర్శి ఆర్. దేవసేనను బదిలీ చేసి తాడేపల్లి గూడెం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు. విజయవాడ నగరపాలక సంస్థలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.శివరాం ప్రసాద్‌ను వినుకొండ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు.

అక్కడి కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర పురపాలకశాఖ కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వంఆదేశించింది. కళ్యాణదుర్గం మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్ అలీ ఖాన్‌ను కమలాపురం నగర పంచాయతీ కమిషనర్‌గా నియమించారు. అక్కడి కమిషనర్ బి.ప్రహ్లాద్ రాష్ట్ర పురపాలకశాఖ కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయనున్నారు.

# క్వాంటం వ్యాలీకి శ్రీకారం



కౌలాలంపూర్ విమానాశ్రయం నుంచి మలేసియా ప్రధాని అనర్వ ఇబ్రహీంతో కలిసి కారులో ప్రయాణిస్తున్న ప్రధాని మోడీ

## భారత్ బాటలోకి ప్రపంచ దేశాలు

యుఎస్, యుకె, ఆస్ట్రేలియా సహా పలు దేశాలు భారత్‌తో ట్రేడ్ డీల్స్

ఎన్నో దేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా ఇండియా: మలేసియా సదస్సులో ప్రధాని మోడీ

**కౌలాలంపూర్, ఫిబ్రవరి 7:** వాణిజ్యం, ఆర్థికవృద్ధిలో విశ్వసనీయ భాగస్వామిగా భారత్ కొనసాగుతోందని, ఇప్పటికే పెట్టుబడులకు హబ్‌గా భారత్ నిలిచిందని ప్రధానిమోడీ అన్నారు. ఇందుకు ఉదాహరణగా ఆయా దేశాలు భారత్‌లో చేసుకున్న ట్రేడ్ డీల్స్‌ను ఉదహరించారు. యుకె, ఈయు, యుఎస్‌ఎ, యుఎఇ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్ వంటి దేశాలు ఇపుడు భారత్‌ను >>2

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు 2లో

### దేశంలోనే మొదటి క్వాంటం వ్యాలీకి అమరావతిలో శంకుస్థాపన

కేంద్రమంత్రి జితేందర్ సింగ్‌తో కలిసి భూమి పూజ చేసిన సిఎం చంద్రబాబు

దేశ క్వాంటం భవిష్యత్తుకు ఇది పునాది: కేంద్ర మంత్రి జితేందర్‌సింగ్

50 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం



శనివారం ఉద్దండరాయునిపాలెంలో క్వాంటం వ్యాలీకి భూమి పూజ చేస్తున్న కేంద్రమంత్రి జితేందర్ సింగ్, సిఎం చంద్రబాబు తదితరులు. చిత్రంలో మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో దేశ క్వాంటమ్ భవిష్యత్తుకు పునాది పడిందని కేంద్ర మంత్రి జితేందర్‌సింగ్ ఉద్ఘాటించారు. క్వాంటమ్ టెక్నాలజీ అన్ని రంగాల్లోనూ కీలకం కానుందని ఆయన అన్నారు. ఈ సాంకేతికత త్వరలోనే మన జీవితంలో భాగం కానుందని తెలిపారు. "డీప్ సీ మిషన్‌కు త్వరగా అనుమతులు ఇచ్చాం. నేషనల్ క్వాంటం మిషన్‌ను కేంద్రం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు అట్టహాసంగా శంకుస్థాపన జరిగింది. శిలా ఫల కాన్ని ఉద్దండరాయునిపాలెంలో మధ్యాహ్నం 3గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ కలిసి ఈ భారీ ప్రాజెక్టుకు భూమి పూజ నిర్వహించి పునాదిరాయి వేశారు. ఈ పునాదిరాయి దేశ క్వాంటం మిషన్‌కు మూలం కానుంది. ఈ సందర్భంగా కేంద్ర >>2

## ప్రపంచంలోనే టాప్‌కు ఏపి

రాష్ట్ర గమనగతికి క్వాంటం కీలకం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో ఏపీ అత్యున్నత స్థాయిలో నిలువనున్నదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడ దీమా వ్యక్తం చేసారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి జితేంద్రతో కలిసి పునాదిరాయి వేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారత్‌కు కూడా ఇదొక చారిత్రాత్మక దినమన్నారు. ఇవాళ క్వాంటం వ్యాలీ భవనాలకు >>2

## పరకామణి వివాదంలో స్తబ్దత!

కేసు దర్యాప్తుపై మౌనంగా ఎసిబి, సిఐడి, ఊసేలేని ఐటి, ఇడి రంగప్రవేశం



**తిరుపతి, పిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి కోట్లాదిమంది భక్తులు ముడుపులుగా మొక్కుబడుల రూపంలో సమర్పించే కానుకల లెక్కింపుల్లో మూడేళ్ళక్రిందట పరకామణిలో చోరీ ఉదంతంపై స్తబ్ధత నెలకొంది. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన హైకోర్టు ధర్మాసనం పూరిస్థాయిలో విచారణకు ఏసిబి, సిఐడి విభాగాల అధికారులను ఆదేశించింది. అదే సమయంలో రాబట్టిన నిందితుడు రవికుమార్ వివరాలను ఐటి,ఇడి శాఖలకు కూడా అందజేయాలని మూడునెలల క్రిందట హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఈ ఆదేశాలతో పరకామణి చోరీ కేసు సమగ్రంగా దర్యాప్తు జరుగుతుందని భక్తులు విశ్వాసంతో ఉన్నారు.అయితే గత ఏడాది డిసెంబర్ నుండి ఈ కేసులో ఇప్పటివరకు ఏం జరిగిందనేది ఊసేలేకపోయింది.

తిరుమలలోని పరకామణిలో 2023లో జరిగిన చోరీకేసులో నిందితుడు సివి రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని గత డిసెంబర్‌లోనే రాష్ట్ర హైకోర్టు సంచలన ఆదేశాలిచ్చింది. ఇంకా ఈ కేసులో సిఐడి, ఏసిబి అధికారులు వేర్వేరుగా విచారణ చేయొచ్చని కూడా కీలక ఆదేశాలు జారీచేసింది. ఆ రెండు విభాగాలు చేసిన కేసు వివరాలను ఆదాయ పుపన్నుశాఖ(ఐటి),ఎన్‌ఫోర్స్ మెంట్‌డైరెక్టరేట్)ఇడి)లకు అందజేయాలని పేర్కొంది.ఈ కేసులో సమగ్రంగా చేపట్టే దర్యాప్తు విషయాలను కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఆ రెండు శాఖల అధికారులతోపంచుకోవాలని ధర్మాసనం స్పష్టం చేయడం జరిగింది. పరకామణి చోరీ కేసులో సిఐడి, ఏసిబి డిజిలు వేర్వేరుగా రెండు విడతలుగా దాఖలు చేసిన నివేదికలను హైకోర్టు ధర్మాసనం పరిశీలించింది. ఈ ఉదంతంలో నిందితుడు రవికుమార్ లోక్‌అదాలత్‌లో కేసు రాజీ చేసుకోవడంపై, అతని ఆస్తులపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగించేందుకు ఆదేశాలిచ్చింది. సిఐడి అధికారులు 2023 ఏప్రిల్ 29న తిరుమల పరకామణిలో గుమస్తా సివి రవికుమార్ అమెరికన్ డాలర్లు చోరీకి సంబంధించి 40మందివరకు సాక్షులను, పోలీసు, విజిలెన్స్ అధికారులను, ఫిర్యాదిదారుడ్ని, కేసుకు సంబంధం ఉన్న వ్యక్తులను గత నవంబర్ 6వతేదీ నుండి సుదీర్ఘంగా విచారణ చేపట్టి వివరాలు సేకరించిన విషయం విదితమే. 156 పేజీల నివేదికలను హైకోర్టుకు అందజేసింది. ఆ తరువాత రవికుమార్ పరకామణిలో చోరీ కేసుపై స్వతహాగా ఓ వీడియోను విడుదల చేయడం, మహాపాపం ,క్షమించరాని పెద్దతప్పు చేశానని, అందుకే తన కు సంబంధించిన ఆస్తుల్లో 14కోట్ల రూపాయలు దేవునికి కానుకగా గిఫ్ట్‌డీడ్‌పేరుతో రాసిచ్చానని వెల్లడించాడు. ఇదే కేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన >>2

## 9న సిఎం ఢిల్లీకి

**విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారైంది. ఈ నెల 9వ తేదీన సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీతో సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. లడ్డూ వివాదంలో సిట్ ఇచ్చిన నివేదిక పైన ఢిల్లీ పెద్దలతో చర్చించే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. అదే సమయంలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా ఢిల్లీలో కసరత్తు జరుగుతోంది. ఏపీకి మరో బెర్తు >>2

## జోగి రమేశ్‌పై నాన్‌బెయిలబుల్ కేసు

**విజయవాడ ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్‌పై నాన్‌బెయిలబుల్ కేసు నమోదైంది. జగన్ పర్యటనలో పోలీసు విధులకు ఆటంకం కలిగించారని, ఇబ్రహీంపట్నం పీఎస్‌లో ఎస్ఐ రవి వర్మ ఫిర్యాదు చేశారు. బైక్ ర్యాలీ, జన సమీకరణ,పబ్లిక్ న్యూసెన్స్ చేశారని రోడ్లు బ్లాక్‌చేశారని,ప్రజలకు ఇబ్బందులు కలిగించారని జోగిపై ఫిర్యాదు చేశారు. సున్నిత ప్రాంతాల్లో రెచ్చగొట్టేలా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



అంతుచిక్కని 'కల్తీ నెయ్యి'

## అసలు దోషులు!

### ఏకసభ్య కమిషన్‌తో గుట్టువీడుతుందా?

**తిరుమల,పిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వునూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అందించిన కేసులో ప్రధాన దోషులెవరనేది తేల్చలేకపోతున్నారని భక్తుల్లో హాట్‌టాపిక్‌గా మారింది. టిటిడికి నెయ్యి సరఫరాపేరుతో 2019-24వరకు టెండర్ల నిబంధనలు మార్చి అడుగడుగునా గత ఐదేళ్ళలో నిబంధనలు ఉల్లంఘించారనేది సిబిఐ అధికారులు సేకరించిన సమాచారం.ఏఆర్ డైరీ పేరుతో టెండర్లు దక్కించుకున్న వైష్ణవీ డైరీ ప్రతినిధులు నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ వే బిల్లులతో కల్తీనెయ్యి సరఫరా చేయడం. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన పొరబాట్లుపై అపచారంపై సిట్ నివేదిక రాష్ట్రప్రభుత్వం చేతికి అందడంతో అసలు దోషులు ఎవరనేది తేల్చేందుకు ఇప్పుడు కీలక మలుపుతిరగనుంది. ఇందుకోసం ఏకసభ్యకమిషన్‌ను నియమించి పూర్తిస్థాయిలో సమాచారం రబట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. గత ఐదేళ్లలో కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యి ట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టి >>2



8-2Pg2exHNWMJQE.qxd:8-2Pg2exHNWMJQE.qxd 1/1/02 7:12 AM Page 1





శ్రీశైలం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శనివారం సిఎం చంద్రబాబు నాయుడుకు అందజేస్తున్న చైర్మన్ రమేష్ నాయుడు

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**రాజంపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు రావాలని శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు శనివారం కలిసి ఆహ్వాన పత్రికఅందజేశారు.శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి 18 వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు కలగకుండా చక్కగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని సూచించారు. అనం తరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కూడా బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తనకు శివుడు అంటే చాలా ఇష్టము, భక్తి అని, శివరాత్రి బ్రహ్మోత్సవాలకు లేదా తదుపరి శ్రీశైలం కు కచ్చితంగా విచ్చేసి స్వామి అమ్మవారిని దర్శించుకుంటానని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ,ఈవో శ్రీనివాసరావు, వేద పండితులు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.




శనివారం తిరుపతిలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

# క్వాంటం వ్యాలీకి శ్రీకారం

>> మంత్రి జితేం దర్‌సింగ్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీ త్వరగా అందిపుచ్చుకుంటోంది. నేషనల్ క్వాంటం మిషన్‌కు రూ.6వేల కోట్లు కేటాయించామన్నారు. 2024 తర్వాత ప్రతిచోటా క్వాంటం టెక్నాలజీ పదమే వినిపిస్తోంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా వైద్యరంగంలో పెను మార్పులు ఉంటాయి. ఆవిష్కరణ సమయంలో అన్నీ చిన్నగానే కనిపిస్తాయి. కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది ఆ ఆవిష్కరణల విలువ ఏమిటో? క్వాంటం కంప్యూటింగ్ కమ్యూనికేషన్‌లోనూ కీలక మార్పులు తేనుంది. క్వాంటం టెక్నాలజీలో మనం ప్రపంచాన్ని నడిపించే దశలో ఉన్నాం. క్వాంటం ఫలాలు అందిపుచ్చుకునేందుకు మిగతా రాష్ట్రాలూ ముందుకు రావాలి. వికసిత్ భారత్ లక్ష్యంలో ఏపీ కీల కం కానుంది" అని కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. విప్లవాత్మక టెక్నాలజీకి చిరునామాగా నిలవబోయే ఈ వ్యాలీని సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించాలని నిర్ణయించారు. క్వాంటం కంప్యూటింగ్ సహా, కమ్యూ నికేషన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం సెన్సార్స్, డిఫెన్స్, హెల్త్ కేర్, ఫైనాన్స్ తదితర రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ నిలవనుంది.

**ఐబీఎం క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్, వైసర్ క్వాంటం ట్యాలెంట్ హాబ్:** ఈ ప్రాజెక్టులో భాగంగా రెండు వరుసల్లో 8 భారీ టవర్ల నిర్మాణం చేపట్టారు. అందులో ఒకటి 48 అంతస్తులు కాగా, మరొకటి 29 అంతస్తుల ఎత్తుతో రాజధానికే తలమానికంగా నిలిచేలా ప్లాన్ చేశారు. మొత్తం 8.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ నిర్మాణాలు సాగాయి. అలాగే, రెండెకరాల స్థలంలో 43 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో జీ ప్లస్ వన్ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవన నిర్మాణానికి అంకురార్పణ చేశారు. ఈ ప్రతిష్టాత్మక టవర్ల నిర్మాణ బాధ్యతను ప్రముఖ సంస్థ ఎల్ అండ్ టీ తీసుకోగా, క్వాంటం కంప్యూటర్ల తయారీలో గ్లోబల్ జెయింట్ ఐబిఎం భాగస్వామి అయ్యింది. వీటికి అవసరమైన సాఫ్ట్‌వేర్ సేవలను అందించేందుకు టీసీఎస్ ముందుకు వచ్చింది. అమరావతిలో 133





శనివారం ఉద్దడరాయునిపాలెం క్వాంటం వ్యాలీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జితేందర్ సింగ్. హాజరైన జనవాహిని

క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి ప్రపంచ స్థాయి నగరాల సరసన మన రాజధాని కూడా నిలిచింది. సభలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న సేవా రంగంలో క్వాంటం కంప్యూటింగ్‌ది ప్రధాన పాత్ర అని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌ను టెక్ రాజధానిగా తీర్చిదిద్దిన చంద్రబాబు నేతృత్వంలో సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. క్వాంటం భవనానికి శంకుస్థాపనతో దేశ భవిష్యత్ సాంకేతికతకు అమరావతిలో పునాది వేశామని మంత్రి లోకేశ్ అన్నారు. ఇప్పటికే 50 వేల మందికి పైగా యువత క్వాంటం కంప్యూటింగ్ శిక్షణ పొందారని వివరించారు. మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల కేంద్రంగా అమరావతి క్వాంటం కేంద్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అమరావతిలో ఏర్పాటు కాబోయే క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ (క్యూఐసి) ప్రపంచంలోని మిగతా 35 క్యూఐసిల కంటే ప్రత్యేకంగా నిలవబోతుందని ఐబిఐ సీటీవో అమిత్ సింఘీ విశ్వా సం వ్యక్తం చేశారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో వివిధ రం గాల్లో ఆవిష్కరణలకు ఇది కీలకం కానుందని తెలిపారు. అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ క్వాంటం నెర్వ్ సెంటర్ గా మారుతుంది. అమరావతి క్వాంటం వ్యాలీ నుంచి క్వాంటం హార్డ్ వేర్ యాక్సెస్ ఉంటుంది. పరిశోధనలు, ఆవిష్కరణల కోసం కొత్త ఆల్గారిథమ్స్, క్రిప్టో గ్రఫీ అవసరం అవుతుంది. దానికి అనుగుణంగా నిపుణులు అవసరం. అందుకే అమరావతిలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 35 క్యూఐసీలతో పాటు భారత్‌లో మొదటి క్యూఐసీ అమరావతిలో అందుబాటులోకి వస్తోంది వైసర్ క్వాంటం ట్యాలెంట్ హబ్‌ను ఆవిష్కరించారు. వైసర్ సంస్థ ప్రతినిధి వరదాన్ మాట్లాడుతూ అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ద్వారా క్వాంటం రంగంలో నిపుణుల్ని తయారు చేసేలా వైసర్ సంస్థ శిక్షణ ఇవ్వనుంది. సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ద్వారా దశలవారీగా 2035 నాటికి 35 లక్షల మంది విద్యార్థులకు క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ ఇస్తాం. క్వాంటం హార్డ్ వేర్, సిమ్యులేటర్లు, టూల్ కిట్స్ సహా 10 వేల నిముషాల క్వాంటం హెచ్ పీసీ కంప్యూటర్ క్రెడిట్స్ ను ఇచ్చేలా నిర్ణయం. క్వాంటం రెడీ వర్క్ ఫోర్సు ను తయారు చేసే లక్ష్యంగా సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయనున్నాం. ఆధునిక టెక్నాలజీ ద్వారా అభివృద్ధి సాధించే విజన్ ఆంధ్రప్రదేశ్ లో భారత్ లోనూ కనిపిస్తోంది. భారతీయుడిగా దీని పట్ల నేను గర్విస్తున్నాను. అమరావతిలో వైజర్ క్వాంటం ట్యాలెంట్ హాబ్ ను ఆవిష్కరిస్తున్నాం.

వైసర్ సంస్థ అమెరికా వెలుపల తొలిసారి అమరావతిలో ఈ ఎక్స్ లెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేస్తోందన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, పి.నారాయణ, కందుల దుర్గేష్, ఐబీఎం, టీసీఎస్,ఎల్ అండ్ టీ సంస్థలకు చెందిన ప్రతినిధులు, తిరుపతి, చెన్నై ఐఐటీలకు చెందిన ప్రొఫెసర్లు, వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే టాప్‌కు ఎపి

>> మాత్రమే పునాది వేయటం లేదన్నారు..గ్లోబల్ క్వాంటం రెవల్యూషన్‌లో భాగమయ్యే నిపుణులకు కూడా పునాది వేసుకుంటున్నామన్నారు. ఐక్య రాజ్యసమితి కూడా ఈ ఏడాదిని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీగా ప్రకటించిందన్నారు.ఇది క్వాంటం ట్రాన్సిషన్ మూమెంట్ గా నిలిచిపోతుందని భావిస్తున్నానన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక సామర్థ్యాలు పెరుగుతున్న నేపథ్యంలో క్వాంటం టెక్నాలజీ ఓ కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. గతంలో వచ్చిన వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాన్ని భారత్ అందిపుచ్చు కోలేకపోయిందన్నారు.

కానీ ఐటీ విప్లవంలో మనం ముందడుగు వేశామన్నారు.గతంలో హైదరాబాద్ లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చి హైటెక్ సిటీ ప్రారంభించామన్నారు.అది ఓ గేమ్ చేంజర్ (గమనగతి మార్పు)గా మారి ఫలితాలను ఇస్తోందన్నారు.హైటెక్ సిటీ తరహాలోనే క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా అమరావతిని మారుస్తాం అన్నారు. భారత్ లో ఏర్పాటు చేస్తున్న తొలి అమరా వతి క్వాంటం వ్యాలీని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రారం భించారు. ఇది కూడా ఓ విప్లవంగా మారుతుందన్నారు. సాంకేతిక విప్లవాన్ని ఆచరించే ప్రధాని నరేంద్ర మోదీ కూడా బీఎస్ఎన్ఎల్ 4 స్టాగ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు ఈ సాంకేతికత ద్వారా 6 జీ కమ్యూనికేషన్ కూడా సాధ్యం అవుతుంది. గతంలో ఐటీ గురించి, సెల్ ఫోన్ల గురించి మాట్లాడితే నన్ను విమర్శించిన వారి పిల్లలు అంతా ఐటీ రంగంలో అమెరికాలో స్థిరపడ్డారు వచ్చే 30, 40 ఏళ్లలో ఆచరణలోకి వచ్చే అంశాలపై నేనెప్పుడూ ఆలోచన చేస్తానన్నారు. దానికి అనుగుణంగానే ప్రణాళికలు ఉంటాయన్నారు. టెక్నాలజీని అందిపుచ్చు కున్న దేశమే భవిష్యత్తులో అభివృద్ధి సాధించగలుగుతుం దన్నారు. క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలకు కేంద్రంగా ఏపీ మారుతుందన్నారు. ఇప్పటి వరకూ అంతా అమెరికాలోని సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడేవారు ఇక నుంచి అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడు కుంటారన్నారు.

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రాజధాని నిర్మాణం చేస్తున్నా అన్నారు. దీనికి ఇక్కడున్న రైతులే ప్రధాన భాగస్వాములు. గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్ గా అమరావతి తయారవుతుందన్నారు. భారత్ లోని మొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.



క్వాంటం వ్యాలీ భవనాల శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జితేందర్ సింగ్ తదితరులు

## భారత్ బాటలోకి ప్రపంచ దేశాలు

>> తమకు విశ్వసనీయ భాగస్వామిగా పరిగణిస్తున్నాయని ప్రధానిమోడీ చెప్పారు. కౌలాలంపూర్‌లో జరిగిన సదసుసలో ఆయన మాట్లాడుతూ అంతకుముందు భారత్ ఒక అతిపెద్ద మార్కెట్‌గా విదేశాలు చూసేవని ఇపుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హాబ్‌గా మారినట్లుచెప్పారు. పైదేశాలన్నీ కూడా భారత్‌తో వాణిజ్య ఒప్పందాలుచేసుకున్నాయని గుర్తుచేసారు. అంతకుముందు యూరోపియన్ యూనియన్‌తో చేసుకుంటే ఇపుడు అమెరికాతో కూడా భారత్ వాణిజ్య ఒప్పందంచేసుకుందని గుర్తుచేసారు. మలేసియాలో ఉన్న భారత సంతతి భారతీయులకు ఎన్నో విస్తృత అవకాశాలున్నాయని చెపుతూనే మలేసియాలో ఉన్న భారత సంతతి పౌఐరులకు ఓసిఐ ఇండియా కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఆరవ తరం పౌరులవరకూ కూడా ఈ కార్డులు జారీ అవుతాయన్నారు. మలేసియా విద్యార్థులు భారత్‌లో చదువుతున్నవారికి తిరువళ్లువార్ ఉపకారవేతనాలు అందిస్తామని అన్నారు. మలేసియాలో భారత కాన్సులేట్ కార్యాలయం సత్వరమే ఏర్పాటుచేస్తామన్నారు. భారత్ గడచిన దశాబ్దకాలంతో పోలిస్తే శరవేగంగా పరివర్తనం చెందుతోందన్నారు. 2015లో మనం కలుసుకున్నపుడు భారత్‌లోని పుష్కల అవకాశాలుప్రస్తావించానని, ఇపుడు భారత్ పనితీరును మీకు వివరిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే 11వ అతిపెద్ద ఆర్తికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్‌నిలిచిందని, ఇపుడు టాప్ మూడోదేశంగా మారుతున్నట్లు తెలిపారు. రక్షణరంగ ఎగుమతులు, మొబైల్ ఉత్పత్తుల్లో ప్రపంచ వ్యాప్తంగా టాప్‌లో నిలిచిందన్నారు. యుపిఐ ప్లాట్‌ఫామ్‌పై భారత్‌లో డిజిటల్‌లావాదేవీలు మరింతగా వేగం పుంజుకున్నాయన్నారు.మలేసియా పర్యటనలోప్రధానిమోడీ ఆర్థిక, డిజిటల్, సాంస్కృతిక, ఇరుదేశాల పౌరులమధ్య సాహిత్య సాంస్కృతిక బంధం పటిష్టంచేసేవిధంగా పరస్పరం కలిసి పనిచేస్తాయని అన్నారు. మలేసియాలో డిజిటల్ చెల్లింపులకు, రూపీ లావాదేవీలకు కూడా నాందిపడుతోందని మోడీ చెప్పారు. భారత సంతతి సమాజం ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేసియా అన్నారు. రోటీ కన్నై మలబార్ పరోటా, కొబ్బరి సుగంధ ద్రవ్యాలు వంటి పదార్థాలు కొచ్చిలో ఉన్నా కౌలాలంపూర్‌లో ఉన్నా వీటి రుచులు ఇరుదేశాలప్రజలకు సుపరిచితమేనన్నారు.మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం మంచి గాయకుడని ప్రధాని కొనియాడారు. ఆయన పాడిన ఒక భారతీయ పాట వైరల్ అయిందని గుర్తు చేసారు. తమిళ సంతతికి చెందిన ప్రజలు దశాబ్దాలుగా ఉంటున్నారని, వివిధరంగాల్లో వారు విస్తృత సేవలందిస్తున్నారని ప్రశంసించారు. భారత దేశ ప్రస్తుత ఉపరాష్ట్రపతి సిపిరాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్‌మురుగన్ తమిళనాడుకు చెందినవారేనని ఆయన ప్రవాస తమిళులకు గుర్తుచేసారు.

## అంతుచిక్కని 'కల్తీ నెయ్యి' అసలు దోషులు!

>> సారించి సిబిఐ సిట్ అధికారులు కీలకంగా పూర్తివివరాలు సేకరించారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు కూడా ఇప్పుడు పరిగణనలోనికి తీసుకుని ఆ దిశగా ముందుకు కదలనుంది. కర్త,కర్మ,క్రియలుగా తమిళనాడు ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్, సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక)సిఇఒ అపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను సిబిఐ అధికారులు రిమాండ్‌కు తరలించారు. లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా పాపంలో అసలు దోషులెవరనేది తేల్చే పనిలో సిబిఐ సిట్ కొంతవరకు దర్యాప్తు సాగించినా చివరలో చేతులెత్తేసిందనేది రాష్ట్రమంత్రిమండలి వ్యాఖ్యలు.ఈ కేసులో ఇప్పటికే పలువురు పాత్రదారులు రిమాండ్‌లో ఉండటం, కొందరు బెయిల్‌పై బయటకు రావడం జరిగింది. ఇప్పుడు సిట్ నివేదికలతో అసలు పాపం ఎవరిదనేది తేల్చేందుకు ఏకసభ్య కమిటీ నియామకం జరిగిన తరువాత గత టిటిడి బోర్డులో పెద్దలు, పూర్వ అధికారుల వ్యవహారంపై ఆరోపణలతో సమగ్ర దర్యాప్తు చేయనుందనేది ఇంకా టిటిడిలో హాట్‌టాఫిక్‌గా మారింది.ఈ కేసు వ్యవహారంలో గత టిటిడి ఇఒ,ఇదివరకు ఇఒగా కొనసాగిన అనిల్‌కుమార్‌సింఘాల్‌పై ప్రభుత్వం బదలీ వేటువేసింది. సుమారు 250కోట్ల రూపాయలు మేరకు పెద్ద స్కామ్ జరిగిందని, టిటిడిలో కొనుగోళ్ళ కమిటీలో కీలకంగా ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు, ఎఫ్ఎసిఎఒ,జిఎం కొనుగోళ్ళకమిటీ, నియామకాల విభాగం అధికారుల పరిస్థితి ఏమిటనేది సంచలనం రేకెత్తిస్తోంది.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు

### ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్న ఉభయదేశాలు

### కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసిన ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** భారత్-అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. దీనికి సంబంధించి ఇరు దేశాలు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఇరు దేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ చర్చల్లో కీలక పాత్ర పోషించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తాజా మధ్యంతర ఒప్పందాన్ని చరిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఇది భారతీయ ఎగుమతి దారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని.. ముఖ్యంగా ఎంఎస్ఎంఇలు, రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూర్తుందన్నారు. ఇక, రష్యా నుంచి చమురు కొనుగోల్లను నిలిపివేసేందుకు భారత్ అంగీకరించిందని అమెరికా తెలిపింది. తమ దేశం నుంచి భారీగా ఇంధనం, గ్యాస్‌ను దిగుమతి చేసుకునేందుకు అంగీకరించినట్లు వెల్లడించింది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని పేర్కొంది.

**వీటిపై ఎలాంటి రాయితీలు లేవు:** తాజా ఒప్పందంలో భాగంగా మొక్కజొన్న, గోధుమ, బియ్యం, సోయా, సుగంధ ద్రవ్యాలు, ధాన్యాలు, నూనెగింజలు, పౌల్ట్రీ, పాలు, జున్ను, ఇథనాల్, పొగాకుతోపాటు కొన్ని రకాల కూరగాయాలు, మాంసం వంటి వ్యవసాయ, పాల ఉత్పత్తులపై సుంకాల విషయంలో అమెరికాకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదని గోయల్ తెలిపారు. అన్ని వాణిజ్య చర్చల్లో రైతుల ప్రయోజనాలకే తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

**అదనపు సుంకాల తొలగింపు**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో గతేడాది భారత వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజా ఒప్పందం నేపథ్యంలో వాటిని తొలగిస్తున్నట్లు యుఎస్ పేర్కొంది. ఈ మేరకు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంకతం చేశారని వైట్‌హౌస్ పేర్కొంది. ఇది ఈ నెల 7 (శనివారం) నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే రానున్న 10 యేళ్లలో రక్షణ సహకారం విస్తరించుకునేందుకు ఇరు దేశాలు ఓ ఫ్రేమ్‌వర్క్‌కు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది.

## ఎపిలో చలనచిత్రాలకు త్వరలో నంది అవార్డులు



**విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్రాలకు త్వరలోనే నంది అవార్డులు ఇస్తామని ఎపి సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.సినిమా, టివి, నాటకరంగ కళాకారులకు ఇచ్చే నంది అవార్డులపై కీలక ప్రకటన చేశారు. నంది అవార్డులకు సిఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారని, త్వరలోనే అవార్డులు ఇస్తామని ప్రకటించారు. శనివారం మంత్రి మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో 2014, 2015, 2016 సంవత్సరాలకు గాను 2017లో నంది అవార్డులను అప్పటి ప్రభుత్వం (టిడిపి) ప్రకటించిందన్నారు..ఆ తర్వాత మళ్లీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అప్పటి నిబంధనల ప్రకారమే ఇప్పుడు కూడా అవార్డులు ఇవ్వాలా ? లేక మార్పులు ఏమైనా చేయాలా ? అనే దానిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణ నుంచి ఈ అవార్డులపై సలహాలు తీసుకుంటామని తెలిపారు. రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడించారు. నంది నాటకోత్సవాలను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు.

## ఎపిలో 3 హైస్పీడ్ కారిడార్‌లు

### కల్తీనెయ్యిలో క్లీన్‌చిట్ ఎవరిచ్చారో జగన్ చూపించాలి: కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

**తిరుపతి,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు కోట్లాదిమంది హిందూభక్తుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవారి లడ్డూల తయారీకి పెద్ద మొత్తంలో కల్తీనెయ్యిసరఫరా జరిగిందని వాస్తవమేనని కేంద్ర భారీపరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో జరిగిన పాపం, తప్పిదాలపై కల్తీనెయ్యి విషయంలో క్లీన్‌చిట్ ఇచ్చినట్లు జగన్ చెప్పడం ఆయన్ను ఆయనే సమర్థించుకోవడమని ఎద్దేవాచేశారు. ఆయనకు క్లీన్‌చిట్ ఎవరిచ్చారో చూపించాలని కేంద్రమంత్రి డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్నం తిరుపతిలోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, కె.అశోక్‌రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, నాయకులు వరప్రసాద్, భాస్కర్ తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాప్రతినిధులతో శ్రీనివాసవర్మ మాట్లాడుతూ వైసిపి నేత జగన్‌తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీనెయ్యికేసులో బిజెపి స్పందించడం లేదని చెప్పడం సరికాదన్నారు. పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని మంత్రి స్పష్టంచేశారు.ఎక్కడో ఉత్తరాఖండ్‌లో ఉండే బోలేబాబా డెయిరీ పాలు సేకరించలేదని, డెయిరీలేదని, సింథటిక్ నెయ్యిచేశారని విమర్శించారు. టిటిడిలో గతంలో టెండర్ల నిబంధనలలో పెద్దగా మార్పులు చేశారన్నారు. ఆ నెయ్యి తోనే స్వామివారికి దీపం పెట్టారని, హారతి ఇచ్చారని, అలాంటి నెయ్యిని కల్తీచేసి పాపం ఒడిగట్టారని ఆరోపించారు. జంతువుల కొవ్వు కలిసిందని ఎన్డీడిబి నివేదిక ద్వారా బయట పడిందన్నారు. తప్పుచేసిన వారికి శిక్ష తప్పదని కేంద్రమంత్రి వర్మ హెచ్చ రించారు. కేంద్రం నుండి కొత్తగా ఏడు హైస్పీడ్‌కారిడారలకు అనుమతి వచ్చిందని, ఇందులో మూడుకారిడార్లు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయని చెప్పారు. పోలవరం పూర్తిచేసేందుకు కేంద్రం పూర్తిసహాయ సహకారాలు అందిస్తోందని ఆయన తెలిపారు. కేంద్ర బడ్జెట్‌పై అసత్యఆరోపణలు వైసిపి నేతలు చేస్తు న్నారని, అయితే ఏపి అభివృద్ధికి కేంద్రం ఎప్పుడూ పూర్తి సహాయ సహకారాలుంటాయని తెలిపారు.

## గ్లోబల్ టెక్నాలజీ హాబ్‌గా అమరావతి

### క్వాంటమ్ ఎకో సిస్టమ్‌పై మంత్రులు

**విజయవాడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత తొలి క్వాంటమ్ ఎకో సిస్టమ్‌కు అమరావతిలో శంకుస్థాపన ఓ చారిత్రక ఘట్టమని మంత్రులు అచ్చెన్నాయుడు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, వంగల పూడి అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు ప్రశంసించారు. దేశ భవిష్యత్తును ముందే ఊహించే దూరదృష్టి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ హాబ్‌గా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడుతోందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇది కీలక మైలురాయి అని, అమరావతి కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా ప్రపంచ స్థాయి టెక్నాలజీ హాబ్‌గా రూపాంతరం చెందుతుందని అన్నారు. నవ్యాంధ్ర యువతకు ప్రపంచ స్థాయి ఉద్యో గాలు, అవకాశాలు, భవిష్యత్తు టెక్నాలజీలకు కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి వేస్తున్న పునాది, రేపటి భారత భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే అడుగని అన్నారు. గ్లోబల్ టెక్నాలజీలో సరికొత్త విప్లవం అమరావతి క్వాంటమ్ వ్యాలీ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో నవ్యాంధ్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన వెన్నెముకగా ఇది మారనుందని మంత్రులు వెల్లడించారు.

## నందిగామ వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం

**విజయవాడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. 39 మంది ప్రయాణికులతో బస్సు హైదరాబాద్ నుంచి విజయవాడ వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. కంచికచర్ల మండలం కీసర టోల్‌గేట్ వద్ద బస్సు వెనక ఇంజిన్‌లో పొగలు వచ్చాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే ప్రయాణికులంతా సురక్షితంగా బస్సు నుంచి దిగిపోయారు. అనంతరం మంటల్లో బస్సు పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మండలను ఆర్పివేశారు.

## 9న సిఎం ఢిల్లీకి

>> దక్కుతుందనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. టీడీపీ, జనసేనలో ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది. అదే విధంగా జాతీయ స్థాయి నామినేటెడ్ పోస్టుల్లోనూ ఏపీకి ప్రాధాన్యత దక్కనుంది. ఈ దిశగా చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇక..ఏపీకి సంబంధించిన అంశాల పైన చంద్రబాబు చర్చించనున్నారు. దీంతో.. ఈ ఢిల్లీ పర్యటన సమయంలో చోటు చేసుకునే పరిణామాలు, నిర్ణయాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.చంద్రబాబు ఏపీలో క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన పూర్తయిన నేపథ్యంలో ఇతర అభివృద్ధి సహకరించాలని ప్రధానిని కోరనున్నట్లు చెబుతున్నారు.రాజ్యసభ సీట్లు కేటాయింపు అంశంలో ఆయన ఎన్డీఏ పెద్దల దగ్గర ప్రస్తావించే అవకాశం ఉంది.

## పరకామణి వివాదంలో స్తబ్దత!

>> ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వర స్వామికి స్వీకరించడం జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారని, అతని ఆస్తుల వివరాలపై మరింతగా దర్యాప్తుచేయాలని హైకోర్టు సిఐడి,ఏసిబిని ఆదేశించింది. నిందితుడికి సంబంధించి ఆస్తులు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి,విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులపై సిఐడి విచారణ ఏమైందనేది అంతటా ఉత్కంఠగా మారింది. రవికుమార్ ఆస్తులపై సమగ్ర వివరాలతో విచారణ మాత్రం చేపట్టారా?లేదా అనేది వీడని అనుమానాలు. ఈ కేసులో గతంలో వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు, గత టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించారనేది ప్రధాన ఆరోపణలు. మరీ మూడునెలలుగా ఈ కేసులో సమగ్ర దర్యాప్తు ఏంటనేది వెలుగుచూడని రహస్యం. అమెరికన్ డాలర్లు చోరీ చేసిన కేసు,ఎఫ్ఐఆర్, ఆ తరువాత దర్యాప్తు, అతను కూడబెట్టిన ఆస్తులు, కుటుంబ సభ్యుల ఆస్తులు, బ్యాంక్‌ఖాతాలు, లోక్‌అదాలత్‌లో రాజీతో ఎవరెవరికి ఎంత మొత్తంలో లబ్ధిపొందారనేది సిఐడి,ఎసిబి నిగ్గుతేల్చాల్సిన కీలక అంశం.

## వారం - వర్జ్యం

08-02-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
సప్తమి తె.5.02
స్వాతి తె.5.03
వర్జ్యం : ఉ.11.19-మ.1.06
దు.సా.4.32-5.18
రాహుకాలం సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** ఉపకరిస్తాయని భావించిన అంశాలను సానుకూలపరచు కోవడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** ఆశావహదృక్పథాన్ని కనబరుస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. విందు, వినోదాలు.

**మిథునం:** నూతన రచనా వ్యాసంగం పట్ల అభిరుచి కనపరుస్తారు. బంధువుల కలయిక.పోటీ పరీక్షల్లో విజయం.

**కర్కాటకం :** కొనుగోళ్ళు, అమ్మకాలు లిఖిత పూర్వక వ్యవహారాలలో తగు జాగ్రత్తలను పాటించండి.వస్త్రలాభం.

**సింహం:** దీర్ఘకాలిక వేధింపుల నుండి విముక్తి పొందడానికి సరికొత్త మార్గాలు లభిస్తాయి.విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కన్య :** అంతర్గతమైన పద్దులను, లెక్కలను పరిశీలించుకుంటారు. వాటిలోని లోటు పాట్లను గ్రహిస్తారు.వాహనసౌఖ్యం.

**తుల :** రాజకీయ రంగంలోని వారితో స్నేహాలను పెంచుకుంటారు. సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి.

**వృశ్చికం:** మీపైన పిటిషన్లు విచారణలు పెద్దగా ప్రభావం చూపించవు. స్థిరాస్తులు అమ్మేటప్పుడు జాగ్రత్తగా ఉండండి.

**ధనుస్సు:** సంభాషణలలో జాగ్రత్తలు పాటించకపోతే ఘర్షణకు చోటు చేసుకొంటాయి.క్రయ విక్రయాలలో లాభాలు.

**మకరం:** విద్యార్థులు మరింత శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది.

**కుంభం:** ఋణాలు చాలా వరకు తీరుస్తారు. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. వాహనసౌఖ్యం.

**మీనం :** భూవివాదాలు, కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

08-02Pg3exHMNWJQE.qxd OK OK:08-02Pg3exHMNWJQE.qxd 1/1/02 7:53 AM Page 1



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న ఎస్ఇసి

### ఎన్నికల జాబితాల రూప కల్పన, సవరణకు ఆదేశాలు

**విజయవాడ.ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఇసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్ని సజావుగా నిర్వహించేందుకు వీలుగా ఎన్నికల జాబితాల సవరణ,నూతన ఓటర్ల లిస్టు రూపకల్పనకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో అధికారులు ఈ ప్రక్రియపై నిమగ్నమవుతున్నారు. అలాగే ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపైనా క్లారిటీ వస్తోంది.గ్రామపంచాయితీ ఎన్నికల కోసం ఓటర్ జాబితాలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం, రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డు వారీ ఫోటో ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 01.01.2026ను అర్హత తేదీగా తీసుకుని అసెంబ్లీ ఓటరు జాబితాలను ఆధారంగా చేసుకుని ఈ జాబితాలు తయారు చేయాలని ఆదేశించింది.జాబితా రూపకల్పన విధులకు మార్గదర్శకాలు జారీ చేసింది. సవరించిన ఓటరు జాబితాలను మార్చి 9న అధికారికంగా ప్రచురించబోతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఈ ప్రక్రియ చేపట్టబడుతున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.ఈ లెక్కన మార్చి 9న ఓటరు జాబితాల్ని ప్రచురిస్తే..ఆ తర్వాత అయినా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వానికి అవకాశం లభిస్తుంది. నియోజకవర్గాల పునర్ విభజన, జనాభా గణనతో వీటికి ఎలాగో సంబంధం లేదు కాబట్టి ఈ ఏడాదిలోనే నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.



# సమస్యలను సవాల్‌గా తీసుకుంటారా?

### - సానుకూలంగా మలచుకుని పాలన సాగిస్తారా!
### - టిటిడి నూతన ఇఒ ముద్దాడ మార్క్ కనిపిస్తుందా?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో సమస్యలను సవాల్‌గా తీసుకుంటారా?వాటిని సానుకూలంగా మలచుకుని నూతన ఇఒ ముద్దాడ రవిచంద్ర పాలన సాగిస్తారా అనేది టిటిడి ఉద్యోగవర్గాల్లో చర్చనీయాంశమైంది. ఓ వైపు కల్తీనెయ్యి వ్యవహారంలో పాతకుపోయిన పూర్వ టిటిడి కీలక అధికారులు ఉండటం, కొందరు ఉద్యోగులు, మార్కెటింగ్ విభాగం తప్పిదాలు ఉన్నాయనేది సిబిఐ సిట్ ప్రభుత్వానికి అందించిన నివేదికలు.ఈ నివేదికల ఆధారంగానే ఇటీవల బదలీ వేటుపడిన టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ తప్పిదాలు ఉన్నాయనేది స్పష్టంగా తేల్చిన విషయం. ఈ తరువాత ఆ స్థానంలో సీనియర్ ఐఎఎస్ అధికారి,సిఎంఒలో ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ముద్దాడను టిటిడి ఇఒగా సిఎం చంద్రబాబునాయుడు నియమించారు. ముద్దాడ శుక్రవారం ఉదయం తిరుమల ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయనలో ఏ మాత్రం అధికార దర్పం కనబడకుండా తొలిరోజే వ్యవహరించడం ప్రత్యేకతగా మారింది. అంతేగాక ఒక భక్తుడిగా తోటి భక్తులకు సేవచేసే భాగ్యం కలిగినందుకు చాలా సంతోషమని మనసులోని మాటను వ్యక్తం చేశారు. అందరి నమ్మకాలను నిలబెడతానని, ఆ దేవుడు ఇచ్చిన శక్తితో తన విధులను నిర్వర్తిస్తానని చెప్పడం రవిచంద్ర పాలన ఏంటో ఆయనతో ఉన్న సీనియర్ అధికారులకు అవగతమైంది. అనుభవజ్ఞుల సలహాలు తీసుకుని భక్తులకు మెరుగైన సేవలందిస్తానని చెప్పారు. ఇప్పుడు ఆయన బోర్డుతో కలసి పలు కీలక అంశాలపై చర్చించి ముందుకు కదలాల్సి ఉంది. టిటిడిలో సేవాభావం,సమన్వయంతో మెలగడం ప్రధానం. అయితే జిల్లాల్లో పాలన వ్యవహారాల్లో క్రిందిస్థాయి అధికారులతో కలసి సమన్వయంగా చక్కటి పాలన సాగించిన అనుభవం ఉన్నా టిటిడిలో బాధ్యతలు కత్తిమీద సాములాంటిదే. వీటన్నిటినీ ఆయన సానుకూలంగా మలచుకుని పనిచేయాల్సిన అవసరం కూడా ఉందనేది టిటిడి ఉద్యోగవర్గాల మాట. 2008-09లో ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉన్నా, ఆయన పనితీరు, పలు సంస్కరణలు జిల్లాప్రజలకు సంతోషాన్నిచ్చాయనేది తెలుస్తోంది. ఇప్పుడు టిటిడిలో సామాన్యభక్తులకు సంతోష దర్శన విధానాల అమలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. టిటిడిలో ప్రక్షాళనకు,పాలనను గాడిలో పెట్టడానికి ఇఒగా ముద్దాడను నియమించడం వెనుక కూడా ప్రత్యేకత ఉందనేది తెలుస్తోంది. సామాన్య భక్తులకు త్వరితగతిన రెండుమూడుగంటల్లోనే కంపార్టుమెంట్లలో నిరీక్షణ లేని దర్శనం చేయించాలనే టిటిడి బోర్డు తపన,ప్రతిపాదనల నిర్ణయాన్ని ఇఒగా ఈయన ఆచరణలోకి తీసుకురావడానికి మరింత అధ్యయనం చేయడం అవసరం. టిటిడిలో అదనపు ఇఒగా ఇప్పటికే పరిపాలనపై పూర్తిస్థాయిలో పట్టుసాధించి, పాలనాదక్షత కలిగి అవగాహనతో ముందు వెళుతున్న చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో ముద్దాడ సమన్వయం, సఖ్యతగా మెలిగే అంశం ముందు ముందు ఏపాటిదనేది చూడాల్సి ఉంది. టిటిడిలో తిష్టవేసిన అన్యమత ఉద్యోగులను బయటకు పంపడం, విఆర్ఎస్ ఇచ్చే అంశం, ఏఐ అమలు , ఉద్యోగులకు నేమ్‌బ్యాడ్జీ, వడమాలపేట పాదిరేడు వద్ద ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ళస్థలాల ప్రాంతంలో అభివృద్ధి, మౌళిక సౌకర్యాలు కల్పనపై అధ్యయనంతో కూడిన పనితీరు అవసరం. మరీ ముఖ్యంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసిపికి అనుచరులుగా ఉంటున్న కొందరు అధికారులు, ఉద్యోగులను బదలీ చేయడంపై సమన్వయంగా పనితీరు సాగించాల్సి ఉంది. మరోవైపు టిటిడి ఉద్యోగులకు వారివారి బంధువులకు, స్నేహితులకు దర్శనాల ప్రాధాన్యత లేకపోవడం వంటివి ఇప్పుడు ఇఒగా ముద్దాడ రవిచంద్రకు కొంత సవాల్‌గానే ఉన్నాయి.ఇదేగాక ప్రభుత్వం త్వరలో నియమించే ఏకసభ్యకమిషన్‌తో ఇఒ హోదాలో కలసి ముందుకు వెళ్ళాల్సిన ఉత్కంఠ పరిస్థితి ఉంది. ముద్దాడ రవిచంద్ర అధికారిగానే పాలన ఉంటుందనేది ఇప్పటికే ఆయనతో పనిచేసిన అధికారుల మాట.మరీ టిటిడిలో ఆయన ఎంతవరకు సఫలీకృతులు కాగలరనేదికూడా పనితీరుపై ఆదారపడింది.

# రాష్ట్రంలో కొత్తగా 10 గురుకులాల ఏర్పాటు

**విజయవాడ.ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిది:** ఏపీలో కొత్తగా 10 గురుకులాలను ఒక్కోటి రూ.45కోట్లు వ్యయంతో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యచణ చెపట్టింది.బీసీ విద్యార్థులకు మెరుగైన వసతి, అత్యుత్తమ విద్య, నైపుణ్యమున్న ఉపాధ్యాయులతో మంచి బోధన అందించేందుకు లక్ష్యంగా చర్యలు చేపడుతుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిల్లో 86 నియోజకవర్గాల పరిధిలో గురు కులాలు ఉన్నాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి ఒక గురుకులాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా మరో 89 చోట్ల గురుకులాలను ఏర్పాటు చెయ్యాల్సి ఉంది. ఆయా ప్రాంతాల్లో విడుతల వారీగా డిమాండ్‌కు అనుగుణంగా గురుకులాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలి విడతగా 10 ప్రాంతాల్లో భవనాల నిర్మాణం చేపట్ట నున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందు బాటులోకి తీసుకొచ్చేందుకు గత కొన్ని సంవత్సరాల ప్రవేశాలను పరిగణనలోకి తీసుకుంది. ఏ ప్రాంతంలో ఎక్కువ డిమాండ్ ఉందనేది పరిశీలించి 20 నియోజకవర్గాల పరిధిలో కొత్త గురుకులాల ఏర్పాటుకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. తొలి విడతగా ఈ ఏడాది ఇందులోని 10 ప్రాంతాల్లో గురుకులాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారు. వచ్చే ఏడాది మిగతా 10 ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. 2026- 27 ఆర్థిక సంవత్సరంలో 10 ప్రాంతాల్లో కొత్తగా గురుకులాలను నిర్మించి వాటిని అందుబాటులోకి తీసుకు రానున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా అద్దె భవనాల్లో సరైన వసతులు లేక మగ్గుతున్న ఎందరో విద్యార్థుల కష్టాలను తీర్చేందుకు కృషి చేస్తుంది. దీనికోసం రాష్ట్ర వ్యాప్తంగా మరో 10 చోట్ల నూతన భవనాలను నిర్మించే దిశగా చర్యలు చేపడుతుంది. ఈ మేరకు అధికారులు సిద్ధం చేసిన ప్రణాళికకు సీఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. కొత్తగా గురుకులాలు ఏర్పాటైతే అదనంగా 3 వేల సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. రాయలసీమలో 1:15 ఉత్తరాంధ్రలో 1:5: ప్రభుత్వ భవనాల్లో బోధన కొనసాగుతున్న ఒక్కో గురుకులంలో 480 మంది విద్యార్థులు ఉండగా ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్న వాటిల్లో 240 మంది విద్యార్థులకే బోధన అందించే అవకాశముందని అధికారులు తెలుపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకులాలకు ఎక్కువ డిమాండ్ ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనే ఉన్నట్లు తెలుస్తుంది. రాయలసీమ పరిధిలో ఉన్న గురుకులాల్లో ఒక్క సీటుకు 15 మంది, ఉత్తరాంధ్రలో 5 మంది పోటీపడుతున్నట్లు సంబంధిత లెక్కల్లో తేలింది. కానీ కోస్తాంధ్రలో మాత్రం అంత డిమాండ్ లేదు. ఈ నేపథ్యంలో రాయలసీమలో 12 , ఉత్తరాంధ్రలో 4, కోస్తాంధ్రలో 4 గురుకులాల ఏర్పాటు చెయ్యాలను అధికారులు నివేదికలో ప్రతిపాదించారు. వీటిలో అత్యంత ఎక్కువ డిమాండ్ ఉన్న నియోజకవర్గాలను ఎంపిక చేశారు. ఆయా ప్రాంతాల్లో తొలి విడతగా 10 గురుకులాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితో పాటు కొత్తవలస, నసన్నకోట, ఆత్మకూరు, గొలిగమూడి, కలికిరి, వనిపెంట గురుకుల పాఠశాలల్ని జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. రూ.45 కోట్లతో ఒక గురుకులం: కొత్తగా నిర్మించే ఒక్కో గురుకులాని సుమారు రూ. 45 కోట్ల వరకూ వ్యయం కానున్నట్లు అధికారులు అంచనాలు వేశారు.

## టెన్త్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్పమార్పు

**విజయవాడ, ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదో తరగతి విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు.ఈ క్రమంలో విద్యాశాఖ తాజాగా ఈ పరీక్షల షెడ్యూల్‌లో ఓ మార్పు చేసింది. ఉగాది, రంజాన్ పండుగల కారణంగా ఇంగ్లిష్ పరీక్షను మరుసటి రోజుకు అంటే మార్చి 21కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ సంవత్సరం షెడ్యూల్ ప్రకారం ప్రతీ పరీక్ష తరువాత ఒక రోజు విరామం రావడంతో విద్యార్థులు ఎంతగానో సంతోషిస్తున్నారు. ఇది వారికి ప్రయోజనకరం కానుందని నిపుణులు తెలుపుతున్నారు. మొదటి భాష, రెండో భాష, ఇంగ్లీష్, మ్యాథ్స్, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సామాజిక శాస్త్రం వంటి ప్రధాన సబ్జెక్టుల న్నింటికీ మధ్యలో విరామం ఉండేలా షెడ్యూల్ రూపొందించారు. దీనివల్ల ప్రతి పరీక్ష పూర్తయ్యాక విద్యార్థులు తదుపరి సబ్జెక్టుపై దృష్టి పెట్టేందుకు సమయం దొరుకుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గణితం, సైన్స్ వంటి సబ్జెక్టులను మళ్లీ చదువుకోవడానికి, విరామం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# రాష్ట్రంలో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు!

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు అందుబాటులోకి రానున్నాయి. మారుతీ సుజుకి ఇండియా.. ఏపీ ప్రభుత్వం కలిసి ఏపీలో నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ఏర్పాటు చేయనున్నారు. ఏలూరు, ఒంగోలు, విజయనగరం, అనకాపల్లి జిల్లాలలోని ఆర్టీవో కార్యాలయాల వద్ద ఈ ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేయనున్నారు. మారుతి సుజుకీ ఇండియా ఈ ట్రాకులను మూడేళ్లపాటు నిర్వహించనుంది. డ్రైవింగ్ మీద మంచి పట్టు వారే డ్రైవింగ్ లైసెన్సులు పొందేలా.. ఈ విధానం తీసుకువస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రహదారి భద్రతా ప్రమాణాలు పెరుగుతాయని రవాణా శాఖ భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టు ట్రాకులు ఏర్పాటు, నిర్వహణ కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మారుతి సుజుకీ ఇండియా శుక్రవారం ప్రకటించింది. ఏలూరు, విజయనగరం, ఒంగోలు, అనకాపల్లిలోని రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసుల వద్ద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులను అందుబాటులోకి తెచ్చిన నాటి నుంచి మూడేళ్ల పాటు.. ఈ ట్రాకులకు కావాల్సిన ఆటోమేషన్, నిర్వహణ చూసేలాఏపీ ప్రభుత్వం మారుతి సుజుకీ ఇండియా మధ్య ఒప్పందం కుదిరింది. మరోవైపు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులలో మానవ ప్రమేయం ఉండదు. నైపుణ్యం కలిగిన వ్యక్తులే డ్రైవింగ్ లైసెన్సులు పొందేలా ఈ విధానం అమల్లోకి తెస్తున్నారు. ఈ నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ద్వారా లైట్ మోటార్ వెహికల్స్, టూవీలర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయనున్నారు. మరోవైపు ఒంగోలులో ఏర్పాటు చేసే ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ వద్ద హెవీ మోటార్ వాహనాలకు కూడా లైసెన్సులు జారీ చేయనున్నారు.

## ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన విద్య అందించాలి

### - పద్మావతి వర్సిటీలో డాక్టర్ డికె చతుర్వేది



**తిరుపతి,ఫిబ్రవరి 7ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక సాంకేతికతను వినియోగించి అందరికీ నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎన్‌సిటిఇ అకడమిక్ అడ్వయిజర్ డాక్టర్ డికె చతుర్వేది తెలిపారు. సమాజంలో ఉన్నత హోదాల్లో ఉన్న వ్యక్తులందరూ ఉపాధ్యాయుల చేతిలో రూపుదిద్దుకున్నారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, ఉపాధ్యాయుల సామర్థ్యాల పెంపుకు ఈ సదస్సు వినియోగపడుతుందని తెలిపారు. తిరుపతి పద్మావతి మహిళ విశ్వ విద్యాలయంలో "కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ నేషన్ వైడ్ రూల్ అవుట్ ఆఫ్ ఎన్‌పిఎస్‌టి ,ఎన్ఎంఎం" అనే అంశంపై సదస్సులో శనివారం ముఖ్యఅతిధిగా చతుర్వేది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మావతి వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర, వారి బాధ్యతలు,ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఎంతో ఉందన్నారు. ఎన్ఎంఎం అమలు కమిటీ సభ్యుడు జ్ఞానేంద్రకుమార్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు ఉపాధ్యాయుని యొక్క ముఖ్యవిధి, ప్రతి విద్యార్థిలోని ప్రత్యేకతను గుర్తించాలన్నారు. వారిని ప్రోత్సహించడం ద్వారా ఉపాధ్యాయ సాంకేతికతతో కూడిన విద్యాబోధన నైపుణ్యాలు, వృత్తిప్రమాణాలను పెంపొందించాల్సిన అవసరాన్ని తెలిపారు. తిరుపతి జిల్లా విద్యా శాఖాధికారి కెవిఎన్ కుమార్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం 2020 మార్గదర్శకాలు అనుసరించి ఉపాధ్యాయ వృత్తిలో సామర్థ్యాలు పెంపొందించుకుని నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయ ప్రమాణాలను మెరుగుపరచి డిజిటల్ పోర్టల్ వినియోగంపై వినియోగపడు తుందన్నారు. ఈ సదస్సులో ఎన్‌సిటిఇ సభ్యులు డాక్టర్ చంచల్ మల్హోత్రా, ఆచార్య టిజిఅముదవల్లీ, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మా ఊరికి రోడ్డు వేయండి

## విద్యార్థుల వినతికి స్పందించిన డిసిఎం పవన్‌కల్యాణ్



**విజయవాడ.ఫిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిన మాధ్యమం వేదికగా విద్యార్థులు తమ ఊరుకు రోడ్డు వేయాలంటూ పెట్టిన పోస్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.కొన్ని గంటల వ్యవధి ఆ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలకు ఆదేశించారు.పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి. ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే పల్లెపండగ 1.0, 2.0ఖి, సాస్కీ నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేసారు.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలకు నేడు ధ్వజారోహణం



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలే శ్వరుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్స వాలు ఆదివారం ఉదయం మకర లగ్నంలో 6.05గంటలకు ధ్వజారో హణంతో వైభవంగా మొదలు కానున్నాయి. అర్చకుల వేదమంత్రోఛ్ఛారణలు శంఖ నాదాలు, శివనామ స్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. పంచమూర్తులైన సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారు, వినాయకస్వామి, చండీకేశ్వరస్వామి, వల్లిదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తుల సమక్షంలో మకర లగ్నంలో నందిచిత్రంతో కూడిన ధ్వజపటం అధిరోహింపజేస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 15న మహాశివరాత్రి పర్వదినం విశేషంగా జరుగుతుంది. 16న సాయంత్రం కల్యాణోత్సవం, చివరగా 17న మంగళవారం ఉదయం త్రిశూలస్నానంతో, రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి.

## అంతా మంచి జరగాలని ప్రార్థించాం: న్యాయమూర్తులు



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం శుభమని, అందరికీ అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు హైకోర్టు న్యాయమూర్తులు తెలిపారు. శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ హరిహరనాథశర్మ, హైకోర్టు న్యాయవిభాగం రిజిస్ట్రార్ జనరల్ జస్టిస్ కమలాకర్‌రెడ్డి, విజిలెన్స్ రిజిస్ట్రార్ జస్టిస్ శ్రీనివాస శివరామ్‌లు కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుమలకు వచ్చారు. ఉదయం స్వామివారి నైవేద్య విరామసమయంలో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శుభాలు కలగాలి :మంత్రి పయ్యావుల కేశవ్



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సు లతో రాష్ట్రప్రజలందరికీ శుభాలు కల గాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆకాం క్షించారు. శనివారం ఉదయం కుటుం బంతో కలసి ఆయన స్వామివారి ఆశీ స్సులందుకున్నారు. ఆలయ అది కారులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తుల సౌకర్యాలపై ఇఒ 'ముద్దాడ' సుడిగాలి పర్యటన

### - వెలుపల క్యూలైన్ల తనిఖీ.. అన్నదానం స్వీకరణ



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో పట్టుకలిగించుకునే దిశగా టిటిడి నూతన ఇఒ ముద్దాడ రవిచంద్ర వ్యూహాత్మకంగా కదులుతున్నారనేది తెలుస్తోంది. ఇందులో భాగంగా తొలిరోజే శనివారం సాయంత్రం ఆయన కొండపై సుడిగాలి పర్యటన చేస్తూ ఆలయం వెలుపల క్యూలైన్లను, భక్తులను అనుమతించే విధానం, యాత్రికుల వసతి సముదాయాల్లో సౌకర్యాలు, అన్నప్రసాదం భవనంలో భక్తులకు వడ్డించే విధానం నిశితంగా పరిశీలించారు. శనివారం సాయంత్రం రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ్,టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణతో కలసి తో కలసి అన్నదానం భవనంలో అన్నప్రసాదాలు స్వీకరించారు. రుచినాణ్యతపై భక్తులను పలకరించి వివరాలు రాబట్టడం చేశారు.

## దేవాలయాల పవిత్రతను దెబ్బతీసిన నాయకులను తిరస్కరించాలి : కావలి ఎమ్మెల్యే

**కావలి, (నెల్లూరు) ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** పవిత్రమైన ప్రదేశాలను అపవిత్రం చేసిన రాజకీయ శక్తులను రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా తిరస్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత వైసిపి పాలకుల పాలన రాక్షస పాలనగా సాగిందని దేవాలయాల పవిత్రతను కూడా దెబ్బతీశాయని ఆరోపించారు. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యి వినియోగం జరిగినట్లు వచ్చిన నివేధికలు ఆ పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు. వైసిపి నేతలే తప్పు జరిగిందని పరోక్షంగా ఒప్పుకొంటున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపి స్వర్ణాంధ్రప్రదేశగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా కంకణబద్దులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ప్రజలు భయభ్రాంతులకు గురైనారని కూటమి ప్రభుత్వంలో ప్రజలు పార్టీలతో సంబంధం లేకుండా స్వేచ్ఛగా ఉన్నారన్నారు.

# శ్రీకాళహస్తిలో శనీశ్వరునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది.అంతేకాక శనివారం త్రయోదశి సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేదమంత్రాలను వ తి న్నా షోడ షాభి షేకాలు జరిపారు. ఇక రాహు కేతు దోష నివారణ పూజలుకూడారికార్డుస్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణపూజలు జరిపించుకుంటున్న వారి సంఖ గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడిమరోవైపు అతిధులతో కళకళ లాడింది.అయితే ఇఒ బాపిరెడ్డిఓవైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించుకుంటూ మరోవైపు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండాదర్శనాలకు తనసిబ్బందినిఆదేశించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్కసారిగా శనివారం ఆలయానికి భక్తులతాకిడి పెరిగింది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు30వేలమందిశనివారం స్వామి అమ్మవార్లనుదర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డుస్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.శ్రీకాళహస్తీశ్వ రాలయంలోవెలసినశనీశ్వరునికి విశేషంగాషోడషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈనేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగాకనబడింది.అయితే దళారులఅటకట్టించుటకు అధికారులుసిసికెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.మరో వైపు ఇక్కడ వెలసిన అభయవెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు జరిపారు. ఎప్పటికప్పుడు భక్తుల తాకిడిని ఇఓతన ఛాంబర్‌లో సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించుకుంటూ దళారులను కట్టడిచేస్తూ భక్తులకుసదుపాయాలుకల్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు నుంచి విశేష స్పందన వస్తుంది. ఇక్కడ ప్రత్యేక ట్రస్టు ఏర్పాటుచేసి నిత్యాన్నదానపథకానికి విరాళాలు ఇచ్చే భక్తులు83జి ప్రకారం పన్ను మినహాయింపు ఉంటుంది కాబట్టి భక్తులు ముందుకు వచ్చివిరాళం అందిస్తున్నారు.ఈ నేపధ్యంలోశనివారంకరీంనగర్‌కు చెందిన కాల్వ సందీప్‌స్వామిఅమ్మవార్లనుదర్శించుకొని నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళం అందిస్తున్న కరీంనగర్‌కు చెందిన సందీప్

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : VIZIANAGARAM
e-Tender Notice. No.SE/O/VZM/PUR/10/2025-26
E-tenders are invited from registered 'A' Grade 33KV electrical licensed contractors in APEPDCL for "Providing of 24Hrs dedicated 3-Ph supply with a CMD of 100KVA in favour RWS Water Supply at Bhogapuram Green Field International Airport, Near Champavathi River in Mala Nandigam Village, Bhogapuram Mandal of Vizianagaram District" as per the A.P.E.P.D.C. Ltd., General Terms and Conditions. For downloading detailed Tender Notice explore website www.eprocurement.gov.in or contact office of the superintending Engineer, Operation, Vizianagaram & contact Phone No. 9490610848. Last date & Time for receipt of Tenders through online is 21.02.2026 upto 13:00 Hrs.
Advt-142 Sd/- Superintending Engineer

8-2Pg6exHMNWJQE.qxd:8-2Pg6exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1



# ఇద్దరు పిల్లలను చంపి, ఆత్మహత్య చేసుకున్న తల్లి

## తిరుపతి జిల్లా పుత్తూరులో ఘటన

**పుత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో ఒక తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుపతి జిల్లా పుత్తూరు పట్టణంలోని కృష్ణానగర్‌లో శనివారం సాయంత్రం జరిగింది. తల్లి పద్మ (30) తన ఇద్దరు ఆడపిల్లలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఆత్మహత్యకు కుటుంబ కలహాలు కారణం కావచ్చని చుట్టుపక్కల వారు చెబుతుండగా, సంఘటనా స్థలంలో పరిస్థితి బట్టి హత్యకు గురై వుంటారని బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బంధువులు తెలిపిన మేరకు... పైడిపల్లికి చెందిన శివ, నేసనూరుకు చెందిన పద్మ ఇంట్లో వాళ్లను కాదని ప్రేమ వివాహం చేసుకున్నారు. కొన్నాళ్ల క్రితం నేసనూరు నుంచి వచ్చి పట్టణంలోని కృష్ణానగర్‌లో ఒక ఇంట్లో మూడో అంతస్తులో నివశిస్తున్నారు. వీరికి తేజ, లాస్య అనే ఇద్దరు ఆడపిల్లలున్నారు. స్థానిక వివేకానంద స్కూల్లో పిల్లలు ఒకటో తరగతి, యుకెజి చదువుతున్నారు. చాలా కాలంగా శివ ఏపని సక్రమంగా చేయకుండా వుండడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తి తరచూ భార్య,భర్తల మధ్య గొడవలు జరిగేవి. అలాగే ఇంట్లో అత్త పోరు పడలేకపోతున్నానని పద్మ పుట్టింటి వారితో చెప్పుకుని బాధపడేదని తెలుస్తోంది. నేసనూరులో పడలేక పుత్తూరు పట్టణంలోకి వస్తే ఇక్కడ కూడా ఇబ్బందులు తప్పడం లేదని రెండు రోజుల క్రితం కూడా ఆమె పుట్టింటి వారితో వాపోయింది. ఒక వారం క్రితమే శివ శ్రీసిటీలోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో తల్లి ఉరికి వేలాడుతూ, ఇద్దరు ఆడపిల్లలు విగతజీవులుగా నవారు మంచంపై పడి వుండడాన్ని స్థానికులు గమనించి 108కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి చూడగా ముగ్గురు మృతి చెందిన విషయాన్ని ధృవీకరించుకుని పోలీసులకు సమాచారం అందించారు.

ఎస్ఐ అశోక్ సిబ్బందితో సంఘటనా స్థలానికి వచ్చి విచారణ చేస్తున్నారు. తల్లి పద్మ ఉరికి వేలాడుతుండడం, ఇద్దరు పిల్లల మృతదేహాలు మంచంపై పడి వుండడం అనుమానాలకు తావిస్తోంది. ఈ మేరకు హత్య కూడా జరిగి వుండవచ్చని బంధువులు అనుమానిస్తున్నారు.




# స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేద్దాం

## 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్

**విజయనగరం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన వికసిత భారత్ సంకల్పంలో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు కృషి చేద్దామని 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ పిలుపునిచ్చారు. దీనికోసం ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని కోరారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభమైతే ఈ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డితో కలిసి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఆయన శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. విబిజిఆర్ఏఎంజి, విద్య, వైద్యం, జలజీవన్ మిషన్, అమృత్, పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై చైర్మన్ లంకా దినకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం స్థానంలో ఏప్రెల్ నుంచి అమలు చేయనున్న విబిజిఆర్ఏఎంజి (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవక మిషన్ (గ్రామీణ్) వల్ల గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పనకు అవకాశం కలుగు తుందని చెప్పారు. ఈ పథకం కోసం కేంద్రం గతం కంటే ఎక్కువగా, తన 60 శాతం వాటా క్రింద 96వేల కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. అంతేకాకుండా ఈ పథకం అమల్లో అక్రమాలు చోటు చేసుకోకుండా పారదర్శకతను పెంచడంతోపాటు, ఫేస్ రికగ్నైజేషన్, జియో ట్యాగింగ్, ఆన్‌లైన్ మెజర్‌మెంట్ తదితర ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడమే కాకుండా, పనిదినాలను 125 రోజులకు పెంచడం తదితర వినూత్న మార్పులను చేసిందని తెలిపారు. ఈ పథకం వల్ల గ్రామీణ పేదలకు గతం కంటే మేలు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11 లక్షల నకిలీ జాబ్ కార్డులను తొలగించి, కొత్తగా అర్హులైన 5.5 లక్షల మందికి కొత్త కార్డులను జారీ చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వం అందుబాటులో ఉన్న ఉపాధిహామీ కన్వర్జెన్సీ నిధులను వినియోగించ కోకుండా మురగబెట్టిందని చెప్పారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంకా దినకర్ అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై విస్తృతమైన సమీక్షలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఒక వారధిలా ఉంటూ రాష్ట్రానికి మేలు చేస్తున్నారని ప్రశంసించారు. పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థులకు త్రాగునీటి పరీక్షలు నిర్వహించి, వచ్చిన నివేదికల ఆధారంగా తగిన చర్యలు తీసు కోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 108,104 సేవలను సక్రమంగా అందించాలని, అవసరమైతే వాహనాల సంఖ్యను పెంచాలని మంత్రి సూచించారు. ఇళ్లకోసం చేసుకున్న దరఖాస్తుల్లో కొన్ని పెండింగ్‌లో ఉండి పోయాయని, వారు మళ్లీ దరఖాస్తు చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని హౌసింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథకం అమల్లో జిల్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. సుమారు 30,550 ఎస్‌సి, ఎస్‌టిల ఇళ్లకు ఈ నెలాఖరుకి ఈ పథకాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లాను అభివృద్ధి పథంలో వికసిత్ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. విజయనగరం పట్టణానికి త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాగావళి చంపావతిగెడ్డ అనుసంధాన ప్రక్రియ ను పూర్తి చేయాలని ఎంఎల్ఏ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, సిపిఓ పి.బాలాజీతోపాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కొండవీడుకోట 2026 ఫెస్ట్

## - ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

**యడ్లపాడు (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** కొండవీడు ఉత్సవాల్లో సీబీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వందేమాతరం చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని. కొండవీడు ఉత్సవాల్లో భాగంగా జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు అనే అంశంపై కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర గ్రంథాలయ కమిషన్ చైర్మన్ కోటేశ్వరరావు, రాష్ట్ర శిల్పారామం చైర్‌పర్సన్ మంజులా రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర సీనియర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. కొండవీడు సామ్రాజ్య వైభవ చరిత్రను స్మరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండు రోజుల కొండవీడు ఉత్సవాల్లో భాగంగా, సీబీసీ వందేమాతరం 150 సంవత్సరాల్లు ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేసింది. వందేమాతరం గీతం గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరింత అవగాహన పెంపొందించుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పిలుపునిచ్చారు. యావత్ దేశాన్ని ఒక్కతాటిపై నిలిపి, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన సమయంలో, బంకిమ్ చంద్రఛటర్జీ వందేమాతరం రూపంలో అద్భుతమైన, ఆశాజనకమైన గీతాన్ని అందించారని పేర్కొన్నారు. వందేమాతరం గీతంలోని ప్రతి పదం నేటికీ ప్రేరణనిచ్చేదిగా, వికసిత్ భారత్ సాధనకు మార్గదర్శకంగా ఉందని తెలిపారు. సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్ రమేశ్ చంద్ర మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ జీవితానికి సంబంధించిన అరుదైన, విశిష్ట చిత్రాలు, అలాగే వందేమాతరం జాతీయ గీతానికి సంబంధించిన చారిత్రక విశేషాలను ప్రదర్శించామని తెలిపారు. మొదటి రోజే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించారని చెప్పారు. విద్యార్థుల కోసం తక్షణ వందేమాతరం క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశామని ఆయన తెలిపారు.



శనివారం యడ్లపల్లిలో కొండవీడు కోట-2026 వేడుకలను ప్రారంభించిన కేంద్ర మంత్రి పెమ్మసాని. చిత్రంలో మంత్రి ఆనం, ఎంపి శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి తదితరులు

# ప్రశ్నార్థకంగా మారిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకం

## - రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి



రచ్చబండ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల

**సూళ్లూరుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** దేశంలో ప్రస్తుతం అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలన ప్రశ్నార్థకంగా మారిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కోటపోలూరులో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురువంబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిలారెడ్డి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలగించి ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2006వ సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన గ్రామీణ పేదల వలసలను అరికట్టేందుకు ఈ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చారని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధుల భారాన్ని ఈ పథకానికి సంబంధించి రాష్ట్రాలపై మోపుతుందని తెలిపారు. అప్పట్లో వందశాతం కేంద్రప్రభుత్వమే భరించేదన్నారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రానికి 5 వేల కోట్లు అదనపు భారం 40 శాతం కేటాయించడం వలన పడుతుందని షర్మిలారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉపాధి కార్డులు తొలగించారని, దీంతో పథకం లక్ష్యం నెరవేరకుండానే నిర్వీర్యమైపోతుందని చెప్పారు. జగన్, చంద్రబాబు 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేళ్లలో రాయలసీమకు నీళ్లు ఇవ్వాలన్న ఆలోచన లేకుండానే పరిపాలన చేశారని అన్నారు.

# బడుగు బలహీనవర్గాలకు రక్ష భారత రాజ్యాంగమే

## - బహుజనసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ చందు

**కుప్పం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** దేశంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, క్రిస్టియన్లకు రక్ష భారత రాజ్యాంగమేనని బహుజన సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీచందు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు జిల్లా కుప్పంలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన బహుజనుల రాజ్యాంగ హక్కుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో మతం చూపి ఓట్లు అడిగే సంస్కృతి వస్తోందని ఇది వద్దని పేర్కొన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఇప్పటికే ఇది మొదలైందన్నారు. దేశంలోని దళిత, ముస్లింల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని దీన్ని అరికట్టాలంటే బడుగు, బలహీనవర్గాలు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. సోషియల్ మీడియాలో 1368విద్వేష ప్రసంగాలను బిజెపి పాలిత రాష్ట్రాల్లో చేశారన్నారు. ఇక అంబానీ, అదానీ లాంటి వ్యక్తులు బ్యాంకుల్లో తీసుకున్న 11 లక్షల కోట్ల రుణాలను కేంద్రం మాఫీ చేసిందని అదే సామాన్యులకు మాఫీ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా బహుజన సేన ముందుంటుందన్నారు. రాష్ట్రంలో ఎసీ ్సలకు 25పథకాలు పునరుద్ధరించాలన్నారు. అలాగే కార్పోరేషన్ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసులను పరిష్కరించాలన్నారు. బడుగు, బలహీనవర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. త్వరలోనే ఛలో విజయవాడ కార్యక్రమం చేపడ్తామన్నారు.

# ఉప్పాడ చేరుకున్న సైక్లోథాన్ యాత్ర



**యు. కొత్తపల్లి, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త) :** వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ లోని బకాలి నుంచి ప్రారంభించిన సైక్లోథాన్ యాత్ర శనివారం సాయంత్రం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ చేరుకుంది. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్ 2026 కార్యక్రమాన్ని సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్ కుమార్, తహసిల్దార్ చిన్నారావు, సిఐ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సైక్లోథాన్ యాత్ర నిర్వహించడం, యాత్రలో భాగంగా 130 మంది సైక్లిస్టులు 6500 కిలోమీటర్లు సాగనుంది . ఈ యాత్రలో రెండు టీములు పాల్గొనడం, ఈస్ట్ కోస్ట్ టీం పశ్చిమ బెంగాల్లోని బకాలి నుంచి కేరళలోని కొచ్చిన్ వరకు, మరో టీం గుజరాత్ లోని కచ్ నుంచి కొచ్చిన్ వరకు సాగుతుంది. ఈ యాత్ర 9 తీరప్రాంత రాష్ట్రాలలో సాగుతూ 52 తీరప్రాంతాల్లోని మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారులకు రక్షణ పై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం.

తీర ప్రాంతాల ద్వారా వస్తున్న విపత్తులు జరుగుతున్న స్మగ్లింగ్, మాదకద్రవ్యాల తరలింపు, వాతావరణ మార్పులు వంటివి గ్రహించి సీఐఎస్ఎఫ్, కోస్ట్ గార్డు, ఇండియన్ నేవీలకు ముందుగా సమాచారాన్ని అందించే విధంగా దేశ రక్షణ పై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. యువత దేశ రక్షణలో భాగంగా సీఐఎస్ఎఫ్ ఇతర రక్షణ శాఖలలో చేరేందుకు ముందుకు రావాలి అంటూ సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ అన్నారు.

# టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంకు రుణం ఇప్పించనున్న ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్లకు. లబ్ధిదారులకు తీపికబురు చెప్పింది. ఒక్కొక్కరికి వారి వాటా ధనం చెల్లింపు కోసం రూ.3.65 లక్షల చొప్పున సమకూర్చనుంది. వివిధ ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి టిడ్కో లబ్ధిదారుల వాటా నిధుల కోసం ప్రభుత్వం రుణాలు అందించే ఏర్పాటు చేసింది. మొత్తం 39వేలమందికి రూ.1,423 కోట్లు సమకూర్చనున్నారు.. ఒక్కొక్కరికి రూ.3.65 లక్షల చొప్పున అందిస్తారు. ఈ డబ్బులతో లబ్ధిదారులు మధ్యలోనే ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునే అవకాశం కల్పించారు. ఏపీ ప్రభుత్వం మరో నాలుగు నెలల్లో.. అంటే జూన్ నాటికి 2.61 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో రూ.3.50 లక్షల చొప్పున బ్యాంకుల నుంచి రుణాలను టిడ్కో ఇళ్ల కోసం ఇప్పించారు. మొత్తం 65వేల మంది రుణాలు తీసుకున్నవారిలో ఉన్నారు.ఆ లబ్ధిదారుల వాటా కింద తీసుకున్న డబ్బుల్ని టిడ్కోకి జమ చేశారు.. ఇళ్ల నిర్మాణాలు మాత్రం మధ్యలోనే ఆగిపోయాయి, పూర్తికాలేదు. ఈ రుణాలు తిరిగి చెల్లించాలని బ్యాంకులు నోటీసులు ఇవ్వడంతో లబ్ధిదారుల్లో ఆందోళణ వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారుల తరఫున వడ్డీ మొత్తాలను బ్యాంకులకు చెల్లించింది, ప్రస్తుతం ఇప్పటివరకు వాటా నిధులు చెల్లించని కుటుంబాలకు ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు కూడా ఇప్పిస్తోంది. ఏపీ ప్రభుత్వంపెండింగ్ పనులన్నీ వచ్చే రెండునెలల్లో పూర్తి చేయించాలని టిడ్కోని ఆదేశించింది. మొత్తం మీద టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే పనిలో ఉంది ప్రభుత్వం. ఈ రుణాలు రాగానే టిడ్కో ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం అవుతుంది. టిడ్కో లబ్ధిదారుల్లో కొంతమంది పేదరికం, ఇతర కారణాలతో ఇళ్ల నిర్మాణం ఇబ్బందిగా మారింది. ఈ మేరకు లబ్ధిదారులు వారి వాటా నిధులు చెల్లించలేకపోయారు. ఇలా మొత్తం 39వేలమందిని గుర్తించారు.. వీరందరికి రుణాల కోసం ప్రభుత్వం పలు ప్రైవేట్ ఆర్థిక సంస్థల్ని సంప్రదించింది. ప్రభుత్వం హామీపై ఆ సంస్థలు ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాగా.. 10.2 నుంచి 11.5 వడ్డీపై రుణాలు అందిస్తారు. అయితే లబ్ధిదారులు తీసుకున్న మొత్తం రుణాన్ని గృహప్రవేశం చేసినప్పటి నుంచి 15 నుంచి 20 ఏళ్లలోగా వాయిదా పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుంది.

# కల్తీ నెయ్యి పాపం వైఎస్సార్సీదే: జనసేన నాయకుడు శ్రీనివాస్

**చిత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో జరిగిన కల్తీ పాపం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర జనసేన నాయకులు వుయ్యాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్‌డిడిబి ఇచ్చిన నివేదికలో సైతం నెయ్యిలో కల్తీ జరిగిందని స్పష్టం అయ్యిందన్నారు. అలాగే సిబిఐ నేతృత్వంలోని సిట్ సైతం కల్తీ జరిగిందని పేర్కొందన్నారు. అయినప్పటికీ వైకాపా అదినేత శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరుగలేదని పేర్కొనడం విడ్డూరంగా వుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వున్న హిందువుల మనోభావాలను దెబ్బ తీసేవిధంగా చర్యలు చేపట్టి సిట్ క్లిన్ చీట్ ఇచ్చిందని చెప్పడం కరెక్ట్ కాదన్నారు.

# తిరుపతి లడ్డూవిషయంలో కూటమినేతలది దుష్ప్రచారం

## రాజకీయాలకు వాడుకుని భ్రష్టుపట్టిస్తున్నారు

## వైసిపి మాజీ ఎంపి మార్గాని భరత్

**హైదరాబాద్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** తిరుమల లడ్డూ విషయంలో కూటమి నేతలు అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్సీపీ నేత మార్గాని భరత్ అన్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..“కలియుగ దైవం శ్రీవారి మహా ప్రసాదం లడ్డూలో జంతువుల కొవ్వు వాడారనడానికి నోరెలా వస్తోంది?. లడ్డూలో ఎలాంటి కొవ్వు లేదని ఎన్డీడీబీ, ఎన్డీఆర్ఎ నివేదికలు చెప్తున్నాయి. ఇప్పుడేమో లడ్డూ ప్రసాదంలో బాత్రూమ్ కెమికల్స్ వాడారంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు” అని కూటమి నేతలపై మండిపడ్డారు.

తిరుమల ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకొని భ్రష్టు పట్టిస్తున్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. జంతువుల కొవ్వు కలిసిందని వ్యాఖ్యానిస్తూ అపచారం చేస్తున్నారు. చంద్రబాబూ.. వెంటనే మీ మాటను వెనక్కి తీసుకోండి. బాత్ రూమ్ క్లీనర వాడే రసాయనాలు వాడారని ఆరోపిస్తున్న మీది నోరా? ఇంకా ఏమైనా ?. 2018లో టీటీడీ హయంలో గీ ఫ్లేవర్ హెన్హన్సర్ ఎందుకు కొన్నారు ? ఆర్టిఫీషియల్ ఎందుకు కొనుగోలు చేశారు ? ఫ్లేవర్ గీ కోసం అరోమా కలుపడానికి 78 వేల కేజీలు కొనడానికి 2018లో చంద్రబాబు హయంలో టెండర్లు పిలిచారు. ఫ్లేవర్ హెన్హన్సర్ అంటే ఏంటి?. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ఠ దెబ్బ తీసే విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. మనిషి అన్నవారు దేవుడి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలుపుతారా ?. చంద్రబాబు హయాంలో రూ.3 కోట్లతో ఫ్లేవర్ గీ కోసం అరోమా కలిపింది వాస్తవం కాదా ? తిరుమల తిరుపతి దేవస్థానంపై నమ్మకం ఉంది కాబట్టే ప్రతిష్ఠ దెబ్బ తినకుండా మేం సుప్రీం కోర్టును ఆశ్రయించాం. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సీబీఐ శాంపిల్స్ తీసుకుంది. టీడీపీపై దుష్ప్రచారం చేసిన వారు నిందితులు. రాష్ట్రానికి సీఎంగా పనిచేస్తూ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ దెబ్బతీస్తున్నారు. జంతువుల కొవ్వు కలవలేదు అనేది సుస్పష్టం. తప్పులన్నీ వారు చేసి.. నిందలు మాపై వేస్తున్నారు. టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 2,500 దేవాలయాలను జగన్ నిర్మించారు. చంద్రబాబు హయంలో ఎన్ని దేవాలయాలను కట్టారు?. పుష్కరాల సమయంలో ఆయన 40 దేవాలయాలను కూల్చారు. వాటిని వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే కట్టించారు. హిందూ ధర్మంపై మాకున్న నమ్మకం ఇది. దేవుడు దగ్గర నుంచి ఎవరు తప్పించుకోలేరు” అని మార్గాని భరత్ అన్నారు.

# ఎమ్మెల్యే బండారు శ్రావణి ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తుల క్షుద్రపూజలు

**శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా కేంద్రంలో కలకలం రేపిన ఒక సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అరవింద్ నగర్‌లోని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాసం వద్ద గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు క్షుద్రపూజలకు పాల్పడ్డ ఘటన రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఉదయమే 9 గంటల ప్రాంతంలో కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యే ఇంతి వద్దకు చేరుకుని నిమ్మకాయలు, తెల్ల ఆవాలు ఇంటి కిటికీ వద్దకు విసిరి వేగంగా పరారైనట్లు సమాచారం. ఈ సంఘటనను గమనిస్తున్న అక్కడి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అనుచరులు వారిని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారు అప్పటికే వారు తెచ్చిన కారులో పరారయ్యారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే గన్‌మెన్‌తోపాటు ముగ్గురు అనుచరులు, రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన టూ టౌన్ సిఐ శ్రీకాంత్ ప్రాథమిక విచారణలో సిసి పుటేజీ ఆధారంగా షిఫ్ట్ కారులో వచ్చి వెళ్లిన వారి కదలికలను పోలీసులు పరిశీలించారు. అయితే ఘటనకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యేకు సమీప బంధువులు అయ్యే అవకాశం ఉందని, గన్‌మెన్, అనుచరులకు తెలియజేసినట్లు సమాచారం.

# పట్టాభి రాముడిని దర్శించుకున్న గరికపాటి, ఎమ్మెల్యే అమిలినేని



గరికపాటిని సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** కళ్యాణ దుర్గం పట్టణం కోటలో వెలసిన అతిపురాతన దేవాలయం శ్రీ పట్టాభి రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల్లో ఆధ్యాత్మిక భావజాలాన్ని మరింత పెంపొందించాలనే ఉద్దేశ్యంతో కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో జ్ఞాన సరస్వతి, శతావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నర్సింహారావు గారి ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పద్మశ్రీ గరికపాటి నర్సింహారావు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుతో కలిసి ముందుగా శ్రీ పట్టాభి రామ స్వామిని దర్శించుకున్నారు.

# దివ్యఖురఆన్‌తో సంబంధాలు తెగుతున్నాయి: కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు: మహమ్మది ఇలియాస్ సాహెబ్



దివ్యఖురఆన్ గ్రంధాన్ని కంఠస్థం చేసిన చిన్నారులు

**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** అల్లాహ్ ఆదేశాలతో అందించిన దివ్యఖుర ఆన్‌కు సంబంధించి సమాజంలో సంబంధాలు తెగుతున్నాయని దాంతో నిత్యం కష్టాలు కన్నీళ్ళతో గడిపే పరిస్థితి చోటు చేసుకుంది. నెల్లూరుజిల్లాకు చెందిన మత గురువు మహమ్మద్ ఇలియాస్ సాహెబ్ అన్నారు. అతి చిన్నవయస్సులో నలుగురు చిన్నారులు ‘హాఫీజే ఖుర్ అన్ ’అయ్యారు. రెండేళ్ల వ్యవధిలో వారు 666 పేజీల దివ్యఖురఆన్‌ను కంఠస్థం చేసారు.వారికి పట్టాలను శనివారం అందించే కార్యక్రమాలను గురువు హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. జామియా మస్‌జిద్‌లోని మక్తబ్‌లో ఏర్పాటు చేసిన సభకు మహమ్మద్ ఇలియాస్ సాహెబ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దివ్యఖురఆన్ నేర్వాల్సిన గ్రందం అన్నారు.ఈ మహోన్నత గ్రంధంలోని సారాంశాన్ని ఆకళింపు చేసుకోవాలన్నారు.మనిషి మనుగడకు ఇదో దిక్సూచి అన్నారు. అంతటి గ్రంధాన్ని మనం ఇళ్ళలో మూటకట్టి మూలన పడేస్తున్నామన్నారు. దాంతో నిత్యం మనం అల్లాహ్ ఆదేశాలను విస్మరించినందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రతి ప్రాంతంలో సంప్రదాయ విద్యను అందించుటకు ‘అరబ్జి మదరసాలు’ రావాలన్నారు. ఉర్దు పాఠశాలలు తెరవాలన్నారు.మనం దివ్యఖురఆన్‌కు ఎంత దగ్గర అయితే మనకు అంత మంచి జరుగుతుందన్నారు. అతి చిన్నవయస్సులో శ్రీకాళహస్తిలో సంప్రదాయ విద్యకు ఇప్పుడిప్పుడే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సామాజిక విద్యతో పాటు సంప్రదాయ విద్యపై కూడా దృష్టి సారించి తమ పిల్లలను తీరిక సమయాల్లో మదరసాలకు పంపటం హర్షణీయం అన్నారు. నేడు అతి చిన్నవయస్సులో 666 పేజీల దివ్యఖురన్‌ను కంఠస్థం చేయటం అభినందనీయం అని ఆశీర్వదించారు.ఈ నేపథ్యంలో షేక్ ఫరహాన్(11),అబూబర్ (13),హుజైఫాలు హాపీజులు కావటం గమనిస్తే వారి కఠోర దీక్షను అభినందించాల్సి ందే అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లా ముఫ్తీ నయిం సాహెబ్,హాఫీజే ఖుర్ఆన్ నసీం ఆఖ్తర్‌సాహెబ్,మహమ్మద్ అలి, మౌలానా మహబూబ్‌బాషాలతో పాటు పట్టణ ప్రముఖులు,మసీదు కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**రోజు క్రీడలు ఉత్సాహంగా కొనసాగింపు**

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో భాగంగా రెండో రోజు వివిధ క్రీడలు, ఆటలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో క్రీడా పోటీలు రెండో రోజు క్రీడలు నిర్వహించారు. 5 కిలోమీటర్ల ఓపెన్ రన్, 400 మీటర్ల రిలే (పురుషులు, మహిళలు), 200 మీటర్ల పరుగులు (పురుషులు, మహిళలు), డిస్కస్ త్రో (పురుషులు, మహిళలు), జావెలిన్ త్రో (మహిళలు), హైజంప్ (పురుషులు, మహిళలు), వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, యోగా, క్రికెట్, ఈ పోటీల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్రీడాస్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ క్రీడా కార్యక్రమాలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ, పరస్పర స్నేహాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలుస్తున్నాయని, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సి.ఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

8-2Pg5.qxd:8-2Pg5.qxd 1/1/02 6:05 AM Page 1



# ట్రేడ్ డీల్‌తో రైతులకు నష్టం రాదు



## ఇండియా, అమెరికా మధ్య కొన్ని ఉత్పత్తులపై జీరో శాతం సుంకాలు

## డీల్‌కు దూరంగా కొన్ని వ్యవసాయ ఉత్పత్తులు: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఇండియా- అమెరికా ట్రేడ్ డీల్ అమలులోకి వచ్చిన సందర్భంగా టారిఫ్‌లను ట్రంప్ తగ్గించారు. తగ్గించిన టారిఫ్‌లు తక్షణమే అమలవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే ఉత్పత్తులపై ఎలాంటి పన్నులు ఉంటాయి అవి ఇండియాకు ఎలాంటి మేలు కలిగిస్తాయి అనే అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ అంశంపై కేంద్ర వాణిజ్య పన్నులు, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ శనివారం స్పందించారు. ఇండియాఅమెరికా మధ్య కొన్ని ఉత్పత్తులపై సున్నా శాతం సుంకాలు విధించే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ట్రేడ్ డీల్ వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. రైతులకు నష్టం కలగకుండా కొన్ని ఉత్పత్తుల్ని డీల్‌కు దూరంగా ఉంచినట్లు చెప్పారు. ఇండియా నుంచి ఎగుమతి అయ్యే సోయాబీన్ ఆయిల్‌పై పరిమిత కోటా వరకు జీరో టారిఫ్‌లు ఉంటాయి. అలాగే అమెరికా నుంచి దిగుమతి చేసుకునే యాపిల్స్‌పై కూడా సున్నా సుంకాలుంటాయి. సుంకాలు లేకుండా కనీసం 80 రూపాయలకు కేజీ యాపిల్స్ దిగుమతి చేసుకుంటారు. అలాగే వైన్స్, ఆల్కహాల్ డ్రింక్స్, పప్పు ధాన్యాలు, క్యాన్సర్ డ్రగ్స్, కెమికల్స్, మెడికల్ డివైజెస్ వంటివి జీరో టారిఫ్స్ కిందకు వస్తాయి. వీటి దిగుమతులపై ఎలాంటి పన్ను ఉండదు. దీంతో ఇవి భారత మార్కెట్లో చవకగా లభిస్తాయి. అలాగే ఇండియా నుంచి ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులు, రత్నాలు, వజ్రాలు వంటి వాటిపై అమెరికా ఎలాంటి టారిఫ్‌లు విధించదు. అలాగే మన దేశం నుంచి భారీగా ఎగుమతి చేసే స్మార్ట్‌ఫోన్లపై కూడా సున్నా సుంకాలే. వ్యవసాయ రంగానికి సంబంధించి మసాలా దినుసులు, టీ, కాఫీ పౌడర్లు, కొబ్బరి ఉత్పత్తులు, వివిధ రకాల నట్స్, పండ్లు, కూరగాయలు కూడా అమెరికాకు జీరో టారిఫ్ కేటగిరిలోనే ఎగుమతి అవుతాయి. వ్యవసాయ ఉత్పత్తులపై టారిఫ్‌లు తగ్గడం వల్ల మన ఉత్పత్తులు అమెరికా మార్కెట్లో ఎక్కువగా అమ్మకాలు సాగుతాయి. ఇది మన రైతులకు మేలు చేస్తుంది. మనం దిగుమతి చేసుకునే కొన్ని ఉత్పత్తులు, ఎగుమతి చేసే ఉత్పత్తుల్ని జీరో టారిఫ్ కేటగిరిలోకి తెచ్చి, ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నాయి ఇరు దేశాలు.

# జూన్‌లోగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు



## గడువు విధించిన అమెరికా

**కీవ్, ఫిబ్రవరి 7:** ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపునకు అమెరికా తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుధాబీ వేదికగా ఇరు దేశాల ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ యేడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ ఇరు పక్షాలకు అమెరికా డైడ్‌లైన్ విధించిందని తెలిపారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవే రకపోతే దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు. 'ఈ వేసవి ప్రారంభంలోగా యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఒక స్పష్టమైన షెడ్యూల్ కావాలన్నారు. దీని ప్రకారం సంబంధిత పక్షాలపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది' అని జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ఆ దేశం ముందుకొచ్చిందని, దీనికి తమ తరఫున అంగీకారం తెలిపినట్లు చెప్పారు. దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. అబుధాబీ వేదికగా నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు. అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

# యాప్ రైడర్ల దేశవ్యాప్త బ్రేక్ డౌన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** యాప్ ఆధారిత రవాణా సేవలైన ఓలా, ఉబర్, ర్యాపిడో వాహనాల చక్రాలు దేశవ్యాప్తంగా నిలిచిపోయాయి. తమ సమస్యల పరిష్కారం కోసం గిగ్ వర్కర్లు శనివారం (ఫిబ్రవరి 7) దేశవ్యాప్త సమ్మెకు పిలుపు నివ్వడంతో రైడ్‌సేవలు నిలిచిపోయాయి. దీనితో నగరాలకు దూకుడుగా వెళ్లగలిగిన ప్రజలు ఇబ్బందులు పాలయ్యారు. వ్యాపారవేత్తలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇతర బిజినెస్ మెన్ మొత్తం అన్నిరంగాలు తీరని ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.కొన్ని నగరాల్లో కేవలం బైక్‌రైడర్లు మాత్రమే వచ్చారు. ఆల్ ఇండియా బ్రేక్ డౌన్ పేరుతో చేపట్టిన ఈ నిరసనలో భాగంగా డ్రైవర్లందరూ ఉదయం నుంచి 6 గంటల పాటు యాప్‌ల నుంచి లాగ్‌అవుట్ కానున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) నేతృత్వంలో జరుగుతున్న ఈ పోరాటానికి పలు జాతీయ కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి. ముఖ్యంగా అగ్రిగేటర్ సంస్థలు ఇష్టానుసారంగా ఛార్జీలను నిర్ణయిస్తూ డ్రైవర్లను శ్రమదోపిడీకి గురి చేస్తున్నాయని యూనియన్ ఆరోపిస్తోంది. మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్ 2025 అమల్లో ఉన్నప్పటికీ, ప్రభుత్వం కనీస ఛార్జీలను నోటిఫై చేయకపోవడం వల్ల డ్రైవర్ల ఆదాయం దారుణంగా పడిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా విడుదలైన ఎకనామిక్ సర్వే 2025-26 సైతం గిగ్ వర్కర్ల దయనీయ స్థితిని ఎత్తిచూపింది. దేశంలో సుమారు 40 శాతం మంది గిగ్ వర్కర్లు నెలకు రూ. 15,000 కంటే తక్కువ ఆదాయంతో సరిపెట్టుకుంటున్నట్లు సర్వే పేర్కొంది. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారత్ టాక్సీ అనే సహకార ఆధారిత ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించడం ఈ రంగంలో కొత్త చర్చకు దారితీసింది.

# అమెరికాలో ట్రంప్‌ను వెన్నంటిన మరో వివాదం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ఆయన భార్య మిచెల్ ఒబామాను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ అయిన ఒక జాతి వివక్ష వీడియో ఇప్పుడు అమెరికా రాజకీయాల్లో పెను తుపాను సృష్టిస్తోంది. ఈ వివాదంపై మొదటిసారి స్పందించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆ వీడియోలో ఉన్న అభ్యంతరకర భాగాన్ని తాను చూడలేదని, కేవలం ఓటింగ్ యంత్రాల అక్రమాలకు సంబంధించిన మొదటి భాగాన్ని మాత్రమే చూసి సిబ్బందికి ఇచ్చానని ఆయన సమర్థించుకున్నారు. ట్రంప్ అధికారిక ట్రూత్ సోషల్ ఖాతాలో గురువారం రాత్రి పోస్ట్ అయిన ఈ నిమిషం నిడివి గల వీడియోలో ఒబామా దం



పతుల ముఖాలను ఏఐ సాంకేతికతతో కోతుల శరీరాలకు తగిలించి అత్యంత దారుణంగా చిత్రీకరించారు. సుమారు 12 గంటల పాటు ఆన్‌లైన్‌లో ఉన్న ఈ వీడియోపై సర్వత్ర నిరసనలు వ్యక్తమవ్వడంతో చివరికి తొలగించారు. మొదట దీనిని కేవలం ఒక మీమ్ అని కొట్టిపారేసిన వైట్ హౌస్ వర్గాలు, ఆ తర్వాత సిబ్బంది చేసిన పొరపాటుగా అభివర్ణించాయి. ఈ ఘటనపై డెమొక్రాట్లే కాకుండా రిపబ్లికన్ పార్టీ నేతలు కూడా భగ్గుమంటున్నారు. సెనేట్‌లోని ఏకైక నల్లజాతి రిపబ్లికన్ నేత టిమ్ స్కాట్ ఈ వీడియోను అత్యంత జుగుప్సాకరమైనదిగా అభివర్ణించారు. సొంత పార్టీ ఎంపీలు మైక్ లాలర్, సుసాన్ కాలిన్స్ వంటి వారు కూడా ట్రంప్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే, రోజుకు వేల సంఖ్యలో విషయాలను చూస్తుంటానని, ఇందులో తన తప్పేమీ లేదని ట్రంప్ మొండిగా సమాధానమివ్వడం గమనార్హం.

# మలేసియాలో ప్రధాని మోడీకి అపూర్వ స్వాగతం



**కౌలాలంపూర్, ఫిబ్రవరి 7:** భారత ప్రధాని నరేంద్ర మోడీ శనివారం మలేషియాకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం కౌలాలంపూర్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వయంగా సాదర స్వాగతం పలికారు. ఇరు దేశాల జెండాలు చేతబూనిన చిన్నారులు ప్రధాని మోడీకి అభివాదం చేశారు. అనంతరం, ఎయిర్‌పోర్టు నుంచి మోడీ, అన్వర్ ఇబ్రహీం ఒకే కారులో కౌలాలంపూర్ లోని ఓ కమ్యూనిటీ ప్రోగ్రామ్ కు కలిసి వెళ్లారు. భారత్‌మలేషియా మధ్య "సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. ఈ పర్యటన నేపథ్యంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ రక్షణ, భద్రత, ఆర్థిక, ఆవిష్కరణల రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భారత్, మలేషియా మధ్య చారిత్రక సంబంధాలు ఇటీవలి కాలంలో గణనీయమైన పురోగతి సాధించాయి. ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో చర్చల కోసం ఎదురు చూస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 2024లో ఇరు దేశాల సంబంధాలు "సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరిన తర్వాత మోడీ మలేషియాలో పర్యటించడం ఇదే తొలిసారి. మలేషియాలో దాదాపు 30 లక్షల మంది ప్రవాస భారతీయులు ఉన్నారని, వారు ఇరు దేశాల మధ్య సజీవ వారధిగా నిలుస్తున్నారని ప్రధాని మోదీ ప్రశంసించారు. తన పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అలాగే, ప్రవాస భారతీయులతో పాటు పారిశ్రామిక, వాణిజ్య ప్రతినిధులతోనూ సమావేశమవుతారు. ఈ పర్యటనకు అనుబంధంగా 10వ ఇండియా మలేషియా సీఈవో ఫోరమ్ కూడా జరగనుంది.

# లంచం తీసుకుంటూ పట్టుబడిన రక్షణశాఖ ఇంజినీర్లు

**ముంబై,ఫిబ్రవరి 7:** రక్షణ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ట్రాప్ చేసిన సీబీఐ రెడ్ హ్యాండెడ్‌గా వారిని పట్టుకున్నది.డిఫెన్స్ ఆఫీసర్స్ ఇళ్లల్లో సోదాలు చేసింది. ఈ వ్యహారంలో ఇతర అధికారుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నది. మహారాష్ట్రలోని పూణేలో ఈ సంఘటన జరిగింది. ఖడ్కిలోని మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ఎంఈఎస్)కు సంబంధించిన కాంట్రాక్ట్ పనులను ఒక ప్రైవేట్ కంపెనీ కాంట్రాక్టర్ పూర్తి చేశాడు.ఎంఈఎస్‌కు చెందిన రక్షణశాఖ అధికారులైన అసిస్టెంట్ గ్యారిసన్ ఇంజినీర్ సునీల్ నికం,జూనియర్ ఇంజినీర్ సురేష్ మష్కే బిల్లుల చెల్లింపు నిలిపివేసినట్లు ఆ కాంట్రాక్టర్ ఆరోపించాడు. డిఫెన్స్ అధికారులు రూ.6 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కు ఫిర్యాదు చేశాడు. మరోవైపు ఫిబ్రవరి 3న సీబీఐ కేసు నమోదు చేసింది. ఫిబ్రవరి 5న సీబీఐ అధికారులు ట్రాప్ వేశారు. జూనియర్ ఇంజినీర్ సురేష్ తన కార్యాలయంలో కాంట్రాక్టర్ నుంచి తొలి విడతగా రూ.2లక్షలు లంచం తీసుకోగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ అధికారితో పాటు అసిస్టెంట్ గ్యారిసన్ ఇంజినీర్ సునీల్ నికంను కూడా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. వారి నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేశారు. కొన్ని పత్రాలతో పాటు రూ.1,88,500నగదు స్వాధీనం చేసుకున్నారు. కాంట్రాక్ట్ పనుల బిల్లుల చెల్లింపు కోసం లంచం వ్యవహారంలో ఇతర అధికారుల ప్రమేయంపైనా సీబీఐ దర్యాప్తు చేస్తున్నది.

# హెడ్‌లైన్స్‌లో నిలిచేందుకు రాహుల్ ఆరాటం: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విమర్శలు చేశారు. హెల్‌లైన్స్‌లో నిలిచేందుకు ఆయన ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు బీహార్ రాజధాని పాట్నాలో శనివారం మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి సాధించింది. తమ 60 ఏళ్ల పాలనలో దేశాన్ని బలహీనపరిచిన కాంగ్రెస్‌ను ప్రజలు ఇక విశ్వసించరు. వార్తల్లో నిలవాలన్న తాపత్రయంతోనే రాహుల్‌గాంధీ అసంబద్ధ వాదనలు చేస్తున్నారు. అయితే ఇవన్నీ ఎలాంటి ఫలితాలను ఇవ్వవు అని రిజిజు విమర్శించారు. రాష్ట్ర పతి



ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మా నానికి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగం లేకుండానే లోక్ సభలో ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఆ పరిణామంపై రిజిజు మాట్లాడారు. ఆ రోజు 40,50 మంది విపక్ష ఎంపిలు స్పీకర్ చాంబర్‌లోకి దూసుకెళ్లారు. సరైన పద్ధతిలో మాట్లాడలేదు. అప్పుడు నేను కూడా చాంబర్‌లోనే ఉన్నాను. అప్పటికే లోక్‌సభలో ప్రధాని మాట్లాడేందుకు షెడ్యూల్ ఖరారైంది. వారి తీరు చూసిన తర్వాత ప్రధాని సభకు రాకపోవడమే మంచిదనే నిర్ణయం తీసుకున్నాం. మేం అధికారంలో ఉన్నాం. మేం మార్షల్స్‌ను ఉపయోగించవచ్చు. కానీ మేం అలా చేయాలనుకోలేదు. అందుకే ప్రధాని మాట్లాడకుండానే తీర్మానానికి ఆమోదం లభించింది అని మంత్రి అన్నారు.



# మద్యంలేకుండా పెళ్లి జరిపితే రూ.51వేల ప్రోత్సాహకం: సర్పంచ్

**డెహ్రాడూన్,ఫిబ్రవరి 7:** ఉత్తరాఖండ్‌లోని ఓ గ్రామ సర్పంచ్ చేపట్టిన వినూత్న నిర్ణయం అందరినీ ఆకట్టుకుంది. పెళ్ళిళ్లలో మద్యంలేకుండా జరిపితే రూ.50వేల ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డోయివాలా నియోజకవర్గ పరిధిలో గడుల్ గ్రామ సర్పంచ్ స్వీటీరావత్ వివాహ వేడుకల్లో మద్యం వినియోగాన్ని అరికట్టాలని సంకల్పించారు. ఇందుకోసం ఆమె ప్రత్యేక ప్రోత్సాహక పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు రెండు కుటుంబాలు ఈ నిబంధనను పాటించగా, వారికి నగదు బహుమతిని అందజేశారు. ఆమె చేస్తున్న ఈ ప్రయత్నాన్ని జిల్లాకలెక్టర్ సహా పలువురు అధికారులు ప్రశంసించారు. ఇదే తరహాలో తెహ్రి జిల్లాలోని దేవ్‌ప్రయాగ్ గ్రామంలో మద్యం లేకుండా వివాహం నిర్వహిస్తే వధువుకు రూ.10 వేలనగదు బహుమతి ఇస్తామని స్థానిక పోలీసులు ప్రకటించారు.

# 'హౌడీ మోడీ' కంటే నమస్తే ట్రంప్‌దే పైచేయి

## ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారత్, అమెరికా మధ్య ఖరారైన మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ట్రేడ్ డీల్‌లోని వివరాల ప్రస్తావన సరిగ్గా లేవని పేర్కొంది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌లను ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ట్రేడ్ డీల్ గురించి భారత్, అమెరికా చేసిన సంయుక్త ప్రకటనలో వివరాలను సరిగ్గా ప్రస్తావించలేదు. కానీ, భారత్ ఇక రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోదని తెలుస్తుంది. ఒకవేళ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గాని ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తే మన వస్తువులపై 25 శాతం సుంకాలు తిరిగి విధించవచ్చని అగ్రరాజ్యం ప్రకటించింది. దేశంలోని రైతుల ప్రయోజ



నాలను దెబ్బతీసి మరీ అమెరికన్ రైతులకు సాయం చేకూరేలా భారత్ దిగుమతులపై సుంకాలు తగ్గించనుంది. యుఎస్ దిగుమతులు మూడు రెట్లు ఎక్కువవడంతో మన వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతోంది. మనకు చెందిన ఐటి, ఇతర సేవల ఎగుమతులపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మన ఎగుమతుల్లోని కొన్ని వస్తువులు గతంలోకన్నా ఎక్కువ సుంకాల ఎదుర్కోవల్సి వస్తుంది అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా 'హౌడీ మోడీ' కంటే 'నమస్తే ట్రంప్' పై చేయి సాధించారంటూ జైరాంరమేశ్ ఎద్దేవా చేశారు. స్నేహితుడు ఎన్నటికీ స్నేహితుడిగానే కొనసాగబోడంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఇక, మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై భారత్, అమెరికా శనివారం సంయుక్త ప్రకటన చేశాయి. దీనిలో భాగంగా భారత దిగుమతులపై ఉన్న 50 శాతం సుంకాలను 18 శాతానికి తగ్గించనున్నట్లు అమెరికా తెలిపింది. ఈ ఒప్పందంతో భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు.

# రీల్స్‌పిచ్చిలో ప్రాణాలు పోగొట్టుకున్న యువతి

**బాందా(యుపి), ఫిబ్రవరి 7:** సోషల్ మీడియా రీల్స్ మోజు, లైకుల పిచ్చి యువతను ఎంత ప్రమాదంలోకి నెడుతోందో చెప్పడానికి ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. సరదా కోసం చిత్రీకరించాలనుకున్న ఓ దృశ్యం చివరకు విషాదాంతమై, ఓ యువతి ప్రాణాలను బలిగొంది. ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లాకు చెందిన 27 ఏళ్ల మోహిని అనే మహిళకు సోషల్ మీడియాలో రీల్స్ చేయడం అలవాటు. ఈ క్రమంలోనే తన ఇంట్లో ఉరి వేసుకుంటున్నట్లు నటించే సన్నివేశాన్ని చిత్రీకరించాలని నిర్ణయించుకుంది. దీనికోసం మెడకు తాడు బిగించుకుని ఓ స్టూల్‌పై నిల్చుని తన మొబైల్ ఫోన్‌లో వీడియో రికార్డ్ చేయడం ప్రారంభించింది. అయితే, కొన్ని క్షణాల్లోనే సీన్ రివర్స్ అయింది. ఆమె బ్యాలెన్స్ కోల్పోవడం లేదా కాలు జారడంతో స్టూల్ పక్కకు పడిపోయింది. దీంతో మెడకు బిగిసిన ఉరి నిజంగానే ఆమె ప్రాణాలను క్షణాల్లో తీసేసింది. ఈ విషయాన్ని మొదట గమనించింది ఆమె నాలుగేళ్ల కుమార్తె. గదిలోకి వచ్చిన చిన్నారి, తల్లి ఉరికి వేలాడుతూ కనిపించడంతో గట్టిగా కేకలు వేసింది. ఆ అరుపులు విన్న ఇరుగుపొరుగు వారు అక్కడికి పరుగెత్తుకొచ్చి, దృశ్యం చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నప్పటికీ, రీల్ చిత్రీకరిస్తుండగా జరిగిన ప్రమాదంగానే భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# శాటిలైట్లను మసిచేసే 'మైక్రోవేవ్ వెపన్'

## గొప్ప శక్తివంతమైన ఆయుధం సృష్టించిన చైనా

**బీజింగ్, ఫిబ్రవరి 7:** శత్రువు ఏ రూపంలో వచ్చినా ఎదుర్కొనేలా ఎప్పటికప్పుడు కొత్తకొత్త ఆయుధాలు పుట్టుకొస్తున్నాయి. తాజాగా అదే బాటలో చైనా శక్తిమంతమైన ఆయుధాన్ని అభివృద్ధి చేసింది. భూమి నుంచే శాటిలైట్లను ధ్వంసం చేయగల హై-పవర్ మైక్రోవేవ్ వెపన్ సిస్టమ్ తయారుచేసింది. ఈమేరకు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పేర్కొంది. క్షిపణులు, తుపాకులను మించిన అధునాత ఆయుధాలపై దృష్టి సారించిన పలు దేశాల సైన్యాలు తక్కువ ఖర్చుతో కూడిన శక్తిమంతమైన ఆయుధాల వైపు దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో హై-పవర్ మైక్రోవేవ్ వెపన్స్ సిద్ధం అవుతున్నాయి. ఈ కెన్సెప్ట్‌తో చైనాలోని నార్త్‌వెస్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ టెక్నాలజీలోని వాంగ్ గ్యాంగ్ బృందం టిపిజి 1000సి వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఈ డివైజ్ నుంచి సుదీర్ఘంగా మైక్రోవేవ్ పల్స్ జనరేట్ అవుతుంటాయి. నాలుగు మీటర్ల పొడవు, ఐదు టన్నుల వరకు బరువు ఉండే ఈ పరికరం.. ఒక నిమిషం పాటు 20 గిగావాట్ల శక్తిని ఎలాంటి ఆటంకం లేకుండా అందించగలదు. ప్రస్తుతం ఉన్న ఈ తరహా వ్యవస్థలు భారీ పరిమాణంతో కొన్ని సెకన్ల వరకు మాత్రమే శక్తిని ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇదిలా ఉంటే ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ శాటిలైట్లపై చైనాలో ఎప్పటి నుంచో ఆందోళన వ్యక్తం అవుతోంది. అవి దేశభద్రతకు ముప్పుగా మారాయని ఆ దేశ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాంతో స్టార్‌లింక్ కిల్లర్‌ను తయారు చేసుకోవాలనే వాదన ఎప్పటి నుంచో ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ఆయుధం గురించి కథనం రావడం గమనార్హం. భూదిగువ కక్ష్యలో ఉంటే ఉపగ్రహాలకు ఈ మైక్రోవేవ్ వెపన్ అంతరాయం కలిగించగలదు, ధ్వంసం కూడా చేయగలదని మీడియా కథనం పేర్కొంది. ట్రక్కులు, నౌకలు, అంతరిక్షం నుంచి కూడా ఈ వ్యవస్థను మోహరించవచ్చని తెలుస్తోంది. టిపిజి 1000సి



కన్నా ముందు చైనా వద్ద హరికేన్ సిరీస్ హైపవర్ మైక్రోవేవ్ (హెచ్‌పిఎం) ఆయుధాలున్నాయి. స్వల్పశ్రేణి గగనతల రక్షణ కోసం వాటిని రూపొందించారు. అవి రెండు నుంచి మూడు కిలోమీటర్ల పరిమిత దూరంలో డ్రోన్లను లక్ష్యంగా చేసుకోగలవు. ఈ క్రమంలో దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఎదుర్కోగల వ్యవస్థను చైనా రూపొందించినట్లు పరిశోధకులు వెల్లడించారు.

# సంక్షిప్తంగా..

## పిఓకె భారత్‌లో అంతర్భాగమే: యుఎస్‌టిఆర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** జమ్మూ కాశ్మీర్ త్వరలో పాకిస్థాన్‌లో భాగం అవుతుందని ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలు చేశారు. జమ్మూ కాశ్మీర్ తమదే అని దయాదిదేశం చెబుతుంటుంది. అయితే, నిజంగా జమ్మూ కాశ్మీర్, పిఓకెతో సహా ఎవరిదో అమెరికా స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్-అమెరికా ట్రేడ్ ఒప్పందంతో ఇబ్బందులు పడుతున్న దాయాది దేశానికి, అమెరికా మరోషాక్ ఇచ్చినట్టయింది. పూర్తిగా జమ్మూకాశ్మీర్ ఉన్న భారత మ్యాప్‌ను ప్రదర్శించింది. అమెరికా ట్రేడ్ రిప్రె జెంటేటివ్ (యుఎస్‌టిఆర్) ఆఫీస్ విడుదల చేసిన ఇండియా మ్యాప్‌లో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో సహా మొత్తం జమ్మూ కాశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగంగా చూపించింది. అమెరికా ప్రభుత్వఅధికారిక పత్రంలోనే ఇలాంటి మ్యాప్ రావడం,పాకిస్థాన్‌ను నిరాశకు గురిచేస్తోంది.

## బెంగళూరు బిజినెస్ మ్యాన్ కిడ్నాప్ కేసు: లేడీ డాన్ అరెస్టు



**బెంగళూరు, ఫిబ్రవరి 7:** ఒకవ్యాపారవేత్తను కిడ్నాప్ చేసిన కేసులో లేడీ డాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన అధి కారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం గతేడాది ఆగస్టులో బెంగళూరుకు చెం దిన రియల్ ఎస్టేట్ వ్యాపారిని కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు కావడంతో సిసిబి అధికా రులు దర్యాప్తు చేపట్టారు. వ్యాపారి కిడ్నాప్ కేసులో నిందితుడిని అరెస్టు చేస్తుంటే, పోలీసులు విధులు నిర్వర్తిం చకుండా లేడీ డాన్ యశస్వినీ గౌడ అడ్డుకుంది. ఆ అభియోగాల కింద రెండు రోజుల క్రితం ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. 47 యేళ్ల యశస్వినిపై నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లలో ఏడుకు పైగా కేసులు ఉన్నాయని వెల్లడించారు.

## ముంబయి మేయర్‌కు బిజెపి అభ్యర్థిగా రితూతావ్డే



**ముంబయి, ఫిబ్రవరి 7:** మేయర్ పదవికి సంబంధించి అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. బిజెపి కార్పొరేటర్ రితూతావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా బిజెపి సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పని చేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్‌లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది.

# సిఎం పదవిపై డికె నిర్వేదం

**బెంగళూరు, ఫిబ్రవరి 7:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ తాజాగా సీఎం పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవిని డీకే ఆశిస్తున్న విషయం బహిరంగ రహస్యమే. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం ఆయననే ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెడుతుందని అంతా భావించారు. అయితే, సీఎం సీటు కోసం పోటీపడ్డ సిద్ధరామయ్య వైపే కాంగ్రెస్ హైకమాండ్ మొగ్గుచూపింది. డీకే, సిద్ధరామయ్యలతో చర్చలు జరిపి వివాదం రేగకుండా సర్దిచెప్పింది. అప్పట్లో సీఎం సీటును డీకే, సిద్ధూ చెరో రెండున్నర సంవత్సరాలు పంచుకుంటారని, తొలుత సీఎం కుర్చీలో కూర్చున్న సిద్ధరామయ్య ఆ తర్వాత డీకేకు అవకాశం ఇస్తారని ప్రచారం జరిగింది. ఇటీవల ఈ గడువు ముగియడంతో సీఎం మార్పుపై ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, హైకమాండ్ మాత్రం సిద్ధూను కొనసాగిస్తోంది.



8-2Pg6exHMNWJQE.qxd:8-2Pg6exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1



# ఇద్దరు పిల్లలను చంపి, ఆత్మహత్య చేసుకున్న తల్లి

## తిరుపతి జిల్లా పుత్తూరులో ఘటన

**పుత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో ఒక తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుపతి జిల్లా పుత్తూరు పట్టణంలోని కృష్ణానగర్‌లో శనివారం సాయంత్రం జరిగింది. తల్లి పద్మ (30) తన ఇద్దరు ఆడపిల్లలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఆత్మహత్యకు కుటుంబ కలహాలు కారణం కావచ్చని చుట్టుపక్కల వారు చెబుతుండగా, సంఘటనా స్థలంలో పరిస్థితి బట్టి హత్యకు గురై వుంటారని బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బంధువులు తెలిపిన మేరకు... పైడిపల్లికి చెందిన శివ, నేసనూరుకు చెందిన పద్మ ఇంట్లో వాళ్లను కాదని ప్రేమ వివాహం చేసుకున్నారు. కొన్నాళ్ల క్రితం నేసనూరు నుంచి వచ్చి పట్టణంలోని కృష్ణానగర్‌లో ఒక ఇంట్లో మూడో అంతస్తులో నివశిస్తున్నారు. వీరికి తేజ, లాస్య అనే ఇద్దరు ఆడపిల్లలున్నారు. స్థానిక వివేకానంద స్కూల్లో పిల్లలు ఒకటో తరగతి, యుకెజి చదువుతున్నారు. చాలా కాలంగా శివ ఏపని సక్రమంగా చేయకుండా వుండడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తి తరచూ భార్య,భర్తల మధ్య గొడవలు జరిగేవి. అలాగే ఇంట్లో అత్త పోరు పడలేకపోతున్నానని పద్మ పుట్టింటి వారితో చెప్పుకుని బాధపడేదని తెలుస్తోంది. నేసనూరులో పడలేక పుత్తూరు పట్టణంలోకి వస్తే ఇక్కడ కూడా ఇబ్బందులు తప్పడం లేదని రెండు రోజుల క్రితం కూడా ఆమె పుట్టింటి వారితో వాపోయింది. ఒక వారం క్రితమే శివ శ్రీసిటీలోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో తల్లి ఉరికి వేలాడుతూ, ఇద్దరు ఆడపిల్లలు విగతజీవులుగా నవారు మంచంపై పడి వుండడాన్ని స్థానికులు గమనించి 108కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి చూడగా ముగ్గురు మృతి చెందిన విషయాన్ని ధృవీకరించుకుని పోలీసులకు సమాచారం అందించారు.

ఎస్ఐ అశోక్ సిబ్బందితో సంఘటనా స్థలానికి వచ్చి విచారణ చేస్తున్నారు. తల్లి పద్మ ఉరికి వేలాడుతుండడం, ఇద్దరు పిల్లల మృతదేహాలు మంచంపై పడి వుండడం అనుమానాలకు తావిస్తోంది. ఈ మేరకు హత్య కూడా జరిగి వుండవచ్చని బంధువులు అనుమానిస్తున్నారు.

# ఘనంగా ప్రారంభమైన కొండవీడుకోట 2026 ఫెస్ట్

## - ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని



శనివారం యడ్లపల్లిలో కొండవీడు కోట-2026 వేడుకలను ప్రారంభించిన కేంద్ర మంత్రి పెమ్మసాని. చిత్రంలో మంత్రి ఆనం, ఎంపి శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి తదితరులు

**యడ్లపాడు (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** కొండవీడు ఉత్సవాల్లో సీబీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వందేమాతరం చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని. కొండవీడు ఉత్సవాల్లో భాగంగా జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు అనే అంశంపై కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర గ్రంథాలయ కమిషన్ చైర్మన్ కోటేశ్వరరావు, రాష్ట్ర శిల్పారామం చైర్‌పర్సన్ మంజులా రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర సీనియర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు. కొండవీడు సామ్రాజ్య వైభవ చరిత్రను స్మరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండు రోజుల కొండవీడు ఉత్సవాల్లో భాగంగా, సీబీసీ వందేమాతరం 150 సంవత్సరాల్లు ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేసింది. వందేమాతరం గీతం గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరింత అవగాహన పెంపొందించుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పిలుపునిచ్చారు. యావత్ దేశాన్ని ఒక్కతాటిపై నిలిపి, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటాన్ని ఉద్ధృతం చేయాల్సిన సమయంలో, బంకిమ్ చంద్రఛటర్జీ వందేమాతరం రూపంలో అద్భుతమైన, ఆశాజనకమైన గీతాన్ని అందించారని పేర్కొన్నారు. వందేమాతరం గీతంలోని ప్రతి పదం నేటికీ ప్రేరణనిచ్చేదిగా, వికసిత్ భారత్ సాధనకు మార్గదర్శకంగా ఉందని తెలిపారు. సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్ రమేశ్ చంద్ర మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ జీవితానికి సంబంధించిన అరుదైన, విశిష్ట చిత్రాలు, అలాగే వందేమాతరం జాతీయ గీతానికి సంబంధించిన చారిత్రక విశేషాలను ప్రదర్శించామని తెలిపారు. మొదటి రోజే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించారని చెప్పారు. విద్యార్థుల కోసం తక్షణ వందేమాతరం క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశామని ఆయన తెలిపారు.

## బడుగు బలహీనవర్గాలకు రక్ష భారత రాజ్యాంగమే

### - బహుజనసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ చందు

**కుప్పం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** దేశంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, క్రిస్టియన్లకు రక్ష భారత రాజ్యాంగమేనని బహుజన సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీచందు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు జిల్లా కుప్పంలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన బహుజనుల రాజ్యాంగ హక్కుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో మతం చూపి ఓట్లు అడిగే సంస్కృతి వస్తోందని ఇది వద్దని పేర్కొన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఇప్పటికే ఇది మొదలైందన్నారు. దేశంలోని దళిత, ముస్లింల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని దీన్ని అరికట్టాలంటే బడుగు, బలహీనవర్గాలు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. సోషియల్ మీడియాలో 1368విద్వేష ప్రసంగాలను బిజెపి పాలిత రాష్ట్రాల్లో చేశారన్నారు. ఇక అంబానీ, అదానీ లాంటి వ్యక్తులు బ్యాంకుల్లో తీసుకున్న 11 లక్షల కోట్ల రుణాలను కేంద్రం మాఫీ చేసిందని అదే సామాన్యులకు మాఫీ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా బహుజన సేన ముందుంటుందన్నారు. రాష్ట్రంలో ఎసీ ్సలకు 25పథకాలు పునరుద్ధరించాలన్నారు. అలాగే కార్పోరేషన్ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసులను పరిష్కరించాలన్నారు. బడుగు, బలహీనవర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. త్వరలోనే ఛలో విజయవాడ కార్యక్రమం చేపడ్తామన్నారు.

## పట్టాభి రాముడిని దర్శించుకున్న గరికపాటి, ఎమ్మెల్యే అమిలినేని



గరికపాటిని సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** కళ్యాణ దుర్గం పట్టణం కోటలో వెలసిన అతిపురాతన దేవాలయం శ్రీ పట్టాభి రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల్లో ఆధ్యాత్మిక భావజాలాన్ని మరింత పెంపొందించాలనే ఉద్దేశ్యంతో కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో జ్ఞానస రస్వతి, శతావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నర్సింహారావు గారి ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించేం దుకు ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పద్మశ్రీ గరికపాటి నర్సింహారావు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుతో కలిసి ముందుగా శ్రీ పట్టాభి రామ స్వామిని దర్శించుకున్నారు.

# ఉప్పాడ చేరుకున్న సైక్లోథాన్ యాత్ర



**యు. కొత్తపల్లి, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త) :** వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ లోని బకాలి నుంచి ప్రారంభించిన సైక్లోథాన్ యాత్ర శనివారం సాయంత్రం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ చేరుకుంది. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్ 2026 కార్యక్రమాన్ని సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్ కుమార్, తహసిల్దార్ చిన్నారావు, సిఐ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సైక్లోథాన్ యాత్ర నిర్వహించడం, యాత్రలో భాగంగా 130 మంది సైక్లిస్టులు 6500 కిలోమీటర్లు సాగనుంది . ఈ యాత్రలో రెండు టీములు పాల్గొనడం, ఈస్ట్ కోస్ట్ టీం పశ్చిమ బెంగాల్లోని బకాలి నుంచి కేరళలోని కొచ్చిన్ వరకు, మరో టీం గుజరాత్ లోని కచ్ నుంచి కొచ్చిన్ వరకు సాగుతుంది. ఈ యాత్ర 9 తీరప్రాంత రాష్ట్రాలలో సాగుతూ 52 తీరప్రాంతాల్లోని మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారులకు రక్షణ పై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం.

తీర ప్రాంతాల ద్వారా వస్తున్న విపత్తులు జరుగుతున్న స్మగ్లింగ్, మాదకద్రవ్యాల తరలింపు, వాతావరణ మార్పులు వంటివి గ్రహించి సీఐఎస్ఎఫ్, కోస్ట్ గార్డు, ఇండియన్ నేవీలకు ముందుగా సమాచారాన్ని అందించే విధంగా దేశ రక్షణ పై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. యువత దేశ రక్షణలో భాగంగా సీఐఎస్ఎఫ్ ఇతర రక్షణ శాఖలలో చేరేందుకు ముందుకు రావాలి అంటూ సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ అన్నారు.

# టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంకు రుణం ఇప్పించనున్న ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్లకు. లబ్ధిదారులకు తీపికబురు చెప్పింది. ఒక్కొక్కరికి వారి వాటా ధనం చెల్లింపు కోసం రూ.3.65 లక్షల చొప్పున సమకూర్చనుంది. వివిధ ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి టిడ్కో లబ్ధిదారుల వాటా నిధుల కోసం ప్రభుత్వం రుణాలు అందించే ఏర్పాటు చేసింది. మొత్తం 39వేలమందికి రూ.1,423 కోట్లు సమకూర్చనున్నారు.. ఒక్కొక్కరికి రూ.3.65 లక్షల చొప్పున అందిస్తారు. ఈ డబ్బులతో లబ్ధిదారులు మధ్యలోనే ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునే అవకాశం కల్పించారు. ఏపీ ప్రభుత్వం మరో నాలుగు నెలల్లో.. అంటే జూన్ నాటికి 2.61 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో రూ.3.50 లక్షల చొప్పున బ్యాంకుల నుంచి రుణాలను టిడ్కో ఇళ్ల కోసం ఇప్పించారు. మొత్తం 65వేల మంది రుణాలు తీసుకున్నవారిలో ఉన్నారు.ఆ లబ్ధిదారుల వాటా కింద తీసుకున్న డబ్బుల్ని టిడ్కోకి జమ చేశారు.. ఇళ్ల నిర్మాణాలు మాత్రం మధ్యలోనే ఆగిపోయాయి, పూర్తికాలేదు. ఈ రుణాలు తిరిగి చెల్లించాలని బ్యాంకులు నోటీసులు ఇవ్వడంతో లబ్ధిదారుల్లో ఆందోళణ వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారుల తరఫున వడ్డీ మొత్తాలను బ్యాంకులకు చెల్లించింది, ప్రస్తుతం ఇప్పటివరకు వాటా నిధులు చెల్లించని కుటుంబాలకు ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు కూడా ఇప్పిస్తోంది. ఏపీ ప్రభుత్వంపెండింగ్ పనులన్నీ వచ్చే రెండునెలల్లో పూర్తి చేయించాలని టిడ్కోని ఆదేశించింది. మొత్తం మీద టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసే పనిలో ఉంది ప్రభుత్వం. ఈ రుణాలు రాగానే టిడ్కో ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం అవుతుంది. టిడ్కో లబ్ధిదారుల్లో కొంతమంది పేదరికం, ఇతర కారణాలతో ఇళ్ల నిర్మాణం ఇబ్బందిగా మారింది. ఈ మేరకు లబ్ధిదారులు వారి వాటా నిధులు చెల్లించలేకపోయారు. ఇలా మొత్తం 39వేలమందిని గుర్తించారు.. వీరందరికి రుణాల కోసం ప్రభుత్వం పలు ప్రైవేట్ ఆర్థిక సంస్థల్ని సంప్రదించింది. ప్రభుత్వం హామీపై ఆ సంస్థలు ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాగా.. 10.2 నుంచి 11.5 వడ్డీపై రుణాలు అందిస్తారు. అయితే లబ్ధిదారులు తీసుకున్న మొత్తం రుణాన్ని గృహప్రవేశం చేసినప్పటి నుంచి 15 నుంచి 20 ఏళ్లలోగా వాయిదా పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుంది.

## కల్తీ నెయ్యి పాపం వైఎస్సార్సీదే: జనసేన నాయకుడు శ్రీనివాస్

**చిత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో జరిగిన కల్తీ పాపం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర జనసేన నాయకులు వుయ్యాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్‌డిడిబి ఇచ్చిన నివేదికలో సైతం నెయ్యిలో కల్తీ జరిగిందని స్పష్టం అయ్యిందన్నారు. అలాగే సిబిఐ నేతృత్వంలోని సిట్ సైతం కల్తీ జరిగిందని పేర్కొందన్నారు. అయినప్పటికీ వైకాపా అదినేత శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరుగలేదని పేర్కొనడం విడ్డూరంగా వుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వున్న హిందువుల మనోభావాలను దెబ్బ తీసేవిధంగా చర్యలు చేపట్టి సిట్ క్లిన్ చీట్ ఇచ్చిందని చెప్పడం కరెక్ట్ కాదన్నారు.

# స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేద్దాం

## 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్




**విజయనగరం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన వికసిత భారత్ సంకల్పంలో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు కృషి చేద్దామని 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ పిలుపునిచ్చారు. దీనికోసం ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని కోరారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభమైతే ఈ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డితో కలిసి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఆయన శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. విబిజిఆర్ఏఎంజి, విద్య, వైద్యం, జలజీవన్ మిషన్, అమృత్, పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై చైర్మన్ లంకా దినకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం స్థానంలో ఏప్రెల్ నుంచి అమలు చేయనున్న విబిజిఆర్ఏఎంజి (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవక మిషన్ (గ్రామీణ్) వల్ల గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పనకు అవకాశం కలుగు తుందని చెప్పారు. ఈ పథకం కోసం కేంద్రం గతం కంటే ఎక్కువగా, తన 60 శాతం వాటా క్రింద 96వేల కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. అంతేకాకుండా ఈ పథకం అమల్లో అక్రమాలు చోటు చేసుకోకుండా పారదర్శకతను పెంచడంతోపాటు, ఫేస్ రికగ్నైజేషన్, జియో ట్యాగింగ్, ఆన్‌లైన్ మెజర్‌మెంట్ తదితర ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడమే కాకుండా, పనిదినాలను 125 రోజులకు పెంచడం తదితర వినూత్న మార్పులను చేసిందని తెలిపారు. ఈ పథకం వల్ల గ్రామీణ పేదలకు గతం కంటే మేలు జరుగు తుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11 లక్షల నకిలీ జాబ్ కార్డులను తొలగించి, కొత్తగా అర్హులైన 5.5 లక్షల మందికి కొత్త కార్డులను జారీ చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వం అందుబాటులో ఉన్న ఉపాధిహామీ కన్వర్జెన్సీ నిధులను వినియోగించ కోకుండా మురగబెట్టిందని చెప్పారు.మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంకా దినకర్ అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై విస్తృతమైన సమీక్షలు నిర్వహిస్తు న్నారని కొనియాడారు. దీనివల్ల రాష్ట్ర ప్రభు త్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఒక వారధిలా ఉంటూ రాష్ట్రానికి మేలు చేస్తున్నారని ప్రశంసించారు. పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థులకు త్రాగునీటి పరీక్షలు నిర్వహించి, వచ్చిన నివేదికల ఆధారంగా తగిన చర్యలు తీసు కోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 108,104 సేవలను సక్రమంగా అందించాలని, అవసరమైతే వాహనాల సంఖ్యను పెంచాలని మంత్రి సూచించారు. ఇళ్లకోసం చేసుకున్న ధరఖాస్తుల్లో కొన్ని పెండింగ్‌లో ఉండి పోయాయని, వారు మళ్లీ ధరఖాస్తు చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని హౌసింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథకం అమల్లో జిల్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. సుమారు 30,550 ఎస్‌సి, ఎస్‌టిల ఇళ్లకు ఈ నెలాఖరుకి ఈ పథకాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లాను అభివృద్ధి పథంలో వికసిత్ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. విజయనగరం పట్టణానికి త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాగావళి చంపావతిగడిగెడ్డ అనుసంధాన ప్రక్రియ ను పూర్తి చేయాలని ఎంఎల్ఏ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, సిపిఓ పి.బాలాజీతోపాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా మారిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకం

## - రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి



రచ్చబండ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల

**సూళ్లూరుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** దేశంలో ప్రస్తుతం అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలన ప్రశ్నార్థకంగా మారిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కోటపోలూరులో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురువంబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిలారెడ్డి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలగించి ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2006వ సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన గ్రామీణ పేదల వలసలను అరికట్టేందుకు ఈ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చారని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం నిధుల భారాన్ని ఈ పథకానికి సంబంధించి రాష్ట్రాలపై మోపుతుందని తెలిపారు. అప్పట్లో వందశాతం కేంద్రప్రభుత్వమే భరించేదన్నారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రానికి 5 వేల కోట్లు అదనపు భారం 40 శాతం కేటాయించడం వలన పడుతుందని షర్మిలారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉపాధి కార్డులు తొలగించారని, దీంతో పథకం లక్ష్యం నెరవేరకుండానే నిర్వీర్యమైపోతుందని చెప్పారు. జగన్, చంద్రబాబు 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేళ్లలో రాయలసీమకు నీళ్లు ఇవ్వాలన్న ఆలోచన లేకుండానే పరిపాలన చేశారని అన్నారు.

## తిరుపతి లడ్డూవిషయంలో కూటమినేతలది దుష్ప్రచారం

### రాజకీయాలకు వాడుకుని భ్రష్టుపట్టిస్తున్నారు

### వైసిపి మాజీ ఎంపి మార్గాని భరత్

**హైదరాబాద్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** తిరుమల లడ్డూ విషయంలో కూటమి నేతలు అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్సీపీ నేత మార్గాని భరత్ అన్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.."కలియుగ దైవం శ్రీవారి మహా ప్రసాదం లడ్డూలో జంతువుల కొవ్వు వాడారనడానికి నోరెలా వస్తోంది?. లడ్డూలో ఎలాంటి కొవ్వు లేదని ఎన్డీడీబీ, ఎన్డీఆర్ఏ నివేదికలు చెప్తున్నాయి. ఇప్పుడేమో లడ్డూ ప్రసాదంలో బాత్రూమ్ కెమికల్స్ వాడారంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు" అని కూటమి నేతలపై మండిపడ్డారు.
తిరుమల ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకొని భ్రష్టు పట్టిస్తున్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. జంతువుల కొవ్వు కలిసిందని వ్యాఖ్యానిస్తూ అపచారం చేస్తున్నారు. చంద్రబాబూ.. వెంటనే మీ మాటను వెనక్కి తీసుకోండి. బాత్ రూమ్ క్లీనర వాడే రసాయనాలు వాడారని ఆరోపిస్తున్న మీది నోరా? ఇంకా ఏమైనా ?. 2018లో టీటీడీ హయంలో గీ ఫ్లేవర్ హెన్హన్సర్ ఎందుకు కొన్నారు ? ఆర్టిఫీషియల్ ఎందుకు కొనుగోలు చేశారు ? ఫ్లేవర్ గీ కోసం అరోమా కలుపడానికి 78 వేల కేజీలు కొనడానికి 2018లో చంద్రబాబు హయంలో టెండర్లు పిలిచారు. ఫ్లేవర్ హెన్హన్సర్ అంటే ఏంటి?. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ఠ దెబ్బ తీసే విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. మనిషి అన్నవారు దేవుడి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలుపుతారా ?. చంద్రబాబు హయాంలో రూ.3 కోట్లతో ఫ్లేవర్ గీ కోసం అరోమా కలిపింది వాస్తవం కాదా ? తిరుమల తిరుపతి దేవస్థానంపై నమ్మకం ఉంది కాబట్టే ప్రతిష్ట దెబ్బ తినకుండా మేం సుప్రీం కోర్టును ఆశ్రయించాం. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సీబీఐ శాంపిల్స్ తీసుకుంది. టీడీపీపై దుష్ప్రచారం చేసిన వారు నిందితులు. రాష్ట్రానికి సీఎంగా పనిచేస్తూ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ట దెబ్బతీస్తున్నారు. జంతువుల కొవ్వు కలవలేదు అనేది సుస్పష్టం. తప్పులన్నీ వారు చేసి.. నిందలు మాపై వేస్తున్నారు. టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 2,500 దేవాలయాలను జగన్ నిర్మించారు. చంద్రబాబు హయంలో ఎన్ని దేవాలయాలను కట్టారు?. పుష్కరాల సమయంలో ఆయన 40 దేవాలయాలను కూల్చారు. వాటిని వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే కట్టించారు. హిందూ ధర్మంపై మాకున్న నమ్మకం ఇది. దేవుడు దగ్గర నుంచి ఎవరు తప్పించుకోలేరు" అని మార్గాని భరత్ అన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తుల క్షుద్రపూజలు

**శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా కేంద్రంలో కలకలం రేపిన ఒక సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అరవింద్ నగర్‌లోని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాసం వద్ద గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు క్షుద్రపూజలకు పాల్పడ్డ ఘటన రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఉదయమే 9 గంటల ప్రాంతంలో కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యే ఇంతి వద్దకు చేరుకుని నిమ్మకాయలు, తెల్ల ఆవాలు ఇంటి కిటికీ వద్దకు విసిరి వేగంగా పరారైనట్లు సమాచారం. ఈ సంఘటనను గమనిస్తున్న అక్కడి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అనుచరులు వారిని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారు అప్పటికే వారు తెచ్చిన కారులో పరారయ్యారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే గన్‌మెన్‌తోపాటు ముగ్గురు అనుచరులు, రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన టూ టౌన్ సిఐ శ్రీకాంత్ ప్రాథమిక విచారణలో సిసి పుటేజీ ఆధారంగా షిఫ్ట్ కారులో వచ్చి వెళ్లిన వారి కదలికలను పోలీసులు పరిశీలించారు. అయితే ఘటనకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యేకు సమీప బంధువులు అయ్యే అవకాశం ఉందని, గన్‌మెన్, అనుచరులకు తెలియజేసినట్లు సమాచారం.

## దివ్యఖుర్‌తో సంబంధాలు తెగుతున్నాయి: కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు: మహమ్మది ఇలియాస్ సాహెబ్



దివ్యఖుర్ గ్రంధాన్ని కంఠస్థం చేసిన చిన్నారులు

**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** అల్లాహ్ ఆదేశాలతో అందించిన దివ్యఖుర్ ఆన్‌కు సంబంధించి సమాజంలో సంబంధాలు తెగుతున్నాయని దాంతో నిత్యం కష్టాలు కన్నీళ్ళతో గడిపే పరిస్థితి చోటు చేసుకుంది. నెల్లూరుజిల్లాకు చెందిన మత గురువు మహమ్మద్ ఇలియాస్ సాహెబ్ అన్నారు. అతి చిన్నవయస్సులో నలుగురు చిన్నారులు 'హాఫీజే ఖుర్ అన్ 'అయ్యారు. రెండేళ్ల వ్యవధిలో వారు 666 పేజీల దివ్యఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేసారు.వారికి పట్టాలను శనివారం అందించే కార్యక్రమాలను గురువు హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. జామియా మస్‌జిద్‌లోని మక్తబ్‌లో ఏర్పాటు చేసిన సభకు మహమ్మద్ ఇలియాస్ సాహెబ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దివ్యఖురఆన్ నేర్వాల్సిన గ్రందం అన్నారు.ఈ మహోన్నత గ్రంధంలోని సారాంజాన్ని ఆకళింపు చేసుకోవాలన్నారు.మనిషి మనుగడకు ఇదో దిక్సూచి అన్నారు. అంతటి గ్రంధాన్ని మనం ఇళ్ళలో మూటకట్టి మూలన పడేస్తున్నామన్నారు. దాంతో నిత్యం మనం అల్లాహ్ ఆదేశాలను విస్మరించినందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రతి ప్రాంతంలో సంప్రదాయ విద్యను అందించుటకు 'అరబ్బి మదరసాలు' రావాలన్నారు. ఉర్దు పాఠశాలలు తెరవాలన్నారు.మనం దివ్యఖుర్‌ఆన్‌కు ఎంత దగ్గర అయితే మనకు అంత మంచి జరుగుతుందన్నారు. అతి చిన్నవయస్సులో శ్రీకాళహస్తిలో సంప్రదాయ విద్యకు ఇప్పుడిప్పుడే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సామాజిక విద్యతో పాటు సంప్రదాయ విద్యపై కూడా దృష్టి సారించి తమ పిల్లలను తీరిక సమయాల్లో మదరసాలకు పంపటం హర్షణీయం అన్నారు. నేడు అతి చిన్నవయస్సులో 666 పేజీల దివ్యఖుర్‌ను కంఠస్థం చేయటం అభినందనీయం అని ఆశీర్వదించారు.ఈ నేపథ్యంలో షేక్ ఫర్హాన్(11),అబూబర్ (13),హుజైఫాలు హాపీజులు కావటం గమనిస్తే వారి కఠోర దీక్షను అభినందించాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లా ముఫ్తీ నయిం సాహెబ్,హాఫీజే ఖుర్‌ఆన్ నసీం ఆఖ్తర్‌సాహెబ్,మహమ్మద్ అలి, మౌలానా మహబూబ్‌బాషాలతో పాటు పట్టణ ప్రముఖులు,మసీదు కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**రోజు క్రీడలు ఉత్సాహంగా కొనసాగింపు**

అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో భాగంగా రెండో రోజు వివిధ క్రీడలు, ఆటలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో క్రీడా పోటీలు రెండో రోజు క్రీడలు నిర్వహించారు. 5 కిలోమీటర్ల ఓపెన్ రన్, 400 మీటర్ల రిలే (పురుషులు, మహిళలు), 200 మీటర్ల పరుగులు (పురుషులు, మహిళలు), డిస్కస్ త్రో (పురుషులు, మహిళలు), జావెలిన్ త్రో (మహిళలు), హైజంప్ (పురుషులు, మహిళలు), వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, యోగా, క్రికెట్, ఈ పోటీల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్రీడాస్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ క్రీడా కార్యక్రమాలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ, పరస్పర స్నేహాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలుస్తున్నాయని, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సి.ఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

ong-7_ong-7.qxd 2/8/2026 12:58 AM Page 1





# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ ఏపీ

**- ఈపీడీసీఎల్ సీఎండి కార్యక్రమానికి శ్రీకారం సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి విధానాన్ని ప్రవేశపెడుతున్నామని సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించనున్న డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని ఈనెల 9 వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏఎస్ఆర్ పాడేరు, రాజమహేంద్రవరం, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబరు 8688400499 ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు. విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఎండి పృథ్వీతేజ్ విజ్ఞప్తి చేసారు.




భోగాపురం విమానాశ్రయానికి

# మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

**- భోగాపురం విమానాశ్రయం పూర్తిగా అందుబాటులోకి వచ్చేవరకు విశాఖ విమానాశ్రయం కొనసాగించాలి**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

కొత్త విమానాశ్రయానికి తీవ్రమైన కనెక్టివిటీ సమస్యలు ఉన్నాయని అవి తీరేవరకు విశాఖ విమానాశ్రయంలో కొన్ని విమానాలు నడిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె కుమార్ రాజా, ఉపాధ్యక్షులు ఓ నరేష్ కుమార్, డిఎస్ వర్మ కోరారు. శనివారం హోటల్లో ఏపీ ఏటిపి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ నరేష్ కుమార్ మాట్లాడుతూ కొత్త విమానాశ్రయానికి తీవ్రమైన కనెక్టివిటీ సమస్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 2026 తర్వాత ప్రస్తుత విమానాశ్రయం పనిచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వైజాగ్ నగరం తోపాటు చుట్టుపక్కల ఉన్న విమాన ప్రయాణికుల కోసం ఈ ఏడాది జూన్ నుండి కార్యకలాపాలు ప్రారంభించనున్న భోగాపురంలోని కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి కనెక్ట్ అవ్వడానికి ఎదుర్కొనే అనేక మౌలిక సదుపాయాలు, అడ్డంకులు ఉన్నాయని ఆయన తెలిపారు. నగరం నుండి 4550 కిలోమీటర్ల దూరంలో (జాతీయ రహదారి ద్వారా) జిఎంఆర్ నిర్మిస్తున్న కొత్త అంతర్జాతీయ విమానాశ్రయానికి కనెక్టివిటీకి తీవ్రంగా ఆటంకం కలిగిస్తుందని పేర్కొన్నారు. "రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణించడానికి విశాఖపట్నం నివాసితులు తీవ్రమైన లాజిస్టిక్ ఇబ్బందులను ఎదుర్కొంటారని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రయాణంలో 1322 ట్రాఫిక్ సిగ్నల్స్, భారీ రద్దీ పరిమిత ప్రజా రవాణా ఉన్నాయి అని చెప్పారు. దీని ఫలితంగా ప్రయాణ సమయం 75 నుండి 120 నిమిషాల వరకు ఉంటుంది" అని ఆయన తెలియజేశారు. వైజాగ్ నగరం నుండి భోగాపురం వరకు టాక్సీ ఛార్జీలు ప్రస్తుతం రూ. 2,500, రూ.



4,000 మధ్య ఉన్నాయని ఆయన పేర్కొన్నారు, అంటే విమాన ప్రయాణ ఖర్చులను మినహాయించి వన్‌వే డ్రాప్/పికప్ భారం ప్రయాణికుల మీద పడుతుందని ఆయన తెలిపారు. "ప్రయాణికులు రౌండ్ ట్రిప్‌కు అదనంగా రూ. 5,000 నుండి 8,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది, దీని వలన గణనీయమైన ఆర్థిక భారం పడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. అదనంగా, విమానాశ్రయానికి కనెక్ట్ చేయడానికి మంచి రోడ్డు మౌలిక సదుపాయాలు లేకపోవడాన్ని తమ అసోసియేషన్ నుండి గుర్తించామని తెలిపారు. "కొత్త విమానాశ్రయానికి అనుసంధానించే రోడ్లకు మాస్టర్ ప్లాన్లు ఎక్కడ ఉన్నాయి అని ప్రశ్నించారు. వీటికి ఇంకా భూసేకరణ జరగలేదని ప్రభుత్వం ఈ ముఖ్యమైన సమస్యలను గుర్తించి త్వరగా చర్య తీసుకోవాలి పని కోరారు. నేడు ప్రారంభమైనా, అది పూర్తి కావడానికి కనీసం ఒక ఏడాది పడుతుందని పడుతుంది" అని పేర్కొన్నారు. అందువల్ల భోగాపురం విమానాశ్రయానికి సజావుగా కనెక్టివిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలను వేగవంతం చేయాలని ఏపీ ఏటిప ప్రభుత్వాన్ని అభ్యర్థించింది,

మిగతా 8..లో

## ప్రసాద పవిత్రతను కాపాడుతాం

**- భక్తులు ఆందోళన చెందొద్దు: వెన్నా శ్రీరామమూర్తి**

**గాజువాక,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:**



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం పవిత్రతను కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి అన్నారు. లడ్డూ ప్రసాదం విషయంలో వస్తున్న వార్తలపై భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. శనివారం గాజువాకలో ఆయన మాట్లాడుతూ.. ప్రసాద తయారీలో నాణ్యత ప్రమాణాల విషయంలో ప్రభుత్వం అత్యంత పారదర్శకతతో వ్యవహరిస్తోందన్నారు. గతంలో జరిగిన తప్పిదాలపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అనుమానాలు తలెత్తకుండా వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. నిర్ధారణ కాని ఆరోపణలతో భక్తుల మనోభావాలు దెబ్బతీయవద్దని, ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## కన్నతల్లి..ఉన్న ఊరు.. మాతృభాష మర్చిపోవద్దు!

**- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

కన్నతల్లి.. ఉన్న ఊరు.. మాతృభాషను, గురువుల్ని మర్చిపోకూడదని మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు విద్యార్థులకు ఉద్బోధించారు. పెందుర్తిలోని బాలాజీ హైఫీల్డ్ విద్యా సంస్థల్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వెంకయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే విలువలు, క్రమశిక్షణతో పెరగాలని సూచించారు. పెద్దలే ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారత్ వైపే చూస్తోందని, అమెరికా సైతం ఇండియాతో స్నేహానికి ఆరాటపడుతోందన్నారు. ప్రపంచ ద్రవ్యనిధి సంస్థ నివేదిక ప్రకారం దేశ, విదేశాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారతేనని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ చేపడుతున్న కార్యక్రమాలే మన దేశాన్ని అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నాయని పేర్కొన్నారు. గత కొన్నాళ్లగా రాజకీయ నాయకులు బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ బ్యాలెట్‌తోనే సమాధానం చెప్పాలని కోరారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్లరమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలాజీ హైఫీల్డ్ యజమాని మండవ రవికుమార్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మహారాజా బ్యాంక్ ప్రతినిధి ఎంఆర్కే రాజు, జి.శాంబశివరావు, రాఘవేంద్రరావు, వీవీ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ రుణ ప్రోత్సాహిక కార్యక్రమం-2026

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**




సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ రుణ ప్రోత్సాహిక కార్యక్రమం 2026 శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ. రతన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, ఉపాధి సృష్టి, స్థానిక వ్యాపారాల అభివృద్ధిలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వ్యాపారులకు ఆర్థిక సహకారం అందించడంలో ఎప్పుడూ ముందుంటుందని, సరైన మార్గదర్శకత్వం, అనుకూలమైన రుణ పథకాల ద్వారా వ్యాపారుల ఎదుగుదలకు బ్యాంక్ పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు ఉన్నతాధికారులతో పాటు ప్రముఖ అతిథులైన డి.వి.ఎస్.ఆర్. మూర్తి (అసిస్టెంట్ డైరెక్టర్, ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రీస్) ఆదిశేషు (జనరల్ మేనేజర్, ) హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీలు, వాటి అర్హత ప్రమాణాలు, వాటి ప్రయోజనాలను అధికారులు సరళమైన భాషలో వివరణాత్మకంగా వివరించారు. అదేవిధంగా వ్యాపార రంగానికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న ప్రధాన రుణపథకాలు వంటి ప్రముఖ స్కీములపై అవగాహన కల్పించారు. ఈ రుణపథకాల ద్వారా వ్యాపారులు పొందగల గరిష్ట లాభాలు, వాటి వినియోగ విధానాలపై సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

మిగతా 8..లో

## షీలానగర్‌లో లారీ బీభత్సం... కళ్లముందే భార్య దుర్మరణం!

**- అత్తవారింటికి వెళ్తుండగా కబళించిన మృత్యువు**

**- తల్లి లేదని రోదిస్తున్న ఆరేళ్ల బాలుడు.. స్థానికుల కన్నీరు**

**గాజువాక, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**



అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. అప్పటివరకు సరదాగా కబుర్లు చెప్పుకుంటూ వెళ్తున్న ఆ కుటుంబంలో లారీ రూపంలో వచ్చిన మృత్యువు తీరని విషాదాన్ని నింపింది. షీలానగర్ జంక్షన్ సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వివాహిత అక్కడికక్కడే మృతి చెందగా, భర్త,కుమారుడు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఘటన వివరాల్లోకి వెళితే.. ఎన్‌ఏడీ కొత్తరోడ్డు, బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన మొదపాక శ్రీనివాస్ తన భార్య జ్ఞాన వసుంధర (39), ఆరేళ్ల కుమారుడు ధనుష్‌తో కలిసి జూపిటర్ ద్విచక్ర వాహనంపై అనకాపల్లిలోని అత్తవారింటికి బయలుదేరారు. షీలానగర్ పెట్రోల్ బంక్ సమీపంలోని సర్వీస్ రోడ్డు వద్దకు రాగానే, వెనుక నుంచి అతివేగంగా దూసుకొచ్చిన లారీ (టీజీ 07యు 3546) వీరి బైకును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వసుంధర కిందపడిపోగా, లారీ ఆమె తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా భర్త శ్రీనివాస్, కుమారుడు ధనుష్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు భారీగా చేరుకున్నారు. కళ్లముందే భార్య నిర్జీవంగా పడి ఉండటంతో శ్రీనివాస్ గుండెలవిసేలా రోదించడం, "అమ్మా.. లే అమ్మా" అంటూ ఆ చిన్నారి ధనుష్ ఏడవడం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కన్నీరు పెట్టించింది. పోలీసుల దర్యాప్తు సమాచారం అందుకున్న గాజువాక ట్రాఫిక్ సీఐ షేక్ హుస్సేన్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పట్టుబడ్డ పెద్దపులి

**- విశాఖ యానిమల్ రెస్క్యూ సెంటర్‌కి తరలింపు**

**ఆరిలోవ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



కంటి మీద కొనుకు లేకుండా గత కొన్ని రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం కూర్మాపురం పరిసర ప్రాంతాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి హల్చల్ చేసిన పెద్దపులిని ఎట్టకేలకు రాష్ట్ర అటవీశాఖ అధికారులు శుక్రవారం ఆ పులికి మత్తుమందు సాయంతో బంధించడంతో తూర్పు గోదావరి జిల్లా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. బంధించిన పెద్దపులిని ప్రత్యేక బోనులో కట్టుదిట్టమైన భద్రతల నడుమ విశాఖ జూ పార్క్ సమీపంలో ఉన్న అనిమల్ రిస్క్యూ సెంటర్కు శనివారం ఉదయం తరలించారు. జూ క్యూరేటర్ మంగమ్మ, వెటర్నరీ డాక్టర్ భానుప్రసాద్, అటవీశాఖ అధికారులు, పోలీసుల సమక్షంలో పెద్దపులి విశాఖ జూ పార్కు చేరుకుంది. ఈ సందర్భంగా ఫారెస్ట్ చీఫ్ సెక్రటరీ దివాన్ మహాయొద్దీన్ మాట్లాడుతూ పెద్దపులిని అదుపులోకి తీసుకురావడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో రాయవరం సమీప ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పెద్దపులిని ప్రత్యేక బృందం పట్టుకున్నారన్నారు. ఈ పెద్దపులి వయస్సు సుమారుగా మూడు నుండి మూడున్నర సంవత్సరాలు ఉంటుందని, ప్రస్తుతం పెద్దపులి ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. నిపుణులైన వైద్యులు పులి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచాల్సి ఉంటుంది అన్నారు. అనంతరం అధికారుల ప్రత్యేక కమిటీ ఆదేశాలు మేరకు పెద్దపులిని ఎక్కడ ఉంచాలనేది నిర్ధారిస్తామని తెలిపారు. ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరిచేందుకుగాను విశాఖ జూ పార్క్ సమీపంలోని పిఆర్సికి తరలించినట్లు తెలిపారు.



నర్సీపట్నం నియోజకవర్గ

# రహదారుల అభివృద్ధికి రూ.22 కోట్లు

**- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని 1,392 రహదారులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నాబార్డ్ మరియు శీతిశీది। పథకాల కింద ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానంతో ఒకే జీవో (బి.వీ. 64) ద్వారా 29 రహదారుల కోసం రూ. 22 కోట్లు కేటాయించినందుకు మంత్రి పవన్ కళ్యాణ్‌కి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలాల వారీగా మంజూరైన నిధుల వివరాలను స్పీకర్ తెలిపారు. మాకవరపాలెం మండలంలో 6 రహదారుల కోసం రూ. 4.21 కోట్లు, గొలుగొండ మండలంలో అత్యధికంగా 12 రహదారుల కోసం రూ. 6.30 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే నర్సీపట్నం మండలంలో 4 రహదారులకు రూ. 3.37 కోట్లు, నాథవరం మండలంలో 7 రహదారుల అభివృద్ధికి రూ. 8.12 కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు. మొత్తంగా నియోజకవర్గ పరిధిలో 29 రహదారులు ఈ నిధులతో కొత్త రూపు సంతరించుకోనున్నాయని చెప్పారు. ఈ పనులకు సంబంధించి మరో 15 రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని, రాబోయే వేసవి కాలం ముగిసేలోపు ఈ 29 రహదారుల పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పీకర్ స్పష్టం చేశారు. రహదారి పనుల నిర్వహణలో ఎక్కడా అవకతవకలు జరగకూడదని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా స్థానిక నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. నాణ్యమైన రహదారుల ద్వారా గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.

ప్రభుత్వ భూములలో అభ్యంతరం లేని ఆక్రమణల క్రమబద్ధీకరణ

# రెవెన్యూ అధికారులు పూర్తి దృష్టిసారించాలి

**- :జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెగ్యులరైజేషన్ (క్రమబద్ధీకరణ) ప్రక్రియలో భాగంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని



అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాల సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో కలసి జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు, ఆర్ఐలతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యుల రైజేషన్ (క్రమబద్ధీకరణ) ప్రక్రియ పట్టాల పంపిణీపై అధికారులు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన అర్హత కలిగిన దరఖాస్తులకు సంబంధించి ఈ నెల 18వ తేదీ లోగా పట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలని మిగిలిన వాటిని ఈ మార్చి 31వ తేదీలోగా పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించి నిర్మించిన ఇళ్ల లేదా చేసుకున్న సాగును, నిర్దిష్ట రుసుము చెల్లించి చట్టబద్ధం చేయడానికి, క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించి లబ్ధిదారులకు వారి బకాయిల వివరాలను తెలియజేస్తూ

మిగతా 8..లో

ong-10_ong-10.qxd 2/8/2026 1:05 AM Page 1



**మొదటి పేజీ తరువాయిలు**

## భోగాపురం విమానాశ్రయానికి మౌళిక సదుపాయాలు ఏర్పాటుచేయాలి

ఇందులో కోస్టల్ కారిడార్ రోడ్, గాజువాక నుండి భోగాపురం వరకు 12 ఫ్లైఓవర్లు మాస్టర్ ప్లాన్ రోడ్లు ఉన్నాయి అని చెప్పారు. ఉన్న విమానాశ్రయాన్ని కొనసాగించండిఈ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, ఏపీ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రస్తుతానికి ప్రస్తుత విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించాలని ఉదయం 5.30 నుండి 8:30 వరకు విమానాలు, మధ్యాహ్నం 3 విమానాలను కొనసాగించాలని తమ అసోసియేషన్ నుండి సూచిస్తున్నాము అని తెలిపారు. రద్దీ సమయాల్లో ప్రస్తుత విశాఖపట్నం విమానాశ్రయం నుండి ప్రధాన మెట్రో గమ్యస్థానాలకు రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు (00 గంటలు) కార్యకలాపాలను కొనసాగించాలని తాము సూచిస్తున్నామన్నారు. ప్రయాణికులకు సహాయం అందించాల ని అసోసియేషన్ జీఎంఆర్‌ను కోరింది, ఇది కొత్త విమానా శ్రయానికి వారి రవాణా ప్రయాణాన్ని గుర్తిస్తారు అన్నారు. విశాఖపట్నంలోని కీలక ప్రదేశాల నుండి భోగాపురం విమా నాశ్రయానికి తరచుగా, సౌకర్యవంతమైన, పూర్తిగా విద్యుత్ ఏసీ బస్సులను మోహరించాల్సి న అవసరం ఉంది" అని అసోసి యేషన్ తెలిపింది. అదనంగా భోగాపురం విమానాశ్రయం వరకు నగరంలోని కొన్ని ప్రధాన ప్రదేశాలలో, ఈ వ్యాపార లాంజ్‌తో పాటు సౌకర్యవంతమైన సీటింగ్, మంచి ఆహార ఏర్పాట్లు, మెడికల్ షాప్, బ్యాంక్ ఏటీఎం తో కూడిన ప్రపంచ స్థాయి ప్రయాణీకుల లాంజ్‌లను ఏర్పాటు చేయాలని వారు కోరారు. కొత్త విమానాశ్రయాల అభివృద్ధి కడప,కర్నూలు విమానాశ్రయ నమూనాల మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం కుప్పం, దగదర్తి (నెల్లూరు),శ్రీకాకుళం, తాడేపల్లి గూడెం, నాగార్జున సాగర్, తుని అన్నవరం,ఒంగోలు అనే 7నోఫ్రిల్స్ విమానా శ్రయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అసోసియేషన్ సూచించింది.

## *ఎంఎస్‌ఎంఈ రుణ ప్రోత్సాహిక కార్యక్రమం-2026*

*విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పార్వతీపురం జిల్లాల పరిధిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల నుండి పాల్గొన్న కస్టమర్లకు మొత్తం రూ.94.22 కోట్లు విలువైన ఎంఎస్‌ఎంఈ రుణ మంజూరు పత్రాలను కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్న, సూక్ష్మ మరియు మధ్య తరగతి పరిశ్రమలకు అభివృద్ధి దిశగా మరింత ముందడుగు పడేలా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలకమైన పాత్ర పోషించింది.*

## రెవెన్యూ అధికారులు పూర్తి దృష్టిసారించాలి

నోటీసులు పంపించడం, పాక్షికంగా చెల్లింపులు చేసిన దరఖాస్తుదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చెల్లింపులు క్లియర్ కాని దరఖాస్తుదారుల కోసం ప్రత్యేక బృందాల ద్వారా క్రమబద్ధీకరణపై అవగాహన కలిగించాలన్నారు. జీవో 388 పరిధిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించని యెడల వారిని జీవో 388 పరిధి నుంచి తొలగించి, వారిని జీవో 30 కింద కొత్తగా దరఖాస్తు చేసుకోమని సూచించాలని స్పష్టం చేశారు. గాజువాక ప్రాంతంలో జీవో 45 కింద ఆమోదం పొందిన దాదాపు 1,000 పట్టాలను సిద్ధం చేసి, ఈ నెల 18వ తేదీ నాటికి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జీవో 296, 388 కింద ఉన్న కన్వేయన్స్ డీడ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, సుమారు 2,000 కన్వేయన్స్ డీడ్లను మార్చి నెలాఖరు కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియలో ఉన్న పెండింగ్ పనులను ఈ నెల చివరి నాటికి ప్రాథమికంగా ముగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జీవో 84, 27 ప్రకారం యు ఎల్ సి భూములపై అధికారులతో సమీక్షించారు అదేవిధంగా 22తి డీనోటిఫికేషన్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్స్ పై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

**- కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో సీపీ శంఖబ్రత బాగ్చి సదస్సు**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (విసీఎస్సీ) కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం యాంటీ నార్కోటిక్స్ అవగాహన సదస్సును నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర పోలీస్ కమిషనర్, విసిఎస్సి ఛైర్మన్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికర ప్రభావాలు, తోటివారి ఒత్తిడి కారణంగా యువత ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ఇందుకోసం 1972 హెల్ప్‌లైన్ను వినియోగించుకోవాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో ఈగల్స్ టీమ్ కీలక పాత్రను కూడా ఆయన వివరించారు. విసిఎస్సి యాంటీ నార్కోటిక్స్ ఫోరం జాయింట్ సెక్రటరీ పవన్ కార్తీక్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. వీసీఎస్సి సెక్రటేరియట్ బృంద సభ్యులు సీమా సిక్రి, నవీన్ జె ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సదస్సు నిర్వహణకు సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణకు విసిఎస్సి కృతజ్ఞతలు తెలిపింది.

## విశాఖ విద్యార్థినులకు అమెరికా నుంచి రూ.1.56 కోట్ల స్కాలర్‌షిప్

**(విశాఖపట్నం, ప్రభాతవార్త)**




అమెరికాలోని ప్రతిష్ఠాత్మక మిల్వాకీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎంఎస్‌ఓఈ)లో విశాఖకు చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థినులు సింధు గట్టా, నవ్య రాగ శ్రీ ములకలు నాలుగేళ్ల అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు ఎంపికయ్యారు. వీరి స్కాలర్‌షిప్ మొత్తం రూ.1.56 కోట్ల విలువైనదిగా ఉంది. ఈ విజయానికి ప్రధాన కారణంగా ఇన్‌విక్టా కెరీర్ కన్సల్టెన్సీలో గత రెండు సంవత్సరాలుగా వీరు పొందిన ప్రత్యేక శిక్షణను పేర్కొన్నారు. సంస్థ ఎండీ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి మాట్లాడుతూ, విద్యార్థులు ఏపీ, ఐఈఎల్టిఎస్ , యూనివర్సిటీ అప్లికేషన్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ వంటి అంశాల్లో శిక్షణ పొందడం, సాంకేతిక ప్రాజెక్టులు, సామాజిక, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ చేయడం వల్లే ఈ అవకాశాలు దక్కినట్లు చెప్పారు. జొన్నలగడ్డ వివేకానంద మూర్తి వివరించినట్లు, కేవలం మార్కులు మాత్రమే కాకుండా, విద్యార్థుల లీడర్‌షిప్, సృజనాత్మకత, వ్యక్తిత్వంను అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ముఖ్యంగా పరిగణిస్తాయని తెలిపారు. ఇన్‌విక్టా ద్వారా మాత్రమే కాకుండా, మరిన్ని 20 మంది విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈలోపల హార్వర్డ్, మిచిగాన్ యూనివర్సిటీ (ఆన్ ఆర్బర్), యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఎండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో అభ్యసించనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఘన విజయంపై సంతృప్తి వ్యక్తం చేశారు మరియు సరైన మార్గనిర్దేశం అందించిన ఇన్‌విక్టా కెరీర్ కన్సల్టెన్సీకి కృతజ్ఞతలు తెలిపారు. జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో చదువుకునేలా సంస్థ శిక్షణను కొనసాగిస్తుందని తెలిపారు.

## విశాఖ ట్రాఫిక్‌కు బ్రేక్ ఎక్కి?

**- ట్రాఫిక్ కంట్రోల్ కంటే చలానాలకే ప్రాధాన్యం..!**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖ నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు తోడు వాహనదారుల నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలతో నగరం రోడ్డు ప్రమాదాల ముప్పులో చిక్కుకుంటోంది. ఎక్కడ చూసినా అస్తవ్యస్త ట్రాఫిక్, ప్రమాదాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సిగ్నల్ పడినా ఆగకుండా దూసుకెళ్లే వాహనదారులు, రాష్ డ్రైవింగ్, జిగ్జాగ్ డ్రైవింగ్ చేసే యువకులు, మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రంక్ అండ్ డ్రైవర్లు, సెల్‌ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు, హెల్మెట్, సీట్‌బెల్ట్ లేకుండా ప్రయాణించే రూల్ బ్రేకర్లు.. ఇలా అనేక కారణాలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆటో డ్రైవర్ల అతి.. ప్రయాణికుల ప్రాణాలపై ఆట నగరంలో ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తుండటం మరో పెద్ద సమస్యగా మారింది. ఇది చిన్నపాటి ప్రమాదాన్ని కూడా పెనుముప్పుగా మారుస్తోంది. పాఠశాలల సమీపాలు, ప్రధాన జంక్షన్ల వద్ద ఈ పరిస్థితి మరింత తీవ్రంగా కనిపిస్తోంది. ట్రాఫిక్ కంట్రోల్ కంటే చలానాలకే ప్రాధాన్యం? ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషించాల్సి న కొందరు పోలీసులు విధులను పక్కనపెట్టి చలానాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ ఫోటోలు తీయడమే పనిగా పెట్టుకుని, ట్రాఫిక్ నియంత్రణను విస్మరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి ఆదాయం ఎంత వస్తుందో తెలియదు గానీ, ట్రాఫిక్ సమస్యలు మాత్రం రోజురోజుకీ పెరుగుతున్నాయనీ విమర్శలు వినిపిస్తున్నాయి.. సీపీ కృషి.. కానీ ఫలితం ఎక్కి? నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి విశాఖను ప్రమాదరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు పలు ప్రణాళికలు రూపొందిస్తూ నిరంతరం కృషి చేస్తున్నారు. అయినప్పటికీ, కొందరు వాహనదారులు, అలాగే కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆ ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజల ఆకాంక్ష.. ప్రస్తుతం విశాఖలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలు, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని రూల్స్ బ్రేకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించేలా పోలీసు యంత్రాంగం మరింత చురుకుగా వ్యవహరించాలని ఆశిస్తున్నారు.

## తూర్పు జోన్ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ

**- జోనల్ స్థాయి సమీక్షలో వెల్లడించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ చేపట్టడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుతో కలసి ఈస్ట్ జోన్ అభివృద్ధి, పలు సమస్యలపై ఈస్ట్ జోన్ కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, పి.నల్లనయ్య, డివి రమణమూర్తి, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, ఇతర జీవీఎంసీ ఈస్ట్ జోన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముందుగా తూర్పు నియోజకవర్గంలో ఉన్న వార్డులలోని కార్పొరేటర్లు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈస్ట్ జోనకు సంబంధించి ఆయా జోనులు వారీగా కార్పొరేటర్లు వార్డులలో భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు చాలాచోట్ల వేయవలసి ఉందని, తాగునీటి సమస్య అధికంగా ఉందని, కాలువలు క్రాసింగ్ లైన్ల వద్ద తాగునీటి పైప్ లైన్ లు కలుషితం కాకుండా సరిదిద్దాలని, కొండవాలు ప్రాంతాలలో విద్యుత్తు స్తంభాలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని, ఉన్న వీధిలైట్లను పూర్తిస్థాయిలో వెలిగేలా చర్యలు చేపట్టాలని, శ్మశాన వాటికలు, దోబీఖానాలు, పార్కులు, రోడ్ల విస్తరణ, రోడ్లు, కాలువలు మరమ్మత్తులు, రక్షణ గోడలు, కల్వర్టులు నిర్మించాలని, పారిశుద్ధ్య కార్మికులు, చెత్త తరలించే వాహనాలు కొరత ఉన్నందున కార్మికులు, వాహనాల సంఖ్య పెంచాలని, ప్రధాన కాలువలలోని పూడికలు తొలగించాలని, కొండవాలు ప్రాంతాలలో మెట్ల కు మరమ్మతులు చేపట్టడంతోపాటు, 24..7 పైప్ లైన్లు వేయాలని, కమ్యూనిటీ హాల్స్, కల్యాణ మండపాలు, పలు వార్డులలో నిర్మించాలని, పలు జంక్షన్లను అభివృద్ధిపరిచి సుందరీకరణ పనులు చేపట్టాలని, పలుచోట్ల మున్సిపల్ స్థలాలను ఆక్రమణకు గురికాకుండా రక్షణ గోడ ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకువచ్చి వాటిని పార్కులుగా అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన చోట్ల కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి జీవీఎంసీ ఆదాయం పెంపుకు కృషి చేయాలన్నారు. కొండవాలు ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ లైన్లు ఏర్పాటు చేయాలని, హనుమంతువాక జంక్షన్ హనుమాన్ పార్కు నిర్వహణ పనులు చేపట్టాలని, బి పి ఎస్ పథకం పై ప్రజలకు అవగాహన కల్పించి భవనాలను క్రమబద్ధీకరించి జీవీఎంసీ ఆదాయం పెంపుకు కృషి చేయాలని కార్పొరేటర్లు కోరుకొండ వెంకటరత్న స్వాతి, మద్దిల రామలక్ష్మి, అక్రమాని రోహిణి, కెల్లా సునీత, అప్పారి శ్రీవిద్య, మొల్లి లక్ష్మి, గేదెల లావణ్య, గొలగాని మంగవేణి, నెక్కల్ల లక్ష్మి, పీతల మూర్తి యాదవ్, గుడ్ల విజయసాయి, పల్లా అప్పలకొండ తదితరులు వారి వార్డుల సమస్యలను ఈస్ట్ జోన్ సమీక్షలో శాసనసభ్యునకు, కమిషనర్ కు తెలిపి వినతి పత్రాలను అందించారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ జోనల్ స్థాయి సమీక్షలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ వార్డులను అభివృద్ధి పరచుకోవచ్చని, ఇటువంటి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన మేయరుకు, కమిషనర్ కు అభినందనలు తెలిపారు. తూర్పు జోన్ లోని వార్డుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి సహకరించాలని, ఈస్ట్ జోన్ లోని కార్పొరేటర్లు తెలిపిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని నిర్మాణంలో ఉన్న పనులు త్వరతగతిన పూర్తి చేయడంతో పాటు, టెండర్ దశలో ఉన్న పనులను కూడా నిర్ణీత సమయానికే ప్రారంభం అయ్యే విధంగా చూడాలని, యూజీడి, తాగునీటి, వీధి దీపాలు, రోడ్లు, కాలువలు, రక్షణ గోడలు మొదలైన పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులతో పరిపాలన సౌలభ్యం కొరకు పది జోన్లుగా విస్తరించి జనవరి ఒకటి నుండి ఆయా జోన్లలో కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే జోన్ల అభివృద్ధిపై ప్రత్యేకమైన కార్యచరణ చేపట్టేందుకు ఒక నూతన కార్యచరణ చేపట్టడం జరిగిందన్నారు. సభ్యులు తెలిపిన ప్రతి విషయాన్ని పరిగణలోనికి తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రస్తుతం చేపడుతున్న పనులను సంబంధిత కాంట్రాక్టర్లు నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా చూడాలని ఆయా అధికారులను ఆదేశించారు. వార్డులలో తాగునీటి సమస్య, పారిశుధ్యం, విద్యుత్తు, రోడ్లు, కాలువలు మొదలైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. అనంతరం రెవిన్యూ, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్, యుసిడి, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ తదితర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు అందించవలసిన మౌలిక సదుపాయాలపై, పలు సమస్యల పరిష్కారంపై అన్ని వార్డులలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు, జోనల్ కమీషనర్ కు కమీషనర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు, కార్య నిర్వాహక ఇంజనీర్లు, ఏసీపీలు, జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "శిఖర్ సే సాగర్ తక్" స్వచ్ఛత అవగాహన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

**- కార్యక్రమాల్లో స్వచ్ఛత రన్‌లు, స్వచ్ఛత వాక్ లను ప్రారంభించిన విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (శీశీశీవీ) సంయుక్తంగా రెండు రోజులు కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు నిర్వహిస్తున్న ఖిశిఖర్ సే సాగర్ తక్‌ఖి స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయన సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, ఐఏఎస్ అధికారి పంకజ్ జైన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.పి సింగ్ లతో కలసి 5, 10 కిలోమీటర్ల స్వచ్ఛత రన్ ను, 3 కిలోమీటర్ల స్వచ్ఛత వాక్ లను బీచ్ రోడ్ లో జోడుగుల్ల పాలెం వద్ద, కైలాసగిరి రోప్ వే వద్ద జెండా ఊపి కలెక్టర్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఆర్కే బీచ్ లో నిర్వహించిన ఇసుకతో శిల్పాల (సైకత శిల్పాల) తయారీ, పెయింటింగ్ కాంపిటీషన్ లకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై వాటిని తిలకించి కాంపిటీషన్లో పాల్గొన్న వారిని అభినందించారు. అనంతరం ఆర్కే బీచ్ లో "శిఖర్ సే సాగర్ తక్" స్వచ్ఛత, అవగాహన కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పి.నల్లనయ్య,డివి రమణమూర్తి, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్ ఐఏఎస్ అధికారి పంకజ్ జైన్,ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.పి సింగ్, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కల్నల్ సంజయ్ మహారాజ్ లతో కలసి ప్రజలందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్వచ్ఛత వాక్, స్వచ్ఛత రన్, సైకిత శిల్పాల తయారీ, పెయింటింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను, పతకాలను అందించి ప్రశంసలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్లు, సహాయక వైద్యాధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ క్యాన్సర్ ఆస్పత్రికి హెచ్‌ఎస్‌ఎల్ చేయూత

**గాజువాక,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**



సామాజిక బాధ్యతలో భాగంగా హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ నగరంలోని లయన్స్ క్యాన్సర్ అండ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూ. 9.60 లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను అందజేసింది. ఆపరేషన్ థియేటర్ల ఆధునీకరణ కోసం ఈ విరాళం ఇచ్చినట్లు హెచ్‌ఎస్‌ఎల్ డైరెక్టర్ కమోడోర్ రాకేష్ ప్రసాద్ తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ప్రతినిధులు, హెచ్‌ఎస్‌ఎల్ అధికారులు పాల్గొన్నారు.

## బాలికల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని జుత్తాడ గవర్నమెంట్ హై స్కూల్‌లో బాలికల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చట్టపరమైన శిక్షలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, శక్తి యాప్ వినియోగం గురించి వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, సైబర్ మోసాల నుంచి రక్షణపై కూడా అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులను సూచించారు. కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది,విద్యార్థులు స్వాగతించారు.

## గొల్లల వీర్రాజు సాహిత్య సేవలు చిరస్మరణీయం

## భక్తి సూక్తి సుమాల్లు శతకం ఆవిష్కరణ

**గాజువాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



సాహిత్య, సాంఘిక రంగాలకు గొల్లల వీర్రాజు చేసిన సేవలు వెలకట్టలేనివని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం గాజువాకలో నిర్వహించిన వీర్రాజు సంస్మరణ సమావేశంలో ఆయన రచించిన భక్తి సూక్తి సుమాల్లు శతకాన్ని శాంతారామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళారత్న సుంకర చలపతిరావు మాట్లాడుతూ.. వీర్రాజు రాసిన పద్యాలు, కథలు, నవలలు ఎంతోమందిని ప్రభావితం చేశాయని గుర్తుచేసుకున్నారు. విశాఖ జిల్లా అగ్నికుల క్షత్రియ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సమాజ హితం కోరేలా ఆయన రచనలు ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ మాజీ మేయర్ పులుసు జనార్దన్, జి.ఎస్. బాలాజీ, రేకాడ సత్యనారాయణ, జి.ఎస్. మురళి, కరణం అప్పలరాజు, చిత్రకారుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో విద్యాంజలిపై అవగాహన సదస్సు

**పద్మనాభం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అములు చేసిన విద్యాంజలిపై మండలంలో రేవిడి వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎంఈఓలు పి రమణ, బాబూలాల్ ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతలు,పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే విద్యాంజలి పథకం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పాఠశాలలను అభివృద్ధి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం వి శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ సిబ్బందికి రాష్ట్ర కమీషనర్ ప్రశంసలు

**ఆనందపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**




ఆనందపురం మండలంలో పలు పంచాయితీల్లో నూరు శాతం ఇంటి పన్ను వసూళ్లు, ఐ వి ఆర్ ఎస్ పూర్తి చేసినందుకు ఆనందపురం మండల పంచాయితీ రాజ్ శాఖ సిబ్బంది రాష్ట్ర కమీషనర్ చే ప్రశంసలు పొందారు. డిప్యూటీ ఎంపీడీఓ బి. సత్యనారాయణ, మండలంలోని వివిధ పంచాయతిలకు చెందిన కార్యదర్శులు డి. రఘునాధ బాబు( ఆనందపురం), ఎం శ్రీను(బోని), ఎ. గాయత్రి, (కోలవానిపాలెం) దేవుడమ్మ,(భీమన్నదొర పాలెం), కుమారి షేక్ షమ్ము బేగం ( బంటుబిల్లి కల్లాలు), జి సత్య వెంకట కుమార్ ( కణమాం) లను రాష్ట్ర కమీషనర్ ఎం.కృష్ణ తేజ ప్రత్యేకంగా అభినందించి ప్రసంసా పత్రాలను అందజేశారు. సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించి పట్టుదలతో లక్ష్యాలను సాధించారని గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈకృష్ణ తేజ కోరారు.

## నవ్వులు పూయించిన "వినోదాల విందు"

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ, హైదరాబాద్ )ప్రతి నెల నిర్వహించే "వినోదాల విందు లో భాగంగా ఖిస్థానిక పౌరగ్రంధాలయం ద్వారకానగర్ లో శనివారం సాయంత్రం 6గం 30ని నుండి 8.30 ని వరకు కామెడీ షో నిర్వహించారు. ఇందులో ఎం వి సుబ్రహ్మణ్యం. జబర్దస్త్ ప్రకాష్. రాగన్ నాయుడు,సూర్య మద్రాపు, పుషమి, నక్షత్ర, బోను నరసింహారావు, సత్యనారాయణ, గిరిజ, కామెడీ స్కిట్స్ ప్రదర్శించారు. ముందుగా శ్రీ వాగ్దేవి నృత్యాలయం నాయుడు తోట గురువు సౌందర్య సురేష్ శిష్యులు ఆరాధ్య, శ్రీ యదిత, సుప్రియ, రుత్విక్, నేహ,లక్ష్మి కార్తీక్, భార్గ భాధ్య, మోనిక, యశస్వి లు శాస్త్రీయ నాట్య ప్రదర్శన చేసిన అనంతరం నాన్న అక్క ఏడుస్తూ ఉంది, ఫోన్ ఇచ్చి నందుకు మూసేసారు, అప్పుడే ఏడ్చాను, బస్సు క్లీనర్, పాట పాడితే కొట్టారు, వాచ్మాన్ కావలి, ఎలక్ట్రిసిటీ బిల్, పోలీస్ స్టేషన్, గృహ హింస, బస్సు లో సీట్ ఇవ్వను, అమ్మ భాధ పడుతోంది, మతి మరపు మరిన్ని స్కిట్స్ ప్రదర్శించి నవ్వులు పూయించారు. తరువాత అధితులు తిలక్ పట్నాయక్, ఆడిటర్ సన్ మూర్తి, సోషల్ మీడియా స్టేట్ డా. మాల్యాద్రి, సూర్యనారాయణ, రిటైర్డ్ ఏయు మాథ్స్, చైర్మన్ బి నాగరాజా రావు, బర్లీ రామానందం. రిటైర్డ్ . ఏ ఎస్ ఐ రామానందం చేతుల మీదుగా మెమెంటో, బహుమతులు అందజేశారు. నిర్వహణ ఎం వి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్,డాన్స్ గురువు సౌందర్య సురేష్ ని అధితులు ప్రసంశించి ఆత్మీయత పురస్కారం అందజేశారు.

## వ్యవసాయ యాంత్రీకరణపై రైతులకు అవగాహన కార్యక్రమం

**పద్మనాభం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



వ్యవసాయ యాంత్రీకరణ యాప్ పై శనివారం పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో ఎ ఒ చలం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి ముఖ్య అతిధిగా హజరైన భీమిలి డివిజన వ్యవసాయ శాఖ ఎ డి ఎ బి. విజయప్రసాదు మాట్లాడుతూ ప్రతి రైతు ఎ పి ఎ ఐ ఎం ఎస్ అనే యాప్ ను ఫోన్ లో డౌనులోడు చేసుకోవాలని అన్నారు. ఈ యాప్ ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు అద్దెకు పొందవచ్చునని ఆయన అన్నారు. వీటి ద్వారా రైతులకు అధిక ఖర్చు తగ్గుతుందని, సమయం ఆదా అవుతుందని, సకాలంలో పని జరుగుతుందని ఆయన వివరించారు. క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యవసాయ యంత్ర సేవలు రైతులు ఎప్పుడైనా, ఎక్కడైనా పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మజ్జి నందీష్ సుంకర నారాయణరావు, రవి, మొకర శ్రీను, పాల్గొన్నారు.



## ఒలంపియాడ్స్‌లో శ్రీ విశ్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ఆనందపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**




సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ సంస్థ గత ఏడాది నవంబర్‌లో నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్, ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం శనివారం ఘనంగా సత్కరించింది. పాఠశాలకు చెందిన 55 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించగా, 83 మంది విద్యార్థులు వివిధ దశలు దాటి ఆఖరి దశ పరీక్షకు చేరుకున్నారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం వారిని అభినందించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ బి.శేఖర్, ప్రిన్సిపాల్ కె.ఆదినారాయణ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీలకు గుడిలో విద్యార్థులు ఎంపిక

**ఆనందపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



ఆనందపురం మండలంలోని గుడిలోవ సరస్వతి విద్యా విహార్ విద్యార్థులు జిల్లా స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. మధురవాడలోని ది గ్లోబల్ స్కూల్ కాలేజీ గ్రౌండ్ లో ఇటీవల షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాల బాలికలు ఎంపిక పోటీలు జరిగాయి. అందులో పాల్గొన్న గుడిలోవ శ్రీ సరస్వతీ విద్యా విహార్ కు చెందిన ఉప్పులి సందీప్, కొమ్మూరి లోహిత్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారు ఈనెల 14, 15 తేదీలలలో పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ ఎం.వి.ఎల్ పార్వతి తెలియజేశారు.

## నిరుపేద సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు రూ.5 లక్షల సిఎం సహాయ నిధి

**గాజువాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన నిరుపేద సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పనగంటి మురళి సాయికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందింది. ఈ చెక్కును గాజువాక ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న సమయంలో మురళి సాయి అనారోగ్యానికి గురై ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, సీఎం స్పందించి సహాయాన్ని మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

**గాజువాక,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**



కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్యాంజనేయ పిలుపునిచ్చారు. ఈ మేరకు మల్కాపురం గ్రామ మండలిలోని పారిశ్రామిక ప్రాంతంలో గోడపత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని కోరారు. పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులు, తోపుడు బండ్లు, వీధి విక్రయదారులు సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, గుడాల రాంబాబు, శ్రీను, ఎన్‌వి త్రినాథ్, కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వంలో భావవ్యక్తీకరణ కీలక పాత్ర పోషిస్తుంది

**గాజువాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



నాయకత్వ లక్షణాలు అన్నిటిలోకి భావవ్యక్తీకరణ అత్యంత ప్రధానమైనదని, నాయకత్వ ప్రతిభ ఉపన్యాస శక్తిపై ఆధారపడి ఉంటుందని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక శ్రీహరిపురంలోని భాష్యం స్కూలు ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన వక్తృత్వ పోటీకి ఆమె ప్రధాన న్యాయ నిర్ణేతగా వ్యవహరించి, మాట్లాడుతూ భాష పై పట్టు, భావవ్యక్తీకరణలో స్పష్టత, హావభావాల ప్రకటన ఉపన్యాసంలో కీలకపాత్ర వహిస్తాయని అన్నారు. ప్రతి పాఠశాల భావవ్యక్తీకరణ పై, నాయకత్వ శిక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. సమావేశానికి భాష్యం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ వంశీరామ్ అధ్యక్షత వహించగా, ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ హరీష కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు. సమావేశంలో స్కూలు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ స్వాతి, ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా 50 మంది చిన్నారులు ఉపన్యాస పోటీలో పాల్గొని, తమ ప్రతిభను చూపారు.వీరిని అంతా అభినందించారు.

## ఆర్టీసీ బస్సులు పెంచాలి : సీపీఎంగాజువాక డిపో వద్ద ధర్నా

**గాజువాక, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**




ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచి ప్రజల ప్రయాణ కష్టాలను తీర్చాలని సీపీఎం డిమాండ్ చేసింది. మల్కాపురం గాజువాక డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో గాజువాక బస్ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీకి తగినంత బస్సులు లేక మహిళలు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. విశాఖ జిల్లాలో జనాభా ప్రాతిపదికన మరిన్ని బస్సులు కొనుగోలు చేసి వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బస్సులు సక్రమంగా నడపాలని, 24 గంటల సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన వేతనం ఇవ్వాలి: సీఐటీయూ

**గాజువాక,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**




జీవీఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. సీఐటీయూ మల్కాపురం కార్యాలయంలో శనివారం మల్కాపురం జోన్ అధ్యక్షుడు కె. రమణ అధ్యక్షతన జీవీఎంసీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జీవీఎంసీ విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షుడు పి. వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి ఉరుకూటి నూకరాజురాజు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవీఎంసీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణమూర్తి, జోన్ నాయకులు కె. పెంటరావు, పి. పైడిరాజు, బి. రాంబాబు, డి. రాము, బి. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నముషిడివాడ, ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన బాచు కె.ఎన్.వి.ఎస్. గుప్తా (37) గత నెల 2వ తేదీ ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాకపోవడంతో, మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటి నుంచి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. గల్లంతైన వ్యక్తి ఎత్తు సుమారు 5 అడుగులు, వర్ణం సాధారణంగా ఉండి, వెళ్లే సమయంలో బూడిద రంగు షర్టు, నల్ల ప్యాంటు ధరించినట్లు తెలిపారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తును హెడ్‌కానిస్టేబుల్ జి. అప్పారావుకు అప్పగించారు. సదరువ్యక్తి ఎక్కడైనా కనిపించినా లేదా సమాచారం తెలిసినా 99891 26938, 96767 97314 నంబర్లకు తెలియజేయాలని కోరారు.

# 26 చోరీల థ్రిల్లర్‌కు ఫుల్‌స్టాప్..!

- రాత్రి దొంగతనాల ఘరానా దొంగ అరెస్ట్
- 699 గ్రాముల బంగారం, 3 కేజీలు 805 గ్రాముల వెండి, బీఎండబ్ల్యూ కారు స్వాధీనం
- సిటీ చోరీల మిస్టరీ ఛేదించిన గాజువాక క్రైమ్ పోలీసులు

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**









విశాఖ నగర పరిధిలో రాత్రి వేళల్లో ఇంటి తాళాలు పగులగొట్టి వరుసగా చోరీలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఘరానా దొంగను గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాకినాడకు చెందిన అచ్చి మహేష్ రెడ్డి అలియాస్ సన్నీ (27) ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి భారీగా బంగారం, వెండి ఆభరణాలు, నగదు, ఖరీదైన బీఎండబ్ల్యూ కారు సహా నేరానికి ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నేరస్తుడి అరెస్టుకు సంబంధించిన వివరాలను శనివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలియజేశారు.. గాజువాకలో మొదలైన కేసు.. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, జోగావని పాలెం ప్రాంతానికి చెందిన కన్నా శివ రామకృష్ణ (41) అక్టోబర్ 14, 2025న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్టోబర్ 10న కుటుంబంతో కలిసి అరుణాచలం వెళ్లి, అక్టోబర్ 14న తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి, ఐరన్ భీరువా విరిచివేసి 17 తులాల బంగారం, 30 తులాల వెండి (విలువ రూ.4.31 లక్షలు) దోచుకెళ్లినట్టు గుర్తించారు. దీనిపై క్రైమ్ నం.460/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సిటీలో 26 కేసులు.. కోట్ల విలువైన సొత్తు ఇదే తరహాలో గాజువాక, అరిలోవ, మల్కాపురం, పెందుర్తి, దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిల్లో గత కొద్ది నెలలుగా వరుసగా చోరీలు జరిగాయి. మొత్తం 26 చోరీ కేసుల్లో 1084.94 గ్రాముల బంగారం,6333.5 గ్రాముల వెండి,రూ.40,500 నగదు దోపిడీకి గురయ్యాయి. మొత్తం చోరి సొత్తు విలువ రూ.24.66 లక్షలు. స్పెషల్ టీమ్స్ ఏర్పాటు నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి , డీసీపీ క్రైమ్స్ కే. లతామాధురి ఆదేశాల మేరకు, ఏసీపీ ద్వారకా ఎ. నరసింహ మూర్తి పర్యవేక్షణలో క్రైమ్ ఇన్స్పెక్టర్ కల్లూరి శ్రీనివాసరావు నేతృత్వంలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి శనివారం గాజువాక ఆర్చ్ రోడ్ వద్ద నేరస్తుడు అచ్చి మహేష్ రెడ్డి అలియాస్ సన్నీ ను అరెస్ట్ చేశారు. రికవరీ వివరాలు నిందితుడి నుంచి పోలీసులు రూ.15.63 లక్షలు విలువజేసే 699 గ్రాముల బంగారు ఆభరణాలు,3 కేజీలు 805 గ్రాముల వెండి ఆభరణాలు, బీఎండబ్ల్యూ కారు, స్కూటీ, హెల్మెట్, ఐరన్ రాడ్, సుత్తి, స్క్రూడ్రైవర్, కట్టింగ్ ప్లేయర్, డ్రిల్లింగ్ బిట్స్, టోపీ, ఫేస్ మాస్క్ తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి నేర చరిత్ర అచ్చి మహేష్ రెడ్డి పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం చేస్తున్నాడు. విలాసవంతమైన జీవితం కోసం చిన్నతనం నుంచే దొంగతనాలను వృత్తిగా మార్చుకున్నాడు. 15 ఏళ్ల వయసులోనే విశాఖ పీఎం పాలెం పరిధిలో 4 చోరీల కేసుల్లో పట్టుబడి జువెనైల్ హోంకు వెళ్లాడు. అనంతరం కాకినాడ, రాజమండ్రి, రామచంద్రాపురం తదితర ప్రాంతాల్లో 60కి పైగా ఇంటి దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. రాజమండ్రి సెంట్రల్ జైలులో 14 నెలల శిక్ష కూడా అనుభవించాడు. ప్రజలకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సూచనలు ప్రజలు ఇళ్లకు బలమైన తాళాలు, స్మార్ట్ లాక్స్ వాడాలని, బంగారం-నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సీపీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఊరికి వెళ్లే సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేస్తే గస్తీ పెంచుతామని తెలిపారు. ఎల్హెచ్ఎంఎస్ యాప్, సీసీ కెమెరాల వినియోగంతో చోరీలను నివారించవచ్చని పేర్కొన్నారు.

## ఆన్ లైన్లో వ్యవసాయ యంత్రపరికరాల సేవలు

**ఆనందపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



రైతులు తమకు కావలసిన వ్యవసాయ యంత్రాలను, వాటి పరికరాలను ఆన్ లైన్ ద్వారా అద్దెకు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి సంధ్య రత్న ప్రభ చెప్పారు. ఆనందపురం మండలంలోని వేములవలస రైతు సేవా కేంద్రంలో శనివారం కస్టమ్స్ హైరింగ్ సెంటర్, డ్రోన్ సర్వీస్ ప్రొవైడర్, ఊబరైజేషన్ ఆఫ్ ఫామ్ మిషనరీ గూర్చి అభ్యుదయ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యవసాయ యంత్ర పరికరాలను ఆన్ లైన్లో బుక్ చేసుకొని కస్టమ్స్ హైరింగ్ సెంటర్ ల ద్వారా ఎప్పుడైనా ఎక్కడ నుంచైనా ప్రతి రైతు పొందవచ్చని తెలిపారు. అదే విధంగా ఒకే యాప్ లో చాలా సేవలు అందుబాటులో ఉంచారని దీనివలన రైతులకు సమయం, కూలీల ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. రైతులకు కావలసిన యంత్ర పరికరాలైన ట్రాక్టర్లు, రోటోవేటర్లు, వరి కోత యంత్రాలు, నూర్పుడి యంత్రాలు, స్ప్రేయర్లు మొదలగు పరికరాలు ఈ యాప్ ద్వారా రైతులు అద్దెకు పొందవచ్చని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలన్నారు. ప్రతి రైతు తమ మొబైల్ ఫోన్ లో ఏ పి ఎఐ ఎం ఎస్ యాప్ ను తప్పకుండా డౌన్ లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరారు.

## తుంగలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గాజువాక,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డు పరిధిలోని కాపు తుంగలం గ్రామంలో స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. పసగడుగుల కొండలరావు ఇంటి నుంచి సాలాపు వెంకట్రావు అక్కిరెడ్డి దేవుడు ఇంటి వరకు నూతనంగా నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్డు,సీసీ కాలువ పనులకు శనివారం ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. వార్డులోని ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్య తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు విరోతు వరహాలు, విరోతు భవాని శంకర్, విరోతు అప్పారావు, జనపరెడ్డి అప్పారావు, విరోతు శ్రీనివాసరావు, సాలాపు పరమేశ్వరావు, మజ్జి రాజు,స్థానిక యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చర్మకారులకు గౌరవం.. సంత్ రవిదాస్‌కు నివాళి

**గాజువాక,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త**



భగవాన్ సంత్ రవిదాస్ 649వ జయంతి సందర్భంగా శనివారం గాజువాకలో చర్మకారులను బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని, చర్మకారులు అప్పారావు, కొండలరావులను శాలువాలతో సన్మానించారు. సనాతన ధర్మాన్ని చాటిన రవిదాస్ ఆదర్శనీయులని, ప్రధాని మోదీ పిలుపు మేరకు వారం రోజుల పాటు చర్మకారుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గూటూరు శంకరరావు, ఒమ్మి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజుకు జీవిత సాఫల్య పురస్కారం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ సదరన్ చాప్టర్ 45వ వార్షిక సమావేశం ఈ నెల 6నుండి 8వ తేదీ వరకూ జరుగుతోంది ముఖ్యంగా భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలలో నెఫ్రాలజీ రంగానికి ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ టి. రవిరాజు అంకితభావంతో చేస్తున్న సేవలు, జీవితకాల నిబద్ధతకు గుర్తింపుగా ఇండియన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ - సదరన్ చాప్టర్ జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేసి గౌరవించింది. విద్య, నాయకత్వం, క్లినికల్ ఎక్సలెన్స్ మరియు బోధన మరియు మార్గదర్శకత్వం పట్ల అచంచలమైన అంకితభావం తరతరాలుగా నెఫ్రాలజిస్టులకు స్ఫూర్తినిచ్చాయి. దేశంలో మూత్రపిండ సంరక్షణ మరియు విద్యను గణనీయంగా బలోపేతం చేశాయి. ఈ నెల 6వ తేదీన హుబ్బళ్లిలోని హోటల్ డెన్నిసన్స్ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ రవిరాజుకు జీవిత సాఫల్య పురస్కారగా అవార్డు ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు హెచ్ఆర్, డాక్టర్ ఆర్. బాలసుబ్రమణియం, మణిపాల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సుందర్ షెన్ బల్లక్, ధన్‌బాద్ ఎస్‌డిఎం యూనివర్సిటీ విసి డాక్టర్ నిరంజన్ కుమార్ లు డాక్టర్ రవిరాజు కు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్ఎస్‌సి చైర్మన్ డాక్టర్ కెసి గురుదేవ్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ భూషణ్ రాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్ మోగర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ నాగరాజ్ నాయక్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## దాతల సాయంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

**ఆనందపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



విద్యాదాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే విద్యాంజలి 2.0 లక్ష్యమని ఎంఈవో గంగరాజు, జోగేంద్రనాథ్ లు చెప్పారు. ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా ఆధ్వర్యంలో విద్యాంజలి 2.0 పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాంజలిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాల పోర్టల్ లో ఆయా పాఠశాలల అవసరాలను పొందుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు కనకేశ్వర రావు, అప్పాజీ, గొట్టిపల్లి ప్రధానోపాధ్యాయులు కనకేశ్వరరావు, సి ఆర్ ఎం టి జి.శివాజీ, క్లస్టర్, హైస్కూల్ వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ ఎం ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## విదేశీ విద్యకు వేదిక విశాఖ

- గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026కు విశేష స్పందన

**విశాఖపట్నం. ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ విశాఖ నగరంలో నిర్వహించిన "వైజాగ్ బిగ్గెస్ట్ గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026 షార్ట్ ఫిలిం కాంపిటేషన్" దిగ్విజయంగా నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ విద్యా సంస్థ బ్లూ రిబ్బన్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన సుమారు 30 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పైడా కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఇలాంటి ఎడ్యుకేషన్ ఫెయిర్లు మార్గదర్శిగా నిలుస్తాయని ప్రశంసించారు. భవిష్యత్తులో విద్యార్థుల కోసం మరిన్ని ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ డైరెక్టర్ పి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ తన 18 ఏళ్ల వృత్తి జీవితంలో విశాఖ విద్యార్థుల నుండి వచ్చినంతటి అద్భుతమైన స్పందన ఎక్కడా చూడలేదని హర్షం వ్యక్తం చేశారు. "మన దేశంలోని ముంబై వంటి నగరాల్లో చదువుకోవడం కంటే యూరోప్ దేశాల్లో విద్య అత్యంత చవకగా లభిస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చేందుకు మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థల నుండి ట్రైనర్లను రప్పించాము. అలాగే, కపిల్ గ్రూప్‌కు చెందిన టాస్క్ అకాడమీ ద్వారా నైపుణ్య శిక్షణ కోసం ప్రత్యేక ఒప్పందం చేసుకున్నాము" అని ఆయన వివరించారు.అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, యూరోప్,న్యూజిలాండ్, సౌత్‌కొరియా వంటి దేశాల్లోని 25కు పైగా అగ్రశ్రేణి విశ్వవిద్యా లయాలతో తమకు ఒప్పందాలు ఉందని తెలిపారు. విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా 85 వరకు స్కాలర్‌షిప్‌లు ఇప్పిస్తున్నామని. విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు తొలగించేందుకు 100 లోన్ అసిస్టెన్స్ కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విదేశీ ప్రయాణానికి ముందే విద్యార్థులను సిద్ధం చేసేందుకు 'జంప్ స్టార్ట్ క్యాంపస్ట్ ప్రోగ్రామ్ అందుబాటులో ఉందని, మరిన్ని వివరాలకు తమ వెబ్సైటును సంప్రదించాలని కోరారు. శనివారం జరిగిన ఎడ్యుకేషన్ ఫెయిర్ లో 800 1000 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో అలయన్స్ ఇన్‌స్టిట్యూట్ డీన్ కొల్లా సతీష్ కుమార్,మనోజ్ కుమార్, శ్రవణ్, టీం బ్లూ రిబ్బన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి డిజిటల్ మీడియా పార్ట్నర్‌గా ఐడ్రీం ఛానల్ వ్యవహరించారు.

## గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న కర్రి సాయికృష్ణ

**విశాఖపట్నం. ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక గ్రామంలో వేంచేసియున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆదిదంపతులైన గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ, గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అలాగే దేవస్థానం శాశ్వత నిధి కోసం విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సాయికృష్ణను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, పెంటకోట ఆదినారాయణ, ఆడారి అప్పల నాయుడు, దాడి ముసిలి నాయుడు, పెంటకోట శ్రీరామమూర్తి, ఆడారి శ్రీకాంత్, ఆడారి సూర్యచంద్రరావు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పెందుర్తిలో కార్డన్ అండ్ సెర్చ్ 12 వాహనాలు సీజ్..

- రౌడీషీటర్ల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, జోన్-2 డీసీపీ మేరీ ప్రసాంతి మార్గదర్శనంలో, వెస్ట్ సబ్‌డివిజన్ ఏసీపీ పృథ్వీ రాజు పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ నేతృత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ పి. లక్ష్మి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కాశీ ప్రసాద్ మరియు సిబ్బంది కలిసి నల్ల క్వారీ - జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా సరైన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేని 12 వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అలాగే, అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇద్దరు రౌడీషీటర్ల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను అరికట్టడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు.

## మెడికవర్‌లో ఏడాదిన్నర బాలునికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతం

**ఆరిలోవ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న మెడికవర్ హాస్పిటల్స్ లో ఏడాదిన్నర బాలుడికి హాప్లోఐడెంటికల్ బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ డాక్టర్ డి. ఎస్.కె. సాహిత్య నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. ఏపీలో తొలిసారి హాప్లోఐడెంటికల్ ట్రాన్స్ ప్లాంట్ విశిష్ట వైద్య విజయం, ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టమని మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు విలేకరులకు తెలిపారు. డాక్టర్ డీఎస్కే సాహిత్య మాట్లాడుతూ.. తీవ్ర ప్లేట్లెట్ లోపం, చర్మంపై ఎగ్జిమా, తీవ్రమైన రక్త శ్రావణము తరచూ ప్రాణాంతకమైన ఇన్ఫెక్షన్ లో వ్యాధితో బాధపడుతూ క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉన్న బాలుడికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ జరిపడంతో ఆ బాలుడు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడినట్లు తెలిపారు. ప్రస్తుతం బాలుడు వద్ద స్టెమ్ సెల్స్ బాగా పనిచేస్తూ ప్లేట్ లెట్స్ స్థాయిలు సాధారణ స్థితికి చేరుకున్నాయన్నారు. మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగధిపతి డాక్టర్ రమావత్ దేవ్ మాట్లాడుతూ అత్యుత్తమ ఆంకాలజీ, ట్రాన్స్ ప్లాంట్ సేవలను అందించాలనే మా లక్ష్యానికి ఇది ప్రతీకన్నారు.

## గంజాయి మూలాలపై దృష్టి పెట్టండి... ఎంపీపీ రాజాన శేషు

ఎలమంచిలి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాజాన శేషు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజా అన్న శేషు మాట్లాడుతూ మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలోనే ఎన్నో మార్పులు తీసుకొచ్చారని ఎన్నో ఏళ్లుగా పదోన్నతులు లేని వారికి కూడా పదోన్నతులు కల్పించాలని గ్రామాలలో రోడ్లు మంచినీటికి ప్రాధాన్య తీస్తున్నారని, మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు కూడా వేయడానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. ముఖ్యంగా మండలంలోని ఎక్సైజ్ అధికారులు పోలీస్ సిబ్బంది గంజాయి విక్రయించే వారిపై దృష్టి పెట్టి వారిని అదుపులోకి తీసుకోవాలని అన్నారు గంజాయి సేవిస్తూ ఉన్న వారిని తీసుకువచ్చి కేసులు పెట్టడం కాదని విక్రయించే వారిపై ఎన్ని కేసులు నమోదు చేశారని, ఎంతమందిని అదుపులోకి తీసుకున్నారని ప్రశ్నించారు తరువాయి సమావేశంలో పూర్తిస్థాయిలో వివరాలతో సమావేశానికి రావాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభివృద్ధి పనులను సర్పంచులకు ఎంపీటీసీలకు వివరించారు. సర్పంచులకు పదవీకాలం త్వరలోనే ముయ్యినందున సర్పంచులు అందరికీ అధికారులకు ముఖ్యంగా ఐదు సంవత్సరాలు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అమ్మాజీ, సర్పంచులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, మండలం లో గల సర్పంచులు ఎంపీటీసీ లు, ఎంపీడీవో కొండలరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయంలో సిబ్బంది లేరు..

### కనీసం వారంలో మూడు రోజులకైనా సిబ్బందినివ్వండి..సర్పంచ్ సన్యాసినాయుడు

ఎలమంచిలి ,ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పోతిరెడ్డి పాలెం గ్రామ సర్పంచ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు సచివాలయంలో ఉద్యోగులు లేరని దీనివల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఎన్ని నెలలుగా అధికారులు దృష్టికి తీసుకెళ్లన సరి అయిన స్పందన లేదని అన్నారు. దీంతో ఎంపీపీ రాజాన శేషు సిబ్బందిని నియమించడం అనేది ఒక ప్రక్రియ ద్వారా జరుగుతుందని వారు పై అధికారులు దృష్టికి తీసుకెళ్లారని అప్పుడే సిబ్బంది నియమిస్తామని తెలుపుగా అప్పటివరకు గ్రామస్తులు ఏ పని అవ్వకుండా ఖాళీగా ఉంటారా అంటూ సన్యాసినాయుడు స్పందించారు. దీనిపై సన్యాసినాయుడు కనీసం వారంలో మూడు రోజుల కైనా సిబ్బందినివ్వాలంటూ కోరారు.

## నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న లారెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

అనకాపల్లి, పిబ్రవరి7, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని లారెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి-వి రవికుమార్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారురి ఆయనకు అమ్మవారి చిత్రపటం ప్రసాదం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీన్సు గొల్ల బాబ్జిరి ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్‌రి ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్‌రిదాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్‌రి మారిశెట్టి శంకర్రావురికాండ్రేగుల రాజారావు రిమజ్జి జానకి శ్రీనివాసరావురి కొడుకుల శ్రీకాంత్‌రివడ్డాది మంగరికోనేటి సూర్యలక్ష్మిరి యర్రవరపు సంతోష్ కుమారి భక్తులు పాల్గొన్నారు.

## గొబ్బురులో ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ

కశింకోట ఫిబ్రవరి 7, ప్రభాతవార్త;



సేంద్రియ వ్యవసాయంతో పంటలు పండించాలని మండల జనసేన నాయకులు మళ్ల బాబు అన్నారు, ప్రకృతి వ్యవసాయం పై గొబ్బురు గ్రామం లో ర్యాలీ అవగాహన సదస్సు శనివారం జరిగింది, అయన మాట్లాడుతూ రైతు తక్కువ పెట్టబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చు అన్నారు, ప్రకృతి వ్యవసాయ గ్రామ ఇన్ చార్జ్ తులిసి, బత్తిన రమణ కూటమి నాయకులు మళ్ల సూర్య రావు, పప్పల అప్పారావు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలలను ప్రోత్సహిస్తే అద్భుతమైన ప్రతిభ వెలుగులోకి వస్తుంది

### జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు

అనకాపల్లి, పిబ్రవరి7, (ప్రభాతవార్త)




దివ్యాంగ బాలబాలికలను సరైన విధంగా ప్రోత్సహిస్తే వారు తమ లోని అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తారని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి సమగ్రశిక్షా అదనపు పథక సమన్వయకర్త, సమగ్ర శిక్ష రీ గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు.స్థానిక ఎస్.ఆర్. శంకరన్ సమావేశపు మందిరం, గుండాల జంక్షన్, అనకాపల్లిలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష- సహిత విద్య విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగ బాలబాలికలకు జిల్లాస్థాయి ఆర్ట్, కల్చరల్ పోటీలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, దివ్యాంగులైనా వారిలో ప్రత్యేకమైన సామర్థ్యాలు, ఆసక్తులు ఉంటాయని, వాటిని గుర్తించి సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అన్ని రంగాల్లో ప్రతిభ చూపగలరని అన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో విజయం సాధించిన దివ్యాంగ బాలబాలికలు పారా స్పోర్ట్స్, స్పెషల్ ఒలింపిక్స్ భారత్ పోటీల్లో మెడల్స్ సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన తల్లిదండ్రులు, ప్రత్యేక ఉపాధ్యాయులు మరియు రిసోర్స్ ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వివిధ మండలాల నుండి వచ్చిన దివ్యాంగ బాలబాలికలకు డ్రాయింగ్, డాన్స్, క్రాఫ్ట్, సింగింగ్, స్కిట్స్, ఫాన్సీ డ్రెస్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త బి. రామకృష్ణం నాయుడు, మండల విద్యాశాఖాధికారి శ్రీ కోటేశ్వరరావు, వివిధ మండలాల నుండి వచ్చిన దివ్యాంగ బాలబాలికలు, వారి తల్లిదండ్రులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, రిసోర్స్ ఉపాధ్యాయులు కలిపి మొత్తం 427 మంది పాల్గొన్నారు. దివ్యాంగ బాలబాలికల ప్రతిభా ప్రదర్శనలు చూసిన ప్రేక్షకులు ఆనందం, ఆశ్చర్యం వ్యక్తం చేయగా, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి హర్షం వ్యక్తం చేశారు.

## 1.36 కోట్లతో వివిధ అభివృద్ధికి పనులకు నేడు ఎమ్మెల్యే కొణతాల శంఖుస్థాపన

అనకాపల్లి, ఫిబ్రవరి7,ప్రభాతవార్త

మాజీ మంత్రివర్యులు, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారథ్యంలో అనకాపల్లి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహిస్తున్నారు. 1.36 కోట్లతో మండలంలోని వివిధ గ్రామాలలో ఈకార్యక్రమాలు జరుగుతాయి. కుంచంగి గ్రామంలో రూ.27 లక్షలతోను, రొంగలవానిపాలెం గ్రామంలో 32 లక్షలతో పనులు చేపట్టుట. కూండ్రం గ్రామంలో రూ.77 లక్షలతో వివిధ పనులకు శంఖుస్థాపనలు జరుగుతాయి. సుమారు రూ.1 కోట్ల 36 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగును, ఈ కార్యక్రమాలలో, మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, కూటమి పెద్దలు పాల్గొంటారు.

## నక్కపల్లి ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్- శ్రేష్ట భారత్

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం పి విజయ ఆధ్వర్యంలో ఏక్ భారత్- శ్రేష్ట భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రసిద్ధ దేశభక్తుల వేషధారణలు, ఆచార వ్యవహారములు ఆహారపు అలవాట్ల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వివిధ రాష్ట్రాలకు సృజనాత్మకతను జోడించి వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకు వెలికి తీయుటకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వరలక్ష్మి,శ్రీనివాస్,మహలక్ష్మి,జాస్మిన్,భవ్య తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై ప్రేరణ సదస్సు

కశింకోట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త;



కశింకోటలో గల బాలికల ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో శనివారం 10 పరీక్షలపై ప్రేరణ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కసింకోట తోపాటు, పరవాడ, సబ్బవరం బాలికలు, ఏ కోడూరు, వడ్డాది, అచ్యుతాపురం హాస్టల్ లో గల బాలురు లకు 10వ తరగతి పరీక్షలు ఎలా రాయాలని అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి డి. రామానందం, ఏఎస్‌డబ్ల్యూఓ బి. ఈశ్వరరావు, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ పి.నిర్మల పాల్గొన్నారు.

## డైట్‌లో ఇన్నిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ - ఇండియా ఎ.ఐ ప్రీ-సమ్మిట్

అనకాపల్లి, ఫిబ్రవరి7,ప్రభాతవార్త




దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇండియా ఎ.ఐ ప్రీ-సమ్మిట్ ఈవెంట్ 2026లో భాగం గా ఇన్నిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమం నిర్వహించబడింది. డా.ఎ.ఎస్.ఎల్.కె గోపాల మ్మ "ఇంజినీరింగ్‌లో కృత్రిమ మేధస్సు ఎ.ఐ పాత్ర" అనే అంశంపై నిపుణుల ఉపన్యాసం అందించారు. ఈ ఉపన్యాసం ద్వారా ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించడం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్య లక్ష్యంగా ఉంది.ఈ కార్యక్రమం డా.ఆర్.వైకుంఠ రావు, ప్రిన్సిపాల్ మార్గదర్శకత్వంలో, కళాశాల చైర్మెన్ దాడి రత్నాకర్ ఆశీస్సులతో నిర్వహించబడింది. డా.ఎ.ఎస్. ఎల్.కె గోపాలమ్మ తమ ఉపన్యాసంలో కృత్రిమ మేధస్సు ఎ.ఐ మూల సూత్రాలు, అభివృద్ధి ప్రయాణం కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ వంటి ఇంజినీరింగ్ విభాగాలలో ఎ.ఐ. వినియోగాలు ఆటోమేషన్, స్మార్ట్ సిస్టమ్స్, డేటా అనలిటిక్స్, హెల్త్‌కేర్, ఇండస్ట్రీ 4.0లో ఎ.ఐ పాత్ర ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎ.ఐ రంగంలో ఉన్న కెరీర్ అవకాశాలు, భవిష్యత్తు అంతరశాఖ నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం ప్రాముఖ్యత వివరించారు. ఈ సెషన్ అంతటా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రశ్నలు, పరస్పర చర్చ చర్చా సెషన్లో విద్యార్థులు అనేక ఆసక్తికరమైన ప్రశ్నలు అడిగారు. వాటిలో ముఖ్యమైనవి కంప్యూటర్ సైన్స్ కాకుండా ఇతర విభాగాల విద్యార్థులు ఎ.ఐ నేర్చుకోవడం ఎలా ప్రారంభించాలి. డా.గోపాలమ్మ ప్రతి ప్రశ్నకు ప్రాయోగిక ఉదాహరణలతో, కెరీర్ మార్గదర్శకత్వంతో స్పష్టమైన సమాధానాలు ఇచ్చి, ఎ.ఐ ఆధారిత ప్రాజెక్టులు, ఇంటర్న్షిప్స్, పరిశోధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## లారీ ఢీకొట్టిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

కశింకోట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



కసింకోట సెంటర్లో శనివారం ఉదయం లారీ ఢీకొట్టిన ప్రమాదంలో తేగాడ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి ఆసుపత్రిలో చికిత్స పొందు మృతి చెందారని కసింకోట ఎస్సై పి. మనోజ్ కుమార్ తెలిపారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం మండలంలోని తేగాడ గ్రామానికి చెందిన నానుబెల్లి నర్సింగరావు (59) తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. ఎదవిధిగా శనివారం ఉదయం తేగాడ నుండి కసింకోటకు తాపీపని నిమిత్తం టీవీఎస్ మోటార్ సైకిల్ పై వస్తుండగా కసింకోట సెంటర్లో ఉదయం 8:30 గంటలకు యూ టర్న్ తీసుకుంటున్న సమయంలో అనకాపల్లి నుండి ఎలమంచిలి వైపు వెళ్ళు లారీ వెనకనుండి ఢీకొట్టగా నర్సింగరావు తొడలపై నుండి లారీ చక్రాలు వెళ్ళగా నర్సింగరావు తీవ్ర గాయాల పాలయ్యాడు. సమాచారం తెలుసుకున్న కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సై లక్ష్మణరావు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని108లో క్షతగాత్రుడిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి అనకాపల్లిలో గల ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నర్సింగరావు మృతి చెందాడు. మృతుడికి భార్య ,ఇద్దరు కుమారులు ఉన్నారు. నర్సింగరావు మృతి చెందడంతో తెగాడ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుని కుమారుడు చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్ఐ మనోజ్ కుమార్ ప్రమాదానికి కారణమైన లారీని ఆదుకులకు తీసుకొని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యానవన పంటలకు ముందుకొచ్చిన డిఆర్ డి ఎ.!

అడ్డురోడ్డు, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం దొంకాడ కొత్తూరు గ్రామంలో రైతు ఉత్పత్తిలు సంస్థ ద్వారా ఒక ఎకరం భూమి లీజుకి తీసుకొని ఉద్యానవన పంటలను పండించేందుకు డి ఆర్ డి ఏ అనకాపల్లి జిల్లా ముందుకొచ్చింది. దొంకాడ కొత్తూరు గ్రామానికి చెందిన ఎరక అప్పన్న కు చెందిన ఎకరా పొలం లీజుకు తీసుకుని అందులో బొప్పాయి తోట పెంపకం కోసం శనివారం వెలుగు ఏపీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీడీ సచి దేవి చేతుల మీదుగా నారు కోసం విత్తనాలు నాటారు. ఆ సందర్భంగా పొలాని పరిశీలించి,సేంద్రీయ పద్ధతిలో బొప్పాయి తోట పెంపకం గురించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీలు సన్యాసిరావు, అప్పారావు, వివో ఏ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పూర్తిస్థాయిలో పరిహారం ఇప్పించండి: ఆర్డీవోకు వినతి

నక్కపల్లి, ప్రభాతవార్త



ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా చందనాడ గ్రామంలో పూర్తిస్థాయిలో నిర్వాసితులుగా మిగిలిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా పరిహారం ఇప్పిం చాలని కోరుతూ టిడిపి మండల పార్టీ నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ(కేవీ), ఆధ్వర్యంలో నిర్వాసి తులు పుణ్యమంతుల రాజు ఆర్డీవో వివి రమణకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఇల్లు కోల్పోయిన కొంతమందికి పూర్తిస్థాయిలో పరిహారం అందలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా వర్తించలేదని, తక్షణమే పరిశీలించి న్యాయం చేయాలని ఆర్డీవోను కోరారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



మండలంలోని న్యాయంపూడి గ్రామంలో భారత ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన నిధుల్లో భాగంగా శనివారం సిమెంట్ రోడ్లకు ఆ గ్రామం ఎంపీటీసీ అకేటి గోవిందరావు చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. 13 లక్షల రూపాయలతో రెడ్డి రమణ ఇంటి వద్ద నుంచి మంచినీటి ట్యాంక్ వరకు ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. వర్క్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర వార్డు సభ్యులు గోవిందు, బంగార్రాజు ఉన్నారు.

## చలో గుంటూరుకు తరలి వెళ్లిన వైకాపా కాపు నాయకులు

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మాజీమంత్రి అంబటి రాంబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ తన కుటుంబాన్ని పరామర్శించేందుకు ఉత్తరాంధ్ర వైకాపా కాపు నేతలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఉదయం రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో నక్కపల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున వైకాపా కాపు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రత్యేకమైన వాహనాల్లో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మాజీమంత్రి అంబటి రాంబాబు పై కక్షపూర్తంగా వ్యవహరిస్తున్నారని, ఇది దారుణమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని రామకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రత్యేకమైన కార్లలో బయలుదేరిన ర్యాలీకి రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో బయలుదేరిన చలో గుంటూరు కార్యక్రమానికి నక్కపల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున కాపు కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లడంతో కాకినాడ జిల్లా తుని వద్ద అమర్నాథ్ తో పాటు మాజీ విప్ కరణం ధర్మశ్రీతో కలిశారు. చలో గుంటూరుకి తరలి వెళ్లే నాయకుల్లో వీసం నానాజీ ,వెలగ ఈశ్వరరావు, పొడగట్ల పాపారావు, సూరకాసుల గోవిందు, వీసం రాజు ,తల్లా భార్గవ్, సాదిరెడ్డి శ్రీను ,కొల్లాటి బుజ్జి, పోతంశెట్టి రాజేష్, కొప్పిశెట్టి హరిబాబు, నల్లల రామకృష్ణ ,అల్లాడ కొండబాబు, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, కర్రీ శ్రీను, వెదుళ్ళ రమణ ,ఇందనపు రాము, గంట తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## కష్టపడి చదవండి- మంచి ఫలితాలు వస్తాయి: ఎంపీడీవో చైతన్య

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలో చినదొడ్డిగల్లు హైస్కూలులో పదవ తరగతి విద్యార్థులతో ఎంపీడీవో చైతన్య ముఖాముఖిగా మాట్లాడారు.వందరోజుల యాక్షన్ ప్లాన్ ననుసరించి పలు ప్రశ్నలను అడుగగా విద్యార్థులందరూ ఉత్సాహంగా వెంటనే సమాధానాలు చెప్పడంతో వారిని అభినందించారు. గతంలో తాను పాఠశాలను సందర్శించిన సమయంలో కంటే ప్రస్తుతం విద్యార్థులలో చైతన్య పెరిగిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులతో అవకాశాన్ని బట్టి ఇండ్లకు సందర్శించి విద్యార్థుల ప్రగతిపై చర్చించాలన్నారు.పరీక్షలకు నెల సమయం ఉండడంతో టీవీలు చూడవద్దని, పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంపట్ల కూడా శ్రద్ధ వహించాలని అన్నారు.హెచ్.ఎమ్ వి.బాలాజీ,నోడల్ హెచ్.ఎమ్ వేమగిరి నూకరాజులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళలకు ఊపిరి పోసిన శ్రీరామ కోలాట బృందం

(రాంబిల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెం గ్రామం లో శ్రీరామ కోలాట బృందంను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం, జిల్లా సెక్రెటరీ ఆర్.లక్ష్మి, జాయింట్ సెక్రెటరీ గంగిరెడ్ల నారాయణమ్మ సన్మానం చేశారు. వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మరుగున పడుతున్న కోలాటం వంటి సంప్రదాయ కళలకు శ్రీరామ కోలాట బృందం నూతన ఉత్సాహాన్ని నింపుతూ యువతను కళల వైపు ఆకర్షించి సాంస్కృతిక వారసత్వాన్ని సజీవంగా నిలుపుతోందని అన్నారు, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆమె కోరారు, శ్రీరామ కోలాట బృందం టీం అధినేత సిహెచ్. మంగతాయారి మాట్లాడుతూ ఈ జిల్లాలో ఏ మహిళకు అన్యాయం జరిగిన, అణచివేతకు గురి అయిన మేము ముందు ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఎల్ శ్యామల, ఏ నూక రత్నం, ఎన్ పుష్ప, ఏ పార్వతి, కేపీ త్రివేణి, అంజలి, వెంకటలక్ష్మి, సిహెచ్ పార్వతి, పద్మ, వరలక్ష్మి, కుమారి, కళావతి, పట్టం నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## విద్యాంజలి అవగాహనపై శిక్షణా తరగతులు..

(నక్కపల్లి, ప్రభాతవార్త)



పలుపాఠశాలల్లో అమలు అవుతున్న విద్యాంజలి కార్యక్రమంపై శనివారం చినదొడ్డిగల్లు హైస్కూల్లో ప్రాథమిక/ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన శిక్షణా తరగతులను నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు నరేష్, దొరలఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక మండలపరిషత్ అభివృద్ధి అధికారి బి.చైతన్య హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూపేద విద్యార్థులలో విజ్ఞానం, వికాసాన్ని పెంపొందించేందుకు కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన విద్యాంజలి 2.0 పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. విద్యాంజలి కార్యక్రమం ద్వారా వాలంటరీ వ్యవస్థ విద్యామంత్రిత్వశాఖ వేదికగా పనిచేస్తుందని, వాలంటరీ వ్యవస్థ బలోపేతం చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. నోడల్ ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు, పెద్దలు ఐకమత్యంతో సమాజ అభివృద్ధికి బాటలు వేయడానికి ఇటువంటి విద్యాంజలి పథకాలు ఒక వేదిక అవుతాయని ఆయన అన్నారు. శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకూ ఈ తరగతులను సెషన్‌లు వారీగా నిర్వహించి ప్రధానోపాధ్యాయుల సందేహాలను నివృత్తిచేశారు. అదనపు ఎంఈవో రుత్తల నాగన్నదొర, స్థానిక హైస్కూల్ హెచ్.ఎమ్ వి.బాలాజీ, మండలంలో అన్ని ప్రాథమిక/ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పీలు డి.అప్పారావు,శేఖర్, దేవి,జ్యోతి అప్పలనాయుడు, గంగేశ్వరరావులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో ఉషోదయ విద్యార్థుల ప్రతిభ

చోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్లో ఉషోదయ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. దీనిలో భాగంగా బాలిక విభాగంలో కబడ్డీలో ద్వితీయ స్థానాన్ని, బాలురు విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానాన్ని,క్రికెట్ ద్వితీయ స్థానాన్ని గెలుపొందారు. అలాగే వ్యక్తిగత అంశాల్లో రన్నింగ్ వంద మీటర్లు పందెంలో కృష్ణకు ప్రథమ స్థానం, భానుప్రసాద్ తృతీయ స్థానశీ గెలుపొందారు. ఈ విజయం పట్ల ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జే. రమణాజీ కరస్పాండెంట్ కృష్ణకుమారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్యాంజి, డీన్ ఎస్ వి వాసు ప్రిన్సిపల్ ఎస్ ఎన్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పి దొరబాబు విద్యార్థులను అభినందించారు.

## సిపిఎం ఉద్యమ నేత అప్పలరాజు జైలు నుండి విడుదల

### పరామర్శించడానికి ఇంటి వద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన సిపిఎం జిల్లా నాయకులు, గ్రామస్తులు, అభిమానులు

(ఎస్. రాయవరం, ప్రభాతవార్త)



సిపిఎం నేత అప్పలరాజు 42 రోజుల పాటు పీడీ యాక్ట్ కేసులో విశాఖపట్నం సెంట్రల్ జైల్లో ఉన్న ఆయన శుక్రవారం షరతులతో కూడిన బైలుతో బయటకు వచ్చారు. జైలు నుంచి విడుదలై తన సొంత గ్రామమైన ధర్మవరం అగ్రహారంలో ఉన్న నివాసం వద్దకు వస్తున్నారని తెలియడంతో సిపిఎం పార్టీ నాయకులు, కార్మికులు, అభిమానులు, యువకులు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకుముందు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, సిటీ కార్యదర్శి కుమార్ తదితర నాయకులు జైలు వద్దకు వెళ్లి తీసుకొచ్చారు. అక్కడి నుండి నేరుగా గ్రామానికి చేరుకున్నారు. ప్రజలందరూ ఆయన పరామర్శించేందుకు తరలివచ్చారు. సిపిఎం నాయకులు జి.కోటేశ్వరరావు.ఆర్. శంకరరావు,దేముడు నాయుడు, శ్రీనివాసు, సత్యనారాయణ, మన బాల రాజేష్, మహేష్‌లతోపాటు గ్రామంలో మాజీ సర్పంచ్ వి.బంగారి కర్రి శ్రీనివాస్ గ్రామస్తులు ఉన్నారు.

## సంఘీభావంగా కాపు నాయకులు చలో గుంటూరు

చోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ తన కుటుంబానికి మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్, మాజీ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎలమంచిలి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి కాపు నాయకులు గుంటూరు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గుడివాడ, కరణం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటూ అక్రమ అరెస్టులు చేస్తుందని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులపై ఎలాంటి అక్రమ దాడులు జరిగిన సహించేది లేదని వారి హెచ్చరించారు. రాష్ట్ర వైఎస్ఆర్సిపి కాపు నాయకులు అందరూ అంబటి రాంబాబు కుటుంబానికి సానుభూతి తెలిపేందుకు మద్దతు తెలిపేందుకు పెద్ద ఎత్తున గుంటూరు నివాసానికి బయలు దేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేవరపల్లి సత్య, ఏడువాక సత్యారావు, చందు రాంబాబు, పుల్లేటి వెంకటరావు, ఓరుగంటి నెహ్రూ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## చిత్రకళ పోటీల్లో రోహిత్‌కి బంగార్ పథకం

చోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



చోడవరం ప్రేమ సమాజంలో శనివారం 8వ అఖిల భారత బాలబాలికల చిత్రకళా పోటీలు చోడవరం చిత్రకళా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మాడుగుల జిల్లా పరిషత్ హైస్కూల్ ఆరో తరగతి చదువుతున్న పుట్టా రోహిత్ గోల్డ్ మెడల్ సాధించాడు.చోడవరం ప్రేమ సమాజంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి సబ్ రిజిస్ట్రేటర్ గీతా లక్ష్మీ పాల్గొనగా, చిత్రకళా నిలయం వ్యవస్థాపకుడు బొడ్డేడ సూర్యనారాయణ, ఆర్క్ ఈడి ప్రసాద్, రిటైర్డ్ ఆర్.జె.డీ తిరుపతిరావు, ప్రేమ సమాజం నిర్వాహకులు ప్రసాద్ రాజు, కెఎస్. రాజు పాల్గొని బహుమతులు అందజేశారు.

## మాజీ కాపు కార్పొరేషన్ చైర్మన్ శేషును పరామర్శించిన వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, రూరల్ ప్రభాతవార్త



మాజీ కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషును రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్య దర్శి, వీసం రామకృష్ణ శనివారం పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి విజయవాడలోని ఇంటి వద్ద చికిత్స పొందుతున్న ఆయనను రామకృష్ణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నక్కపల్లి మండలానికి చెందిన నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వెలగ ఈశ్వరరావు, పొడగట్ల పాపారావు, సూరకాసుల గోవిందు, తల్లా భార్గవ్, సాదిరెడ్డి శ్రీను,కొల్లాటి బుజ్జి, పోతంశెట్టి రాజేష్, కొప్పిశెట్టి హరిబాబు, నల్లల రామకృష్ణ, అల్లాడ కొండబాబు, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, కర్రీ శ్రీను ,వెదుళ్ళ రమణ ,ఇందనపు రాము, గంట తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం

(రాంబిల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు, యువ నాయకుడు గొంతిన వెంకట హరీష్ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదంలు స్వీకరించారు. భక్తులు ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు, తప్పెటగుళ్ళు, కోలాటాలు, భజనలు మొదలు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. మాజీ మండల అధ్యక్షులు వసంతవాడ వెంకటే శ్వర్లు(దిన్ బాబు) టిడిపి మండల అధ్యక్షులు లాలం భరత్, మండల జనసేన అధ్యక్షులు పప్పల నూకన్న దొర, ప్రగడ తులసి, ప్రగడ రాజు, సూరాడ అప్పలరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన రైతుల ప్రయోజనాలే జీసీసీ లక్ష్యం: చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రం ఐటిడీఏ కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జీసీసీ కార్యకలాపాలపై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. జిసిసి డివిజన్ వారీగా అమలు జరుగుతున్న జి సి సి కార్యక్రమాలు, సేకరణ వ్యవస్థ, నిర్వహణ అంశాలపై వివరాలు అడిగితెలుసుకుంటూ చైర్మన్ శ్రావణ్ సమీక్షించారు. జీసీసీ ఉత్పత్తులు, గిరిజన రైతుల నుండి కాఫీ కొనుగోలు, జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌ల నిర్వహణ మరియు అటవీ ఉత్పత్తుల సేకరణపై అధికారులతో సమగ్రంగా చైర్మన్ చర్చిం చారు. గిరిజన రైతులకు సరైన ధర అందేలా చర్యలు తీసుకోవాలని, సేకరణ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అటవీ మరియు గిరిజన ప్రాంతాల్లో సేకరించే ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించి గిరిజన రైతుల ఆదాయం పెరిగేలా పని చేయాలన్నారు. ఇటీవల పెరిగిన కాఫీ ధరలపై రైతులకు అవగాహన కల్పించాలని, మధ్యవర్తులు (దళారులు) చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు తెలియజేయాలని అధికారులను అయన సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో జీసీసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జీసీసీ హెడ్ ఆఫీస్ జనరల్ మేనేజర్ కాఫీ ఉమాదేవి, అధికారులు త్రినాధ్, శ్రీనివాస్, సత్యనారాయణ, ఐటిడీఏ ఏపీఓ వెంకటేశ్వర్,జి సి సి పాడేరు డివిజనల్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, చింతపల్లి డివిజనల్ మేనేజర్ డి. సింహాచలం, పాడేరు మరియు చింతపల్లి డివిజన్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

### ఇంటిపై కూలిన విద్యుత్ స్తంభం..ఇద్దరికి తీవ్ర గాయాలు



పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:

పాడేరు మండలం డి.గొందూరు పంచాయతీ పాలమానుచిలక గ్రామంలో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభం ఇంటిపై కూలిపోవడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. శనివారం ఉదయం ఇంటి పనులు చేసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ స్తంభం ఇంటిపై కూలింది దీంతో సీసా లక్ష్మమ్మ, సీసా విశ్వేశ్వరరావులకు తీవ్ర గాయాలు అయ్యాయి. విద్యుత్ వైర్లు గ్రామంలో పలు ఇళ్ల పై పడటంతో గ్రామస్తులు భయంతో పరుగులు తీస్తారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సీదరి రాంబాబు గ్రామానికి చేరుకుని విద్యుత్ శాఖ అధికారుల సమాచారం అందించి విద్యుత్ సరఫరా నిలిపివేసి గాయాలు పాలైన వారిని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం చర్యలు చేపట్టారు. గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న కరెంటు స్తంభాలు కారణంగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నా యని విద్యుత్‌శాఖ అధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సర్పంచ్ రాంబాబు కోరారు.

## 14 మంది ఆశ ఆశా కార్యకర్తల నియామక నోటిఫికేషన్ జారీ

### ఈ నెల 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్

పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:



అల్లూరి సీతారామ రాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు, పోలవరం జిల్లాలకు సంబందించి ఖాళీగా ఉన్న 14 మంది ఆశా కార్యకర్తల నియామక నోటిఫికేషన్‌ను జిల్లా వెబ్‌సైట్ నందు పొందు పరిచామని అల్లూరి సీతా రామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి.కృష్ణమూర్తి నాయక్ శనివారంలో పేర్కొన్నారు. ఆశా వర్కర్ల నియామక దరఖాస్తులను సంబందిత పి.హెచ్.సి వైద్యాధికారి వారికి స్వయంగా 7వ తేదీ నుంచి 20వ తేదీ లోగా దరఖాస్తులు అందజేయా లన్నారు. 23న ప్రొవిజనల్ లిస్టను వెబ్ సైట్‌లో పెట్టడం జరుగుతుందన్నారు.ప్రొవిజనల్ లిస్ట్‌కు సంబం దించి అభ్యంతరాలను 24 నుండి 26వ తేదీ లోపు పోలవరం, అల్లూరి జిల్లాలకు సంబందిం చిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలములలో మాత్రమే అందజేయవలెననీ అయన స్పష్టం. చేసారు. ఆశా రిక్రూట్మెంట్‌కు సంబందించి పిర్యాదులను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారీ కార్యాలయం గానీ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంకు గాని తీసుకొనబడవనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి కృష్ణమూర్తి నాయక్ స్పష్టం చేసారు.

## ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం; ఊరి బడిని కాపాడుకుందాం.. పోస్టర్ ఆవిష్కరణ

### ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ముంచంగిపుట్ మండల శాఖ

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ముంచింగి పుట్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికలు-1 పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు కోడా. క్రిష్ణమూర్తి, బి.త్రినాధ రావు లు "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరి బడిని కాపాడుకుందాం" అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు యుటిఎఫ్ ప్రచురించిన కరపత్రాల ఆవిష్కరణ ఎంఇవో 1, 2 చేతుల మీదుగా జరిగిందని, ఫిబ్రవరి నుండే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ ప్రతి పాఠశాలలో ప్రారంభించాలని, అప్పుడే మన పాఠశాలల్లో శతశాతం నమోదు సాధ్యమవుతుందని, దీనిని ఉపాధ్యాయులందరూ గమనించి ఆయా గ్రామ పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్లు, గ్రామస్తులు, యువతతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించేలా హామీ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ కోడ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ: ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాధించాలంటే అన్ని పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. స్థానిక బాలికలు 1 పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడా లక్ష్మి, లక్ష్మీపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలకంఠేశ్వర రావు, బంగారు మెట్ట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయిని రాజేశ్వరి, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం.ధర్మారావు, మండల ప్రధాన కార్యదర్శి సీసా గోపి, జిల్లా కౌన్సిలర్ గాసన్న తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ స్తంభంపై విరిగిపడ్డ భారీ వృక్షం

గూడెంకొత్త వీధి ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త).

గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయితీ పరిధిలో చెక్కలమద్ది గ్రామంలో శనివారం ఉదయం 3 గంటల సమయంలో భారీ వృక్షం కరెంట్ స్తంభం పై విరిగి పడడంతో స్తంభం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ లైన్మెన్ సిబ్బంది పాల్గొని తాత్కాలిక మారుమత్తులు చేపట్టి గ్రామానికి కరెంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్మెన్ సిబ్బంది గడుతురి గిరి, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## మధ్య వారధుల భాగస్వామ్యంతో విద్య అభివృద్ధి సాధ్యం: ఎంఈఓ 2 గేన్ను

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త



గిరిజన విద్యాభివృద్ధిలో ప్రజలు, రిటైర్డ్ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో విద్య అభివృద్ధికి పాటుపడేలా కృషి చేద్దామని మండల విద్యాశాఖ అధికారి-2 గెన్ను పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో విద్యాంజలి కార్య క్రమ ఉపాధ్యాయ అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోపాటు మధ్య వారదుల భాగస్వామ్యం బదులకు మంచి చేకూర్చడానికి దోహదపడతాయన్నారు. విద్యాంజలి యాప్లో పేద గిరిజన చిన్నారుల స్థితిగతుల పరిస్థితితోపాటు పాఠశాలల అభివృద్ధికి దోహదపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్య సంపదతో అదనపు ఆదాయం

### ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ ఎం.శిరీషాదేవి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



సాగునీటి చెరువుల్లో చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలం అప్పలరాజుపేట గ్రామ సమీప వట్టిగెడ్డ రిజర్వాయర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్య శాఖ ఆధ్వర్యంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఏ. పి. ఐ. ఐ. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో జలాశయాల్లో చేప పిల్లలను ఎమ్మెల్యే విడుదల చేశారు. వట్టిగెడ్డ రిజర్వాయర్ లో 5,160, గింజర్తి రిజర్వాయర్ లో 2,850 చేప పిల్లలను ఎమ్మెల్యే విడుదల చేశారు. బొచ్చు, (రోహో) రాగండి, ఎర్రమైల జాతులకు చెందిన రకాల చేపలను ఎమ్మెల్యే విడుదల చేశారు. టిడిపి నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, మండల టిడిపి ఉపాధ్యక్షులు జెట్టి మధు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, ముప్పన మోహన్, చీడిపల్లి అప్పారావు, మిరియాల నానిబాబు, వి. ఎస్. ఎస్ చైర్మన్ నూకరాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్. దిల్ షాద్, ఎఫ్ డి. ఓ ఏ. సునీల్, వి.ఎఫ్ఏ సత్యవతి, గ్రామ మత్స్యశాఖ సహాయకులు శివసాయి, సత్యనారాయణ, రామకృష్ణ , మునికుమారి, స్థానిక సర్పంచ్ అగూరి శుభలక్ష్మి, వార్డు సభ్యులు మిరియాల కృష్ణవేణి, కుంజం సత్తిబాబు, కుంజం సత్య, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ ఈ కేవైసీ పై డీలర్లకు అవగాహన- జీ.కే వీధి తహసీల్దార్ అన్నాజీ రావు



గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ దుకాణ యజమానులతో ప్రత్యేక సమావేశాని గూడెం కొత్తవీధి తహసిల్దార్ హెచ్.అన్నాజీరావు నిర్వహించారు. తహసీల్దార్ పలు అంశాలపై రేషన్ డీలర్స్ కు అవగాహన కల్పించారు. మండలంలోని రైతులు, రేషన్ లబ్ధిదారులు ఇప్పటికీ రేషన్ ఈ కేవైసీ నమోదు చేసుకోలేదు త్వరితగతిన రేషన్ ఈ కేవైసీ ని డీలర్లు చేపించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఐ.వి.ఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న రైసు నాణ్యత సేవలపై తగు సమాచారాన్ని తీసుకుంటున్న నేపథ్యంలో ప్రజలకు కాల్స్ పై అవగాహన కల్పించి పంపిణీ సమయంలో రైతులు మంచిగా తెలియజేసేలా చేయాలన్నారు.రేషన్ దుకాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమయం లో అందుబాటులో వుంటూ సరుకులు సకాలంలో సరైన తూకం తో పంపిణీ చెయ్యాలని మండల రేషన్ దుకాణదారులకు ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## నారా లోకేశ్‌ను కలిసిన టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ

### మండల సమస్యలు లోకేష్ దృష్టికి తీసుకువెళ్లిన సన్యాసమ్మ

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త



ఐటీ శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) శనివారం మంగళగిరిలో పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ కార్యక్రమానికి హాజరైన ఆమె పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ముంచంగిపుట్టు మండల సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి త్రాగునీరు, వైద్యం రహదారి, రోడ్లు, అంబులెన్స్ లో కొరత వంటి సమస్యలను ఆమె లోకేష్‌కు వివరించారు. మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒకటే అంబులెన్స్ ఉండడం వల్ల రోగులను గర్భిణీ లను, ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురైన బాధితులను తరలించేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అదేవిధంగా మండలంలో చాలావరకు గ్రామాల్లో రహదారి సదుపాయాలు లేవని, అదేవిధంగా రానున్న వేసవికాలంలో మారుమూల గిరిజన గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై లోకేష్ సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సమాల బాబూజీ రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి అడికటియా. తిరుపతిరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జగత్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త



మండలంలోని లక్కవరపు పేట పంచాయతీ లక్కవరపేట గ్రామంలో పంచాయతీ కార్యనిర్వహణ అదనపు కార్యాలయ భవనానికి సుమారు 32 లక్షలతో వ్యాయంతో నిర్మించడానికి శనివారం ఎంపీపీ స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సత్యనారాయణ, కూటమి సభ్యులు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు బోండ్ల చిరంజీవి, వార్డు మెంబర్లు,పిసా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం ....అబ్కారీ శాఖ సి.ఐ కుర్మారావు

**వార్త ప్రభావం**



గూడెం కొత్త వీధి ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి,చింతపల్లి మండలంలోని మద్యం దుకాణాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలుసుకొని శుక్రవారం "వార్త" పత్రికలో ప్రచారమైన "అధిక ధరకు అమ్ముతున్న మద్యం దుకాణాలు" అంటూ ప్రచురించింది. దీనిపై వెంటనే చింతపల్లి అబ్కారీ శాఖ సీఐ కుర్మారావు స్పందించి అధిక ధరకు మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గూడెం కొత్తవీధి లోని ప్రభుత్వ మద్యం షాపుని శనివారం నాడు తనికి చేయడం జరిగింది. తనికిలో బాగంగా మద్యం నిలువలు, విక్రయిస్తున్న ధరలను పరిశీలించారు. మద్యం విక్రయాలకు సంబంధించి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై తనిఖీలు నిర్వహిస్తున్నామని సి.ఐ తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని దుకాణదారులకు హెచ్చరించారు.

## 3 లక్షల సీసీ రోడ్డుకు వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు శంకుస్థాపన

డుంబ్రిగుడ ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త



మండలంలోని కంద్రుం పంచాయతీ పనసపుట్టు గ్రామంలో సీసీ రోడ్డుకు ఉప ఎంపీపీ ఆనందరావు శంకుస్థాపన శనివారం చేశారు. మండల పరిషత్తు నిధులు రూ 3లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచి హరి సమక్షంలో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా, మండల పరిషత్తు నిధులతో చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో గిరిజనులు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రాజబాబు, లచ్చన్న, నాయకులు వెంకటరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నంది పండుగ

డుంబ్రిగుడ ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



మండలంలోని కొర్రా పంచాయతీ పెదపాడులో నంది దేవుడి పండుగ ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది తొలకరి జల్లుల అనంతరం వ్యవసాయ సాగుకు ఈ పండుగ శుభ సూచికంగా జరుపుకోవాలని ఆ పంచాయతీ గిరిజనకు అన్నవాయితీగా పురాతన నుండి ఆచార సాంప్రదాయం. నంది దేవుడి పండుగను పంచాయతీ వాసులు ఉదయం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆ పంచాయతీ సర్పంచి అర్జున్, ఉప సర్పంచి మాలిక్ పర్యవేక్షణలో చుట్టూ పక్కల గిరిజనులు పండుగలో పాల్గొని గిరిజన సంప్రదాయ నృత్యం థింసాతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు.

## నేడు విశాఖలో నోబెల్ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:



నోబెల్ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ నెల 8వ తేదీ సోమవారం విశాఖపట్నంలో జరగనుందని ఎన్.టి.ఏ అల్లూరి జిల్లా అధ్యక్షులు బోయపల్లి సి.హాచలం శనివారం పేర్కొన్నారు. అధ్యక్షులు సంఘం నివేదికలు సమర్పణ చర్చ ఆమోదం, సంఘ నిర్మాణం విధివిధానాలు రాష్ట్ర కార్యాలయం ఏర్పాటుపై చర్చించనున్నట్టు ఆయన తెలిపారు. కావునా ఈ సమావేశానికి అల్లూరి సీతారామరాజు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు, మండల శాఖ నూతన కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలని జిల్లా కమిటీ అధ్యక్షులు బోయపల్లి సింహాచలం కోరారు.

## రీ-సర్వే రికార్డులను సరిచూసుకోవాలి..పట్టాదారులకు ఆర్డిఓ లోకేశ్వరరావు సూచన

హుకుంపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రీ- సర్వే జరుగుతున్న గ్రామాలలో రికార్డులు సరి చూసుకోవాలని ఆర్డీవో ఎం,వీ,ఎస్ లోకేశ్వరరావు కోరారు. శనివారం మండలం లోని నీలంపుట్టు గ్రామంలో పర్యటించి నేరుగా పట్టాదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ అనంతరం పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారని, ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు అందు తున్న సేవలను పరిశీలిస్తున్నామన్నారు. ఆయన మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియ జరుగుతున్న సమయంలో సర్వే రికార్డులను సక్రమంగా సరిచూసుకొని పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలని అధికారులు ఆదేశించారు. స్థానిక డిప్యూటీ తహసీల్దార్, వి.ఆర్.ఓ .సర్వేయర్ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గోకులపాడు గ్రామ పరిసరాల్లో పేకాట శిబిరంపై దాడి - ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పీ.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శనివారం ఎస్.రాయవరం ఎస్.ఐ విభీషణరావు వారి సిబ్బందికి అందిన నమ్మదగిన సమాచారం మేరకు గోకులపాడు గ్రామ శివారులో ఆకస్మిక దాడులు నిర్వహించారు. బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండినగదు 3,700స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని, చట్టవిరుద్ధమైన పనుల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.




## మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పుతో సామాన్య ప్రజలు నష్టపోయే ప్రమాదం

### మెడికల్ కళాశాలలో పిపిపి విధానం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి -జగన్ అసెంబ్లీకి వెళ్లి మాట్లాడాలి - సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పాడేరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని కల్పించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరంగా నీరుగార్చే కుట్రలను ప్రతిఘటించాలని దీనివల్ల సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం కలిగే పరిస్థితి ఉంది... 90% కేంద్ర ప్రభుత్వమే భరించాలని కానీ రాష్ట్రాలకు 40 శాతం భారం మోపడం సరైన పద్ధతి కాదని... 2005 సంవత్సరం వామపక్ష ఉద్య మాల ఒత్తిడితో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని కేంద్రం సాధారణ సంక్షేమ పథకంగా మార్చే ప్రయాత్నాలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అల్లూరి సీతా రామరాజు జిల్లాలో పర్యటించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ నీ కలిసి రామకృష్ణ వినతి అందజేశారు. పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని కల్పించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరంగా నీరుగార్చే కుట్రలను ప్రతిఘటించాలని దీనివల్ల సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం కలిగే పరిస్థితి ఉంది. అల్లూరి జిల్లా వివిధ సమస్యలు మారుమూల ప్రాంతాలలో రోడ్లు, చెక్ డాములు స్కూల్ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు లేని గ్రామాలకు రోడ్లు, చెక్ డాములు, స్కూల్ భవనాల, అంగన్వాడి కేంద్రాలు మంజూరు చేయాలని కలెక్టర్‌కి రామకృష్ణ కోరడం జరిగిందన్నారు. సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు కూడ రాధాకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతురాజు, ఇరివాడ దేవుళ్ళు, సింహాచలం, జే. కుమార్, కృష్ణ, కృష్ణవేణి, వివిధ సమస్యలతో వచ్చిన గిరిజనులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలని వినతులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు పి.ఆర్.సి పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిస్కారానికి సహాకరించాలని శనివారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి రాజవొమ్మం గి మండల కేంద్రంలో యు.టి.ఎఫ్ పోలవరం జిల్లా కోశాధికారి టి.బొజ్జయ్య, పూర్వపు రాష్ట్ర కౌన్సిలర్ మతం ఉదయ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు మెమోరాండంను ఇచ్చారు. పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలని, పెండింగ్ డిఏలు విడుదల చేయాలి. 29 శాతం ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలన్నారు. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్మ్యాప్ ప్రకటించాలని వివరించారు.. సిపిఎస్ రద్దు చేసి, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్లు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. యు. టి. ఎఫ్ పోలవరం జిల్లా శాఖ జిల్లా కోశాధికారి టి. బొజ్జియ్య, పూర్వపు రాష్ట్ర కౌన్సిలర్ ఎం. ఉదయ్ మనోహర్ యూటిఎఫ్ మండల కార్యకర్తలు బొంకు దొరబాబు, అగూరి వెంకటరమణ, బుటారి చంటిబాబు, పాల్ బాబు, తాటితూరి హరిచంద్ర ప్రసాద్,రాజుబాబు, శివకృష్ణ, సత్యబాబు, రామస్వామి, పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి లేకుండా చదువుపై దృష్టిని సారించాలి.. ఎం.ఇ.ఓకె.వి.వి.సత్యనారాయణ దొర



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థినులుమానసిక ఒత్తిడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చదివి అత్యున్నత మార్కులను సాధించాలని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణ దొర సూచించారు. శనివారం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వి.శైలజ అధ్యక్షతన పదోతరగతి పరీక్షలను వ్రాయనున్న విద్యార్థినులకు వీడ్కోలు సభను నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు పదోతరగతి విద్యార్థినులు 22 మందికి వీడ్కోలు చెప్పారు. ఈసందర్భంగా హెచ్. యం. శైలజ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యంతో పరీక్షలను వ్రాసినప్పుడే వారికి వచ్చిన మార్కుల ప్రగతికి దోహదమవుతుందని అన్నారు. ప్రతీ పరీక్షల ప్రశ్నపత్రంలో సందేహం లేని జవాబులు వ్రాసి తదుపరి మిగతా ప్రశ్నల కోసం సమయం కేటాయించాలన్నారు. అనంతరం మండల విద్యాధికారిని ఉపాధ్యాయులు శాలువాని కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో హెచ్.యం. శైలజ, వార్డెన్ కె.సత్యనారాయణమ్మ, జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్. యం ప్రసన్న కుమారి, సిఆర్పీలు విష్ణువర్ధన్, సతీష్, ఉపాధ్యాయులు లక్ష్మమ్మ, రీతూవినయ, సత్యవతి, వెంకటరత్నం, శ్రీదేవి, ఆశ, పద్మ, దుర్గ దేవి, హైమ, 183 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులు అత్యున్నత మార్కులతో ప్రతిభ చాటాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 07, ప్రభాత వార్త



పదో తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులను సాధించి ప్రతిభను చాటాలని రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ అన్నారు. 6 తేదీ శుక్రవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ముగిసే వరకూ విద్యార్థులకు ప్రతిరోజూ ప్రత్యేక క్లాసులను నిర్వహించాలన్నారు. పదోతరగతి విద్యార్థుల క్లాస్ రూములను పరిశీలించారు. ఇంటర్మీడియట్ లో మీకు నచ్చిన సబ్జెక్టులు తీసుకోవచ్చునని అన్నారు. పదో తరగతి తరువాత జీవిత ఉన్నత లక్ష్యంతో ముందుగా నిర్ణయించుకొని ఆదిశగా ముందుకు సాగాలన్నారు. మండల విద్యాధికారి కె.వి.వి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు నాగసుశీల, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, సి.ఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలసి ఉందాం..కదం తొక్కుదాం..!

### స్థానిక సమరంపై మండల సమావేశంలో జనసైనికులు ప్రతిన



కొయ్యూరు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

కూటమిలో భాగంగా బిజెపి టిడిపి, జనసేన ఐక్యంగా ఖచ్చితమైన హామీతో అభ్యర్థులను గెలిపించుకుంటామని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గూడెం లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జనసేన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లక్ష్మణ్‌తో పాటు మండల గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జి బాబు అరకు పాడేరు ఇంచార్జ్ జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ గంగులయ్య ఆదేశాలతో 33 పంచాయతీల నుంచి వచ్చిన కార్యకర్తలతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో కీలకమైన పంచాయతీ ఎన్నికల్లో ఖచ్చితమైన హామీతో ఎవరిని ఎక్కడ పోటీకి పెట్టిన జనసేన పార్టీ గెలిపించుకోవడానికి ముందు వరుసలో ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం శతఘ్ని క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు సెగ్గే భావన సాయి జయంతి, ప్రధాన కార్యదర్శి గూడెపు శేషుబాబు, మండల ఆర్గనైజర్ పీట సుధీర్ బాబు, ఉపాధ్యక్షులు పొట్టిక రాంప్రసాద్, రావణాపల్లి పంచాయతీ అధ్యక్షుడు సిహెచ్ సిద్ధు, సీనియర్ నాయకులు టి బ్రహ్మాజీ, తదితర లు పాల్గొన్నారు.

## చిరుద్యోగికి అరుదైన గౌరవం..!

### మండల విద్యాశాఖ కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతికి సన్మానం

కొయ్యూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



అంకితభావంతో ప్రభుత్వ ఉద్యోగంలో చేస్తున్న సేవలకు అవార్డులు రావడం ఎంతో గౌరవమని మండల విద్యాశాఖ అధికారి ఎల్. రాంబాబు అన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి జనవరి 26 రిపబ్లిక్ డే రోజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం మండల విద్యాశాఖ అధికారి ఎల్ రాంబాబు, పిఆర్‌టియు యూనియన్ నాయకులు వేంపాటి తలుపులు, పిఆర్టియు యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు కలిపి జ్యోతికి, దుస్సాలువ కప్పి సన్మానించి, అభినందనలు తెలియజేశారు. అంతితభావంతో పనిచేసిన ఏ ఉద్యోగికైనా ఏదో ఒక రోజు గుర్తింపు వస్తుందనడానికి ఇది నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి. పంతులు బాబు, కె వాసంతి, ఈ సతీష్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్తీ లడ్డుపై జగన్ రెడ్డి ఎదురుదాడి సిగ్గుచేటు - మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు పరమ పవిత్రంగా స్వీకరించే ప్రసాదాన్ని కెమికల్స్‌తో 4 సంవత్సరాలు పాటు లడ్డూ తయారుచేసి భక్తుల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు ఆరోపించారు. శనివారం స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు చేత లడ్డు అంశాన్ని దర్యాప్తు చేయడానికి సిబిఐ సీట్ ను 5 సభ్యులతో నియమించి విచారణ చేపట్టి చార్జి సీట్‌లో లడ్డూలలో కల్తీ జరిగినట్టుగా కెమికల్స్ తో నెయ్యిని తయారు చేసి తిరుమలకు సరఫరా చేశారని, నివేదికలో స్పష్టం చేయబడిందని పేర్కొన్నారు. దీనిలో 39వ పేజీలో లడ్డులో జంతువు కొవ్వు ఉన్నట్లు రిపోర్టులో స్పష్టంగా ఉన్నప్పటికీ జగన్ రెడ్డి లడ్డులో నెయ్యి విషయం పక్కదారి పట్టించారని పేర్కొన్నారు. చంద్రబాబు అబద్దాలు చెప్పారని స్వామివారికి క్షమాపణ చెప్పాలని కోరడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డిపై మండిపడ్డారు. శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఏడుకొండలను రెండు కొండలుగా మార్చాలని ప్రయత్నం చేసినందుకు స్వామి వారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జగన్ రెడ్డి తండ్రికి శిక్ష వేసినప్పటికీ, జగన్ రెడ్డిలో మార్పు కనపడటం లేదని తిరుమల స్వామివారి ప్రసాదం లడ్డూలో కల్తీ జరిగినట్లుగా మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి స్వయంగా కల్తీ జరిగినట్లుగా ఒప్పుకుంటున్నారని, అలాగే తప్పు తెలుసుకున్న ఒక పోలీస్ అధికారి అక్రమంగా బోలె బాబా డైరీ ద్వారా పొందిన నగదును తిరిగి పోలీసులకు అప్పగించారని, అయితే ప్రసాదాన్ని కల్తీ చేయడంలో కీలకంగా వ్యవహరించిన జగన్ రెడ్డి బ్యాచ్ లో కించెత్తు పశ్చాతాపం లేకుండా 253 కోట్లు దోచుకొని కూడా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ, జగన్ రెడ్డి నీతిమాలి చర్యకు నిదర్శనమని సత్యనారాయణ అన్నారు. జోగి రమేష్ ఆర్కే రోజా ఒక సమావేశంలో స్వామివారికి అపచారం చేశామని స్వామివారి ఎటువంటి శిక్షకి గురికావాల్సి వస్తుందా అని భయాందోళనలో వారు స్వయంగా మాట్లాడుకున్న వీడియోలు వైరల్ అవుతున్నా యని, స్వామివారి లడ్డూలు కల్తీ జరిగినట్లుగా వైసిపి నాయకులు అంతర్గతంగా మాట్లాడుకుంటున్నారని, అయినప్పటికీ జగన్ రెడ్డి ఒంటెత్తి పోకడలతో స్వామి వారి భక్తులను, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడం జగన్ రెడ్డి అహంకారానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు కుప్పిలి జగన్ సాలాపు నాయుదు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న నేత్ర పరీక్షల్లో భాగంగా శనివారం చోడవరం బాలికొన్నత పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ దేవిడ్ వసంత కుమార్ ఆధ్వర్యంలో మొత్తం 426 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 52 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు పాల్గొని విద్యార్థులకు కంటి అద్దాలు అందజేశారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పప్పు శ్రీనివాస్, పార్థు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, వార్డు మెంబర్ పట్నాల సంతోష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కశింకోట గౌరమ్మ జాతరకు ఎంవిఆర్‌కు ఆహ్వానం



అనకాపల్లి, ఫిబ్రవరి7, ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధి కశింకోటలో గవర సామాజిక వర్గపు సభ్యులు ఈ నెల 14న నిర్వహించనున్న శ్రీ గౌరీ పరమేశ్వర మహోత్సవానికి విచ్చేయవలసిందిగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్)ను వేగి వెంకటరావు ఆధ్వర్యంలో ఆ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు, శనివారం వాళ్ళందరూ కలిసి ఎంవిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, వచ్చే శనివారం మా ప్రాంతంలో నిర్వహించే గైరమ్మ పండగకి తప్పకుండా విచ్చేయాలని కోరారు. గౌరీ సభ్యులతో పాటు ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి'

అనకాపల్లి, ఫిబ్రవరి 07, (ప్రభాతవార్త)

ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధి త సమస్యలను మరింత వేగవంతంగా పరిష్క రించే లక్ష్యంతో 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి' విధానాన్ని సంస్థ ప్రవేశపెడుతుంది అని అనకాపల్లి ఏపీఈపిడిసి ఎల్ పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ శనివారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించనున్న డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏఎస్ఆర్ పాడేరు, రాజమహేంద్రవరం, కాకినాడ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబరు 868840 0499 ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు. విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక వార్షికోత్సవం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 7, పభాతవార్త



మండల కేంద్రమైన ఎస్.రాయవరం గవరపేటలో వేంచేసి ఉన్న శ్రీవరసిద్ధి వినాయక 28వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు ఆలయం చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. భజన బృందాలతో భక్తి గీతాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నేడే ఉచిత మెగా వైద్య శిబిరం

ఎస్.రాయవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

తిమ్మాపురం గ్రామ యువతీ యువకుల ఆధ్వర్యంలో ఆదివారం గురు న్యూరో హాస్పిటల్ వారిచే న్యూరో ఆర్థోపెడిక్ మరియు జనరల్ పరీక్షలు. శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ వారి కిరణ్మయి ప్రాథమిక కంటి ఆసుపత్రి వారి శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్ అలాగే మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ రీచార్జ్ ఇన్స్టిట్యూట్ వారి క్యాన్సర్ పరీక్షలు, ఇతర గైనకాలజిస్ట్ పరీక్షలు ఉచితంగా చేయునని కమిటీ సభ్యులు తెలియజేశారు. చేసుకోవాలని వారు కోరారు.

## జోగుంపేటలో గౌరీ పరమేశ్వర ఉత్సవాలు



### మండల స్థాయి షెటిల్ టోర్నమెంట్ ప్రారంభం

గొలుగొండ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

జోగుంపేటలో శ్రీ గౌరీ పరమేశ్వర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గౌరీ పరమేశ్వరులను నిలిపారు. జోగుంపేటకు ఎంతో ప్రాముఖ్యతను తీసుకొచ్చిన గబిరమ్మ సంబరాలు యాదవ్ గురించి ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. రెండు రోజులు పాటు జరిగే ఉత్సవాల్లో యువతను ప్రోత్సహించే విధంగా మండల స్థాయి సెటిల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం మండల స్థాయి సెటిల్ టోర్నమెంట్ను టిడిపి అనకాపల్లి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు డాక్టర్ రాయపురెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జువ్వల లక్ష్మీ దేవుడు, మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, ఉప సర్పంచ్ లాలం చినబాబులు, యూత్ సభ్యులు హరీష్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ చిటికెల వరహాలు బాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని విద్యార్థులకు నూతన వస్త్రముల పంపిణీ

### బండారు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బండారు గోవిందరావు

నక్కపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామం బండారు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బండారు గోవిందరావు ఆధ్వర్యంలో 70 మంది తల్లితండ్రులు లేని విద్యార్థినీ విద్యార్థులకు అధిష్ట కానూరి, ఇషిత కానూరి, శ్రీధర్, యామిని కానూరి (కనెక్టికట్ అమెరికా) వారి సహకారంతో చినదొడ్డిగల్లు, ముకుంద రాజుపేట, తమ్మయ్యపేట, నెల్లిపూడి గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు లక్ష రూపాయలతో నూతన వస్త్రములు కొనుగోలు చేసి బండారు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బండారు గోవిందరావు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## పొగాకు రహిత సమాజానికి అందరూ కలిసికట్టుగా నడుంబిగించాలి : నిర్మల కుమారి

ఎలమంచిలి ఫిబ్రవరి 07 ప్రభాతవార్త



పట్టణములోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా పొగాకు నియంత్రణ బోర్డు కన్వీనర్ నిర్మలకుమారి విద్యార్థులకు అవగాహణా కార్యక్రమం నిర్వహించారు. హెచ్. ఎం. వై వి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పొగాకు వాడకం అనర్థాలు, అనే అంశం మీద యలమంచిలి, ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలా కుమారి మాట్లాడుతూ పొగాకు రహిత సమాజానికి అందరం కలిసి కట్టుగా నడుం బిగించి పోరాడాలని పిలుపునిచ్చారు. పొగాకు మహమ్మారి కారణంగా, ఎన్నో జీవితాలు, కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోతున్నాయని, అలాంటి వాటి జోలికి పోకుండా విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజు, మూడు మండలాలు నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్

కసింకోట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



చారిత్రాత్మక దేశభక్తి గీతం "వందేమాతరం" 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్- 2026" కార్యక్రమంలో భాగంగా, శనివారం విశాఖపట్నం నుండి కాకినాడ వరకు సాగుతున్న సైకిల్ ర్యాలీ కశింకోట పోలీస్ స్టేషన్ పరిధి గుండా విజయవంతంగా కొనసాగింది. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐలు కె.లక్ష్మణరావు, పి.మనోజ్ కుమార్ పాల్గొని, కేంద్ర భద్రత సిబ్బందితో కలిసి ర్యాలీకి మద్దతు అందించారు. ర్యాలీ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా సమాజ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని తెలిపారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, యువత ఉత్సాహంగా స్పందించి పోలీస్ శాఖ, కేంద్ర భద్రత సిబ్బంది కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు.

## మండల పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ పార్టీ



ఎస్.రాయవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. విద్యార్థినిలు పలు నృత్యాలు పాటలు డాన్సులు ఆకట్టుకున్నాయి. పదో తరగతి విద్యార్థినిలకు 9వ తరగతి విద్యార్థినిలకు సెండ్ ఆఫ్ చెప్పారు. విద్య నేర్పిన ఉపాధ్యాయుల ఆశీర్వాదములు తీసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీసం ప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతిలో నూటికి నూరుశాతం పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులుగా మాకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఉన్నత చదువులుతో పాటు ఉన్నత విలువలు కాపాడుకోవాలని ఆయన ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అపరాలు సాగు లో సమగ్ర పంట యాజమాన్యం పాటించాలి : వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలో సుమారు 1175 ఎకరాల్లో అపరాలు సాగు అవుతుందని శనివారం ఉద్దండపురం, దోసలపాడు గ్రామాల్లో అపరాలు సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమము నిర్వహించిన సందర్భంలో వ్యవసాయ అధికారుల ప్రసాద్ తెలియజేశారు. రైతులకు అపరాలులో యాజమాన్య పద్ధతులు గురించి పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఎకరాకు పసుపు రంగు, జిగురు అట్టలు 10 నుంచి 15 వరకు పొలంలో కట్టడం ద్వారా రసం పీల్చు పురుగుల ఉధృతిని లెక్కించవచ్చునని, తొలి 20 రోజుల లోపు లీటరు నీటికి 5 మిల్లీ లీటర్ల చొప్పున వేప నూనె పిచికారి చేయడం ద్వారా చీడపీడలు పొలంలోకి రాకుండా కాపాడుకోవచ్చు అని వివరించారు. పేనుబంక లేదా తామర పురుగులు ఆశించినప్పుడు ఆకులు ముడతలు పడి కనిపిస్తాయి అని వివరించారు. ఆకుముడత పురుగు లేదా పూత పురుగు ఆశించిన పుడు ఎసిఫేట్ పొడి మందు ఎకరాకు 300 గ్రాములు లేదా మోనోక్రోటోఫాస్ మందు 360 ఎం ఎల్ పిచికారి చేస్తే రసంపీల్చు పురుగులతో పాటుగా, ఆకుముడత పురుగును కూడా నియంత్రించుకోవచ్చు అని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరాంట్రినిలిప్రోల్ లేదా ఫ్లూబెండమైడ్ ఎకరాకి 60 మిల్లీ లీటర్ల చొప్పున వాడటం ద్వారా అధికంగా ఉన్న పురుగును నియంత్రించుకోవచ్చు బూడిద తెగులు లేదా తుప్పుతెగులు ఆశించినపుడు లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున మాంకోజెబ్ లేదా 2 మిల్లీలీటర్ల చొప్పున హెక్సాకోనజోల్ కలిపి పిచికారీ చేయడం ద్వారా నియంత్రించుకోవచ్చుపంట చివరి దశలో నీటి ఎద్దడి గమనించినట్లయితే ఎకరాకి ఒక కిలో పొటాషియం నైట్రేట్ (13-0-45) పిండె దశలో పిచికారి చేయడం ద్వారా నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని వివరించారు. రైతులకు సూక్ష్మ లోపము ఉన్న రైతులకు 100% రాయితీపై వర్మీ కంపోస్టు, 50% రాయితీ పై కలుపు తీసుకునే కొనో వీడర్లు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు పంటల పంటల సరళి బట్టి యూరియా వాడకంతో పాటు అవసరం మేర వాడాలని సూచించారు. ఏఈఓ సత్యనారాయణ,సాయి గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రశాంతి, లావణ్య, శిరీష, పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన వీసం



అడ్డు రోడ్డు, ప్రభాతవార్త

మాజీమంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో శనివారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాపు నాయకులతో కలిసి గుంటూరులో ఉన్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆ కుటుంబానికి కాపులంతా అండగా ఉంటారని ధైర్యం చెప్పారు.

## రాజవొమ్మంగి ఉపాధ్యాయుడుకి ఉత్తమ గురూజీ అవార్డు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయులు మిరియాల కొండ బాబు ఉత్తమ గురూజీ అవార్డును అందు కొన్నారు. శనివారం వడ్డాది చోడవరంలో జరిగిన 8వ జాతీయ స్థాయి చిత్ర కళా వారోత్సవాల్లో ముఖ్య అతిధి చోడవరం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గీతా లక్ష్మీ చేతులు మీదుగా ఈ అవార్డును కొండబాబు అందు కొన్నారు. ఈ చిత్రలేఖన పోటీల్లో విశాఖపట్నం, శ్రీకాకుళం, హైదరాబాద్, గవరవరం, చెన్నై, నంద్యాల, మచిలీపట్నం ప్రాంతాలకు చెందిన చిత్రకారులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు

### ఇంటి పన్ను వసూళ్లను సత శాతం పూర్తిచేసిన ఐదుగురు పంచాయతీ అభివృద్ధి అధికారులకు ప్రశంసా పత్రాలను అందించిన పంచాయతీరాజ్ కమిషనర్ వి ఆర్.కృష్ణ తేజ మైలవరపు

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఐదుగురు పంచాయతీ అభివృద్ధి అధికారులువిధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆయా పంచాయతీల్లో సతశాతం ఇంటి పన్నులను వసూలు చేసి మంచి ప్రతిభను కనబరిచినందుకుగాను ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను పంచాయతీరాజ్ కమిషనర్ వి ఆర్ కృష్ణ తేజ మైలవరపు అందించారు. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా, పోలవరం జిల్లాలు ఈ మూడు జిల్లాలకు కలిపి ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ అభివృద్ధి అధికారుల తో ఐ వి ఆర్ ఎస్ కాల్స్, ఇంటి పన్నులు వసూళ్లపై శనివారం పంచాయతీరాజ్ కమిషనర్ వి ఆర్ కృష్ణ తేజ మైలవరపు విశాఖలోని వి ఎం ఆర్ డి ఏ చిల్డ్రన్స్ ఎరీనా థియేటర్లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. ముంచంగిపుట్టు మండలంలో మనసపుట్టు పంచాయతీలో చెట్టి. సత్య ప్రకాష్, వనబసింగి పంచాయతీలో ఢిల్లీ. ప్రవీణ్ కుమార్, కరిముక్కు పుట్టు పంచాయతీలో ఏడిఎస్. ఫణీంద్ర, బాబుసాల పంచాయితీలో ఏ జి ఎస్. సత్య రంజన్, బూసి పుట్టు పంచాయతీలో మగ్రిచెట్టు. గలీత్, అనే ఐదుగురు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఆయా పంచాయతీలో సతశాతం ఇంటి పన్ను వసూలు చేయడమే కాకుండా విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేసే మంచి ప్రతి పని కనబడచడంతో వీరికి ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలను పంచాయతీరాజ్ కమిషనర్ వి ఆర్ కృష్ణ తేజ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలను అందించాలని ఈనెల 15వ తేదీలోగా పూర్తిస్థాయిలో నీటి పన్ను వసూలు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఆర్టీసీ బస్సులో మహిళలకు కేటాయించిన సీట్లలో నీటి గొట్టాల సర్దుబాటు

### బస్సు టాప్ పై ఖాళీగా ఉన్న బస్సులోపలే లగేజీ పెట్టడంసరికాదని మహిళల మండిపాటు -తీరు మార్చుకొని అనకాపల్లి డిపో బస్ డ్రైవర్, కండక్టర్



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అనకాపల్లి నుండి జోలాపుట్టు ఆర్టీసీ బస్సులో శనివారం మహిళలకు కేటాయించిన సీట్లలో నీటి గొట్టాల సర్దుబాటు చేయటంతో కూర్చోవాటనికి వీలులేక గత్యం తరం లేక గంటల తరబడి నిల్చోని కొందరు ప్రయాణం సాగించారు. బస్సు కిటికీలపై తాటి కాయంత అక్షరాలతో వ్రాయటం తప్ప ఆచరణలో శూన్యమని, ఇదేనా సంప్రదాయం అంటూ మహిళలు మండిపడ్డారు. బస్సు టాప్‌పై ఖాళీ ఉన్నపటికీ నిబంధనలకు విరుద్ధంగా డ్రైవర్ కండక్టర్ బస్సు నెంబర్ ఏపీ 35జెడ్0095 లోపల పొడవైన నీటి గొట్టాల (లగేజి) పెట్టించటం సరికాదని పలువురు ప్రయాణికులు అవేదన వ్యక్తం చేశారు. ఇవే కాకుండా పార్సల్స్ బుక్ చేసినప్పుడు హమాలీలు అధిక సొమ్మును బస్సులు చేస్తున్నారని, పార్సిల్ బుక్ చేసుకుంటే వచ్చిన తర్వాత మరల కొంత సొమ్మును వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బుకింగ్‌లో ఒక బాక్స్‌కి ఆర్టిసికి 60 రూపాయలు చెల్లిస్తే హమాలీలకు 350 రూపాయలు చెల్లించాల్సి వస్తుందనీ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. గత వారమే అనకాపల్లి డిపో ఆర్టీసీ బస్సు ఆపకపోవడంతో డ్రైవర్‌పై కొంతమంది మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన వార్త పత్రికల్లో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అనకాపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ తగుచర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బాలిక ఆత్మహత్య



అనంతగిరి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలోని గుమ్మకోట పంచాయితీ పుతీకవలస గ్రామానికి చెందిన పాడి రాములమ్మ 16 గ్రామ సమీపంలోని జీడితోటలోని చెట్టుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ కే.శంకరరావు తెలిపిన వివరాలు ప్రకారం బాలిక శృంగవరపుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ప్రాక్టికల్స్ హాజరు కాకపోవడం పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలోని భయాందోళనకు గురై శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. శనివారం ఉదయం గ్రామ సమీపంలో గల జీడి తోటవద్ద చెట్టుకు ఉరివేసుకుని బాలిక ఉండటం చూసిన స్థానికులు కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ కే.శంకర రావు సంఘటన స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎస్ కోట ఏరియా ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ప్రభుత్వ సేవలపై ప్రజా అసంతృప్తి - నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు

పాడేరు,ఫిబ్రవరి7ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలు,సేవలపై క్షేత్రస్థాయిలో ప్రజల నుండి వస్తున్న ప్రతికూల స్పందనపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నిర్వహించిన ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ కాల్స్ ద్వారా సేకరించిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశంలో పలు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఐవీఆర్ఎస్ కాల్స్ పర్యవేక్షణ కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. దీనికి నోడల్ ఆఫీసర్లుగా డీఆర్ఓ అంబేద్కర్ ఆర్డీవో ఎం వి ఎస్ లోకేశ్వరరావు నియమించడం జరిగింది. సచివాలయాలు, హాస్పిటల్ సేవలు, సివిల్ సప్లైస్, రెవెన్యూ ముఖ్యంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు, మ్యుటేషన్లు, వంటి విభాగాల్లో ప్రజలు అసంతృప్తిగా ఉన్నట్లు సర్వేలో తేలింది. తక్కువ రేటింగ్ వచ్చిన శాఖల క్షేత్రస్థాయి సిబ్బందిపై, పర్యవేక్షణలో విఫలమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విధుల్లో అలసత్వం వహిస్తే వెనకాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధింత నోడల్ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు అందే సేవల్లో ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడటమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

### అత్యవసర మందుల, రక్త నమోనాల తరలింపు పంపిణీలో

## సిహెచ్‌సి, పీహెచ్ సీలకు డ్రోన్లు వినియోగం

### ఆసక్తిగా తిలకించిన వారపు సంతకు వచ్చిన ప్రజలు

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ఏజెన్సీ మారుమూల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అత్యవసర మందులు, రక్త నమూనాలు జిల్లా ఆసుపత్రి కు తరలించేందుకు మెడికల్ డ్రోన్లను ప్రభుత్వం వినియోగంలోకి తీసుకువచ్చింది. అందులో భాగంగా గడిచిన కొద్ది రోజులుగా అల్లూరి జిల్లాలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ డ్రోన్ ల ద్వారా అత్యవసర మందులను రక్త నమోనాలను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించడం. అక్కడి నుండి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అత్యవసర మందులను ఈ డ్రోన్ల ద్వారా తరలిస్తున్నారు. అయితే శనివారం పాడేరు జిల్లా ఆసుపత్రి నుండి ముంచంగిపుట్టు సిహెచ్ సి మైదానంలో దిగేందుకు డ్రోన్ గాల్లో చక్కర్లు కొట్టడం, ఆ డ్రోన్ కూడా విమానాన్ని పోలి ఉండడంతో అప్పటికే వారపు సంత మొదలవడంతో గిరిజన ప్రజలందరూ హెలికాప్టర్, విమానం వచ్చిందేమోనని ఆసక్తిగా తిలకించి పి హెచ్ సి లో దిగడంతో ఒక్కసారిగా పరుగులు తీసి మెడికల్ డ్రోన్‌ను తిలకించారు. అయితే మెడికల్ డ్రోన్ విభాగంలో పనిచేస్తున్న వారిని వివరాలు కోరగా ప్రస్తుతం అల్లూరి జిల్లా ఏజెన్సీలో నాలుగు మెడికల్ డ్రోన్లు ప్రతిరోజు తిరుగుతున్నాయని, ముంచంగిపుట్టు, అరకు, సుంకరమెట్ట, తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి అత్యవసర రక్త నమూనాలను జిల్లా ఆసుపత్రికి చేరవేసి పరీక్షల అనంతరం రెండు గంటల తర్వాత మళ్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్లడ్ రిపోర్ట్స్ తిరిగి తీసుకువస్తుందని డ్రోన్ విభాగంలో పనిచేస్తున్న వారు తెలిపారు.

## వనకరాయిలో చట్టాలపై అవగాహన



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

వనకరాయి గ్రామంలో జడ్డంగి ఎస్.ఐ చినబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గంజాయి నిరోధక చర్యలు, రోడ్డు భద్రత అవగాహన, మహిళలపై జరిగే నేరాల నివారణ, సైబర్ మోసాలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి కేసుల్లో ఇరుక్కొంటే చట్టపర మైన కఠిన శిక్షలు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడద న్నారు. వేగ నియంత్రణ పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే జరుగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. సైబర్ మోసాలపై మాట్లాడుతూ అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. ఏవైనా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఎస్.ఐ చినబాబు, కానిస్టేబుల్ లు ప్రసాద్ రెడ్డి, జయరాందొర, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ బిజెపి పాలనలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి

### పాంగి రాజారావు ఎస్టీమోర్చ రాష్ట్ర అధ్యక్షులు

చింతూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి జరుగుతుంది అని, త ద్వారా గిరిజన గ్రామాల అభివృద్ధి దూసుకుపోతుందని, దేశంలో ప్రథమ పౌరురాలిగా రాష్ట్ర పతిగా ద్రౌపతి మురుముని నియమించటం, ఒరిస్సా,ఛత్తీస్గ డ్ రాష్ట్రాలకు ఎస్టీలను ముఖ్యమంత్రులుగా నియమించటం ద్వారా గిరిజన ప్రజలకు బిజెపి చేరువు అవుతుందని బిజెపి గిరిజన మోర్చా ఏపీ అధ్యక్షులు పాంగి .రాజారావు అన్నారు. శనివారం చింతూరులో జరిగిన బిజెపి నాలుగు మండలాల కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం,రోడ్లు సమాచార, రంగంలో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని ఆయన అన్నారు. ఈ సమావేశములో ఎక్స్ ఎమ్మెల్యే బీజేపీ ఎస్టీ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు కెవివి సత్యనారాయణ రెడ్డి,రాష్ట్ర పార్టీ కార్యదర్శి .స్వప్న కుమారి, ఎస్టి మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యులు .ప్రదీప్ ,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు .జి జి య రాణి. పార్టీ సీనియర్ నాయకులు ఊయిక బుల్లి కొండలుదొర. బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు .పాయం. వెంకయ్య పార్టీ సీనియర్ నాయకులు .కారం. ధారయ .డివిఎస్ .రమణారెడ్డి (చిట్టిబాబు). బోళ్ళ. ప్రసాద్ నాలుగు మండలాల .అధ్యక్షులు కరక .పవన్ కుమార్ .బట్ట .లక్ష్మయ్య రాజు. ముత్యాల .రాంబాబు .మోడం. సతీష్ కుమార్ నాయక్. ఊయిక.రత్తయ్య కట్టం.మత్తయ్య.. సోంది .నాగేశ్వరావు తుర్ర వెంకటనారాయణ .ఊయిక శంకరయ్య. తురం అశోక్. గొంది కృష్ణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దాతలు సహకారంతో విద్యాంజలి లక్ష్యం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



ప్రభుత్వ విద్యాభివృద్ధి దాతలు, ఉద్యోగులను భాగస్వాములను చేయడమే విద్యాంజలి 2.0 లక్ష్యమని రాజవొమ్మంగి యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణదొర అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయ సమావేశహాలులో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్లతో విద్యాంజలి 2.0 పై సమావేశం జరిగింది. పాఠశాలల్లో మౌళిక సౌకర్యాలపై దాతలు ఇచ్చే సహకారాన్ని ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని యం.ఇ.ఓ అన్నారు. శేఖరబాబు మాట్లాడుతూ 1,2 తరగతులకు జి. ఎఫ్ లైన్ 75 రోజులు బోధనలో వారి విద్యా ప్రమాణాల పరిశీలన చేయాలన్నారు. యం.ఇ.ఓ కె.వి.వి. సత్యనారాయణదొర, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, సతీష్, ఆదినారాయణ రెడ్డి, అన్ని పాఠాశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల ఆలయాన్ని సందర్శించిన బంగార్రాజు



భోగాపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతాంగం సంక్షేమం సాధించాలని, నెల్లిమర్ల నియోజకవర్గం ప్రజలందరికీ శాంతి, సౌఖ్యాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## మిమ్స్ లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమం

### ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ -వైద్య విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



నెల్లిమర్ల లోని మిమ్స్ వైద్య కళాశాలలో పెథాలజీ విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని' అత్యంత ఘనంగా నిర్వహించారు. క్యాన్సర్ పట్ల అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపు లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం విద్యార్థుల కు వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్, క్యాన్సర్ అపోహలపై అవగాహన కల్పించేలా 'మీమ్స్' పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు.

### ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

పాథాలజీ విభాగంతో పాటు గైనకాలజీ , జనరల్ సర్జరీ, రేడియాలజీ విభాగాలు సమన్వయంతో ఉచిత స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించాయి. ఇందులో భాగంగా గైనకాలజీ విభాగం వైద్య సిబ్బంది గర్భాశయ క్యాన్సర్ గుర్తింపు కోసం 'పాప్ స్మెర్' పరీక్షలు నిర్వహించారు. ఈ ఎన్ టి వైద్య సిబ్బంది నోటి, గొంతు క్యాన్సర్ కోసం 'లారింగోస్కోపీ' పరీక్షలు నిర్వహించారు.రేడియాలజీ, సర్జరీ విభాగం వైద్య సిబ్బంది రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు సంబంధించిన 'మమ్మోగ్రఫీ' క్లినికల్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. విశాఖపట్నం ఒమేగా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ రేడియేషన్, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ బెల్లాల రవిశంకర్ 'క్యాన్సర్: మీరు తెలుసుకోవలసిన విషయాలు అనే అంశంపై ప్రత్యేక ప్రసంగం చేశారు. క్యాన్సర్ను ప్రారంభదశలో గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి ఎలా తప్పించుకోవచ్చో ఆయన వివరించారు. మిమ్స్ యాజమాన్య ప్రతినిధులు, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ లీలల కు బలైపోయాం.. ఆదుకొని న్యాయం చేయండి.. కర్లాం రైతుల మొర...

చీపురుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగస్తులు చేసిన అక్రమ లీలలకు తాము భూములను పోగొట్టుకొని రోడ్డున పడ్డామని చీపురుపల్లి మండలంలోని కర్లాం గ్రామానికి చెందిన పలువురు రైతులు శనివారం నాడు మొరపెట్టుకున్నారు. రెవెన్యూ లీలలు కారణంగా ఏళ్ల తరబడి తాము సాగు చేసుకుంటున్న భూములు వేరొకరు పేరుతో రిజిస్ట్రేషన్లు జరిగిపోగా కర్లాం సొసైటీ నుండి సుమారు 15 లక్షల రూపాయలు అదే భూమిపైన రుణాలు తీసుకొని తమకు తీరని నష్టం కలిగించారంటూ కర్లాం గ్రామానికి చెందిన రైతులు సేనపతి సూర్యనారాయణ, కొమ్ము గవరయ్య ,వీరభద్రుడు, బాలి రామునాయుడు, బాలి అప్పారావు తదితర రైతులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. కర్లాం గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం 76 సర్వే నెంబర్లు 21 ఎకరాలు భూమి ఉండగా వాటిలో సేనపతి గరికమ్మ పేరుతో 50 సెంట్లు కొమ్ము పైడమ్మ పేరుతో 66 సెంట్లు బాలి పాపినాయుడు పేరుతో 50 సెంట్లు రిజిస్ట్రేషన్ లను 1980లో దాట్ల వెంకట గోపాలకృష్ణ దగ్గర నుండి తాము కొనుగోలు చేసుకున్నామని రైతులు వివరించారు. ఇప్పటికీ తమ వద్ద రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయని వాటిని ప్రదర్శించారు. అప్పటినుండి ఆ భూములను తామే సాగు చేసుకుంటున్నామని రైతులు వివరించారు. ఇదిలా ఉండగా ఇటీవల అదే భూములు పైన రుణాల కొరకు కర్లం పిఏసిఎస్ ను ఆశ్రయించగా ఆ భూములు మీ పేరుతో లేవు. గుర్తిముక్కల నాగమణి పేరుతో రిజిస్ట్రేషన్ చేయబడింది అంటూ సంబంధిత అధికారులు తెలియజేయడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది అంటూ రైతులు వాపోయారు. 1980లో రిజిస్ట్రేషన్ ప్రకారం తమకు లభించిన భూములను 2024 సెప్టెంబర్ ఐదున విజయనగరానికి చెందిన గొట్టిముక్కల నాగమణి పేరుతో జిసేడ మండలం గడ్డకంచరాం గ్రామానికి చెందిన తిరువూరు సూరీడమ్మ వారసత్వ ధ్రువీకరణ పత్రంతో రిజిస్ట్రేషన్ చేశారని రైతులు వివరించారు. తిరువూరు సూరీడమ్మ పేరుతో ఉన్న భూమి ఆమెకు ఎక్కడినుండి దాఖలు పడినది రికార్డులు లేకపోయినప్పటికీ రెవెన్యూ లీలలతో వన్ బీన్ సృష్టించి విజయనగరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తమ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిపారని రైతులు వాపోయారు. చీపురుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో గతంలో పనిచేసిన రాజారావు సంతకాలతో వన్ వీళ్లను సృష్టించి సంబంధిత విఆర్వో ఆనంద్ రావు స్థాయి నుండి డిప్యూటీ తాసిల్దార్ వరకు రెవెన్యూ లీలలతో లక్షలాది రూపాయలు వసూలు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారని రైతులు ఆరోపించారు. ఇదిలా ఉండగా అదే భూములపైన సుమారు 15 లక్షల రూపాయలను 2025 నవంబర్ నెలలో కర్లాం పిఏసిఎస్ నుండి రుణాన్ని కూడా పొందారని రైతులు వివరించారు. భూమిపైన కష్టపడి పనిచేసి బ్రతుకుతెరువు కోసం జీవిస్తున్న తమకు ఇటువంటి రెవెన్యూ లీలలు తెలియవని రైతులు వాపోయారు. ప్రస్తుతం అదే భూములపైన రుణాల కొరకు కర్లాం సొసైటీని సంప్రదించగా జరిగిన బాగోతం బయటపడిందని రైతులు వివరించారు. ప్రస్తుతానికి మూడు ఎకరాల 11 సెంట్లు సంబంధించి తాము మాత్రమే బాధితులుగా బయటపడ్డామని అధికారులు సుదీర్ఘ పరిశీలన జరిపితే మరిన్ని అవినీతిలలో బయటపడతాయంటూ రైతులు సూచించారు. సంబంధిత రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి తమకు జరిగిన అన్యాయం పట్ల పరిశీలన జరిపి న్యాయం జరిపి లక్షలాది రూపాయలు లంచాలు తీసుకున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలంటూ రైతులు కోరుతున్నారు. వివరణ... ఈ సంఘటనకు సంబంధించి చీపురుపల్లి తాసిల్దార్ డి .ధర్మరాజును వివరణ కోరగా కర్లాం రైతుల భూ సమస్య తన దృష్టికి రాలేదని ఆయన వివరించారు. రైతులు రెవెన్యూ అధికారులు ఆశ్రయిస్తే పూర్తి పరిశీలన జరిపి రైతులకు న్యాయం చేస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

## కార్టూన్లు సమాజాన్ని చైతన్య పరుస్తాయి - దానా మాస్టర్

రామభద్రపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "నో స్కూల్ బ్యాగ్ డే" (శనివారం) సందర్భంగా కవి, రచయిత, కార్టూనిస్ట్, ఆ పాఠశాల సోషల్ టీచర్ కిలపర్తి దాలినాయుడు(దానా) పాఠశాలలో కార్టూన్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయ , మండల విద్యాశాఖ అధికారి-1 తిరుమల ప్రసాద్ ప్రారంభించారు. తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ కార్టూన్ సమాజాన్ని చైతన్య పరుస్తాయని ఒక్కొక్క కార్టూను వంద పేజీల సమాచారాన్ని ఇవ్వగలదని "ఈ సందర్భంగా దానా మాస్టారి కార్టూన్లను వ్యాఖ్యానించారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల నరికివేత, ప్లాస్టిక్ కాలుష్యం, శబ్ద కాలుష్యం, వంటి అంశాలపై కార్టూన్లను ఉపాధ్యాయులు విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా "దానా మాస్టర్" మాట్లాడుతూ"తనకు పదొవ తరగతి నుండే ఈ అభిరుచి ఉందని దానిని సాధన చేయడానికి మూడు సంవత్సరాలు కాలం పట్టిందని తెలిపారు. తొలి తరంలో ఇండియన్ ఇంక్, క్రోక్ విల్ తో ప్రత్యేకమైన సైజులో గీయవలసి వచ్చేదని, ఇప్పుడు బ్లాక్ జల్ పెన్ తో గీచి కార్టూన్ వేయవచ్చని తెలిపారు. అలాగే పాఠ్యాంశ బోధనలు చిత్రాలను, కార్టూన్లను గీచి పాఠం చెప్పడం తన బోధనలో భాగమని "దానా"మాస్టారు అన్నారు. ప్రదర్శన తిలకించిన ఉపాధ్యాయులు విద్యార్థులు, దాలినాయుడు మాస్టర్ కి అభినందనలు తెలియజేశారు.

## అవంతీస్ ఇంజనీరింగ్ కళాశాలలో 9 నుండి సాంకేతిక నైపుణ్యత పై శిక్షణ

గరివిడి ఫిబ్రవరి,7 ప్రభాత వార



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 9 నుండి మార్చి 4 వరకు స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా సాంకేతిక నైపుణ్యత పై 20 రోజులు పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమ ల సంస్థ సౌజన్యం, జె ఎన్ టి యు గురజాడ(విజయనగరం),గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో పిన్ టెక్స్ కంపెనీ ప్రతినిధులు 20 రోజులు శిక్షణాతరగతులు చేపట్టనున్నా రని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థుల ను ప్రాక్టికల్ ఎక్సపోజర్,వ్యాపార నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఎంట్ర ప్రెన్యూర్ షిప్ ,స్కిల్ డవలప్ మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని అన్నారు .అలాగే అత్యాధునిక సాంకేతికత తో కూడిన డేటా సైన్సు పై శిక్షణ నిర్వహిస్తామన్నారు.శిక్షణ కు సంబంధించిన మరిన్ని వివరాలకు9502806557 నెంబరు కి సంప్రదించాలని ఆయన కోరారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనా ధికారి గరికపాటి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు మృతి



దత్తి రాజేరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ల్లమండలంలోని చౌదంతివలస గ్రామ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడిగా పనిచేస్తున్న కిల్లాడ రమేష్ (33) గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఇంటి వద్ద మృతి చెందాడు ఆయనకు భార్య దివ్య 3 సంవత్సరాలు వయసుగల కుమారుడు రిత్విక్ తల్లి తౌడమ్మ తండ్రి రాములు ఉన్నారు కుటుంబాన్ని పోషించిన భర్త దూరమవడంతో భార్య కొడుకుని ఎలా పోషించాలని కన్నీరు మున్నేరై ఆపడం ఎవరి తరం కాలేదు అన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిన మొదటి నుంచి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేసి ఉపాధి కూలీలకు సేవలందించి అందరి దగ్గర మంచిగా ఉండేవాడిని ఉండేవాడని ఆయన మరణ వార్త వినగానే గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఆయన మృతి దేహానికి తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు పరామర్శించి నివాళులర్పించారు

## ఎం. వి. జి. ఆర్. కళాశాలలో 9 నుంచి నైపుణ్యం, వ్యాపారోన్నతి అభివృద్ధి కార్యక్రమం

విజయనగరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

యువత, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నైపుణ్యాలను అందించేందుకు మహారాజా విజయరామ గజపతి రాజు ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 9వ తేదీ నుంచి 20 రోజుల పాటు నైపుణ్య, వ్యాపారోన్నతి అభివృద్ధి కార్యక్రమం శనివారం నిర్వహించనున్నారు . ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ కేంద్ర ప్రభుత్వ ర్యాంప్ పథకం ఆధ్వర్యంలో, జేఎన్టీయూ గురజాడ విజయనగరం నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమం ద్వారా పాల్గొనే విద్యార్థులు యువతకు ప్రయోగాత్మక శిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు, వ్యాపారోన్నతి దృక్పథం వంటి అంశాలపై అవగాహన కల్పించ బడుతుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఇది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవడానికి, ఉద్యోగ నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం ఈ నెల 9 నుండి మహారాజా విజయరామ గజపతి రాజు ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల ప్రిన్సిపాల్-ఎం.వి.జి.ఆర్ డా. వై.ఎం.సి శేఖర్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎం.వి.జి.ఆర్ విద్యార్థులు తమ నైపుణ్యాలను వ్యవస్థాపక మనస్తత్వాన్ని బలోపేతం చేసుకోవడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కారించాలని ఎమ్మార్వోకు వినతి

సాలూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ప్రభుత్వం వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడి పరిష్కారించే దిశగా జరగబోవు అసెంబ్లీ సమా వేశాలలో కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. అందులో భాగంగా శనివారం సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో వీఆర్ఏలు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు వీఆర్ఏ లకు 11వేలు జీతం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నా రని ఇంకా తెలంగాణ రాష్ట్రంలో సర్వీస్ రూల్స్ అమల్లో కి తెచ్చి వీఆర్ఏ సేవలను గుర్తించిందని తెలిపారు. అలాగే అర్హత కలిగిన వారికి అనేక డిపార్ట్మెంట్లలో ఉద్యోగం ప్రమోషన్ ఇవ్వాల్సి ఉన్న పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. అంతేకాకుండా డి.ఏ. జీతంతో కలిపి చెల్లిం చాల్సి ఉన్న ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని పలు సమస్యలు క్లారిటీ ఇచ్చారు. నాయకులు నరేష్, హేమసుందర్,కృష్ణ,పవన్ కుమార్,రమేష్,దమయంతి,రాజమాణిక్యం,పరమేష్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించి దళితులకు న్యాయం చేయండి

### రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ నెంబర్ రావాడ సీతారాంకు దళితుల మొర..

చీపురుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో దళితులకు జరుగుతున్న అన్యాయాల పట్ల రాష్ట్ర ఎస్సీ కమిషన్ దృష్టి సారించి పరిష్కరించాలని పలువురు దళిత సంఘాల నాయకులతో పాటు దళితులు రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ నెంబర్ రావాడ సీతారాముకి శనివారం నాడు చీపురుపల్లి మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో వినత పత్రాలు అందజేశారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని దళితులకు అనేక చోట్ల కుల వివక్షత పేరుతో జరుగుతున్న దాడులను కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆయనకు ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ కు సంబంధించి 16 సెంట్లు భూమిని ఆక్రమించుకొని అన్యక్రాంతంగా అనుభవిస్తున్నారని దీనిపైన పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదంటూ దళిత సంఘాల నాయకులు ఆయనకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా దళిత నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేకుండా కష్టాలు ఎదుర్కొంటున్నప్పటికీ ఇటువంటి అవకాశాలు కల్పించలేదంటూ పలువురు దళిత సంఘాల నాయకులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. చీపురుపల్లి పట్టణంలోని అంబేద్కర్ భవనం కొరకు కేటాయించిన స్థలాన్ని సైతం కొంతమంది కబ్జాదారులు వశపరచుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటల అప్పారావుతోపాటు, దళిత సంఘాల ప్రతినిధి మిరియాల కృష్ణారావు సారథ్యంలో పలువురు దళితులు కమిషన్ మెంబర్ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, ఎంపీడీవో ఐ సురేష్, తాసిల్దార్ డి ధర్మరాజు, పలువురు దళిత సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి పంటల దిశగా ఆలోచనలు చేయాలి .. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

కురుపాం, ఫిబ్రవరి 7ప్రభాత వార్త



రైతులు సంఘాలుగా ఏర్పడాలని, మరింత ఆదాయం పెరిగేలా, అధిక ఆదాయం వచ్చే దిశగా రైతులు గ్రామాలను, జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఆకాంక్షించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, విత్తనం నుంచి విక్రయం వరకు ఆర్థికంగా చేయూతనిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం కురుపాం మండలం రస్తకుంటుభాయి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'కిసాన్ మేళా' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిలుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ ఒకచోట చేరి, వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధిపై చర్చించుకునే వేదిక కిసాన్ మేళా అని గుర్తుచేశారు. ఇతర గ్రామాలతో పాటు జిల్లా, రాష్ట్రం, దేశంలో వ్యవసాయ రంగంలో జరిగే మార్పులు, సాధించిన విజయాలపై తెలుసుకునేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. రైతు బజార్లు, వరి, మొక్కజొన్న పంటలకు మద్దతు ధర, జీడి మామిడిని కొనుగోలు చేయడానికి వాల్యూయాడెడ్ ఫ్యాక్టరీని పెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందుల్ని ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా మీ గ్రామంలోనే అందించేలా ఏర్పాటు చేసిందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను విప్ తో కలిసి పరిశీలించి, శాస్త్రవేత్తలతో చర్చించారు. వ్యవసాయ శాఖ రూపొందించిన బ్రోచర్లను కలెక్టర్ అతిధులు, అధికారులతో కలిసి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని కిసాన్ మేళా కార్యక్రమంలో చెప్పారు. శాస్త్రవేత్తలు సూచించిన పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి, మెరుగైన రాబడి సాధించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నాయని, రైతులందరూ వీటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ వంటి కార్యక్రమాల్లో ముందుగా స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ వంటి పథకాలతో పాటు విత్తనం నుంచి పంట విక్రయాల వరకు ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్న సంగతిని ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆర్.రాజ్యలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కె.కళావతి, చింతపల్లి ఏడీఆర్ డా.అప్పలస్వామి, జిల్లా వ్యవసాయ అధికారి ఆర్.అన్నపూర్ణ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ఎస్.మన్మధరావు, డీఈ శివన్నారాయణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఇతర ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు రెడ్ క్రాస్ వితరణ

నెల్లిమర్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మండలంలోని ఒమ్మి గ్రామ అగ్ని బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయనగరం బ్రాంచ్ చైర్మన్, కార్యదర్శి ఆదేశం మేరకు రేషన్ సరుకులు, దుస్తులు సహాయ సామగ్రిని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబల్ల శ్రీరాముల నాయుడు, జనసేన పార్టీ నాయకుడు అంబాల అప్పలనాయుడు, తహసీల్దార్ కే శ్రీకాంత్, జిల్లా రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ సీ.హెచ్. మన్మథరావు, డి.గౌరి,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్యంలో 'స్వచ్ఛ' విప్లవం

### ఎనిమిది పంచాయతీలకు చెత్త సేకరణ ఆటోల పంపిణీ

### స్వయంగా ఆటో నడిపి ఉత్సాహాన్ని నింపిన కలెక్టర్

కురుపాం, ఫిబ్రవరి7ప్రభాతవార్త

మన్యంలో 'స్వచ్ఛ' విప్లవం మొదలయిందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం కురుపాం ఎంపీడీఓ కార్యాలయం వద్ద చెత్త సేకరణ ఆటోలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరితో కలిసి జిల్లా కలెక్టర్ వాహనాలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చెత్త సేకరణ ఆటోను నడిపి అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచారు. కేవలం మాటలతో కాకుండా, పనితోనే సందేశం ఇవ్వాలని ఆయన చాటి చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఇల్లూ తడి-పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణను సులభతరం చేయాలని కోరారు. పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మన్యం జిల్లాలోని పలు మండలాలకు ప్రభుత్వం కేటాయించిన చెత్త సేకరణ ఆటోలను పంపిణీ చేసుకుంటున్నట్లు చెప్పారు. మొత్తం 8 తడి, పొడి చెత్త సేకరణ ఆటోలను కేదారిపురం (గుమ్మలక్ష్మీపురం), జియ్యమ్మవలస, కల్లికోట, విక్రంపురం (కొమరాడ), సంబర (మక్కువ), పాచిపెంట, సీతంపేట మరియు కురుపాం ప్రాంతాలకు కేటాయించడం జరిగిందని అన్నారు.

### ప్రజా ఉద్యమంగా మారాలి - ఎమ్మెల్యే జగదీశ్వరి

ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే మన్యం జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, అదొక ప్రజా ఉద్యమంగా మారాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, తహశీల్దార్ కె.జయ, ఎంపీడీఓ జె. ఉమామహేశ్వరి, మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్ మరియు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్ ..ఎమ్మెల్యే బోనెల



పార్వతిపురం, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:

ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ను అన్నారు. శనివారం టిడిపి పార్టీ కార్యాల యంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, విద్యుత్ సమస్యలు, ఉద్యోగాలు, తల్లికి వందనం, భూ సమస్యలు కాలువలు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను సంబంధిత అధికారులు పరిశీలించాలని అధికారులను ఎమ్మెల్యే సూచించారు. అలాగే మండలం గిరిజన గ్రామాలకు రోడ్లు మంజూరు చేసినందుకు ఆ ప్రాంత గిరిజన ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

## శర వేగంగా పైప్ లైన్ మరమ్మత్తు పనులు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయతీ లో సుమారు 6 వార్డులకు త్రాగునీరు సరఫరా చేసే పైప్‌లైన్ దెబ్బతినడంతో, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మత్తు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎం.ఎల్. ఏ లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు జనసేన నాయకులు అప్పికొండ రవికుమార్ ఏఈ, మున్సిపల్ సిబ్బంది తో సమన్వయం చేసుకుంటూ మరమ్మత్తు పనులను వేగవంతం చేయించారు.వేసవి కాలం సమీపిస్తున్నందున త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాగ మాధవి ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందేలా అధికారులతో నిరంతరం పర్యవేక్షణ చేశారు. పైప్‌లైన్ మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి, నీటి సరఫరా సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా అప్పికొండ రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.

## కమిటీ ఆమోదంతోనే సంత రెన్యువల్

దత్తిరాజేరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



అధికారుల కమిటీ సభ్యులు ఆమోదంతోనే సంత రెన్యువల్ చేయడం జరుగుతుందని మండల పంచాయతీ అధికారి మనోరమ తెలిపారు శనివారం పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతనమానాపురం సంత లో వివిధ శాఖ అధికారులతో సంత రెన్యువల్ నిమిత్తం సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో ఆయా శాఖ అధికారులు సంత నిర్వాహకులకు కొన్ని సమస్యలు తెలియజేశారు ప్రధానంగా సంతలో సీ.సీ కెమెరాలు పెట్టించాలని అలాగే ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా నలుగురు ప్రైవేట్ వ్యక్తులను పోలీసులకు హెల్ప్ చేయాలనీ వీధిలైట్లు వేయాలని ఎస్సై జయంతి సంతనిర్వాలకు తెలిపారు సంత నుండి పశువులు ఎవరికి అమ్ముతున్నారు తెలపాలని తహసిల్దార్ హరి కిరణ్ సంత యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు అధికారులు చెప్పిన నిబంధనలు అన్ని చేసామని సంత యాజమాన్యం తెలపగా రెన్యువల్ కోసం అధికారులు రికార్డులు మీద సంతకాలు చేయడం జరిగిందని సంత నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు సొంత నిర్వాహకులు పాల్గొన్నారు.



## సర్వసభ్య సమావేశంలో అధికారులపై ధ్వజం

### ప్రజలను తప్పుతో పట్టిస్తున్నారు..100 అడుగుల రోడ్డుకు తీర్మానం

మక్కువ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ మర్రిపారమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మండల జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు అధికారులపై ధ్వజమెత్తారు. రోడ్డు నిర్మాణం లో జరుగుతున్నటువంటి పరిణామాలపై ప్రజలను అధికారులు తప్పుతో పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ఇదివరకే తమ ప్రభుత్వంలో మార్కింగ్ వేసిన స్థలాన్ని వదిలేసి ఇప్పుడు కొత్త కొలతలు ఎందుకని ప్రశ్నించారు. రహదారి కోసం ఆర్ అండ్ బి అధికారులు గతంలో సేకరించిన 100 అడుగుల స్థలాన్ని వదిలేసి 80 అడుగులు రోడ్డు నిర్మించడానికి గల కారణాలు అడిగారు. రోడ్డు విస్తరణ చేపడితే తాము కూడా స్వాగతిస్తున్నామని అన్నారు. రోడ్డు విస్తరణ ఆర్ అండ్ బి స్థలం ఉన్నంతవరకు భూమిని కేటాయించి ప్రభుత్వం ఎంత నిర్ణయిస్తుందో అంతవరకు కాలువలు నిర్మించాలని సూచించారు. ఇప్పుడు ప్రభుత్వ స్థలాన్ని విడిచిపెట్టి రోడ్డు నిర్మించడం వలన రోడ్ల పైన భవనాలు నిర్మించే అవకాశం లేకపోలేదని దాని వలన రానున్న రోజుల్లో మళ్లీ ఇబ్బందులకు గురవాల్సి వస్తుందన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు. ఇంతవరకు గుత్తేదారు ఎవరో తెలియకుండానే శంకుస్థాపన ఎందుకని ఆర్ అండ్ బి అధికారుల వద్ద నిధులు లేనట్టు ఏమన్నా లిఖితపూర్వకంగా నివేదిక ఇచ్చారా ఐటీడీఏలో పనులు చేయడానికి అనుమతులు ఉన్నాయని ఆయా శాఖల అధికారులను ప్రశ్నించారు.

## ప్రధాన రహదారికి శంకుస్థాపన చేసిన మంత్రి

### 2.65 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు

మక్కువ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



మండలంలోని నూతన రహదారుల నిర్మించడానికి 60 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. శనివారం 2. 65 లక్షల నిధులతో చేపట్టనున్న మక్కువ మజ్జి గౌరమ్మ గుడి నుండి సంబర ప్రధాన ప్రధాన రహదారికి ఆమె శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో ఇదివరకే అభివృద్ధి చేద్దామనుకున్న అభివృద్ధి పనులకు తీర్మానాలు లేనందున అవి నిలిచి పోయాయని ఈ రహదారికి అందువలననే ప్రత్యేక జీవోను విడుదల చేసి గిరిజన సంక్షేమ శాఖ నుండి ఈ నిధులను తెప్పించడం జరిగిందన్నారు. అందుకే తమ సొంత శాఖ నుండి నిధులు మంజూరు చేశామని చేసేది ఏమీ లేకపోయినా 40 ఏళ్ళు ఇండస్ట్రీ అని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఏమీ లేదన్నారు. తాను మంత్రి అయ్యాక నియోజకవర్గంలో జీరో నుండి అన్ని పనులు చేసుకోవచ్చాన ని తెలిపారు. మక్కువ అంటే తనకు ఎక్కువ అభిమానం ఉందన్నారు. మజ్జి గౌరీ గుడి నుండి ప్రధాన నాలుగు రోడ్ల కూడలి వరకు 60 అడుగులు, కూడలి నుంచి సంబర ప్రధాన రహదారి వరకు 80 అడుగులు చొప్పున రహదారి నిర్మాణం చేపడుతామన్నారు.



## ప్రతి గిరిజన గ్రామానికి రహదారి సౌకర్యం

కొమరాడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలం లో మర్రిగూడ నుంచి కస్తూరు గ్రామం వరకు రూ 4 కోట్ల రూపాయల తో నిర్మించ తలపెట్టిన రహదారి పనులను మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శేఖర్ పాత్రుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు నిర్మించాలన్న లక్ష్యంతోనే కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ రహదారులను సకాలంలో పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్లు ,ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం -మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌లి

విజయనగరం, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. 20 సూత్రాల కార్యక్రమంపై సమీక్ష అనంతరం శనివారం ఆయన కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పాలనను పర్యవేక్షిస్తూ, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, రెవెన్యూ సేవలు తదితర రంగాల్లో ర్యాంకులు కేటాయిస్తు, అభివృద్ధిలో జిల్లాల మధ్య అంతర్గత పోటీ పెడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా ప్రజాభిప్రాయాన్ని నిత్యం తెలుసుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండా ప్రతీ మూడు నెలలకోసారి కలెక్టర్లతో సమావేశాలను నిర్వహిస్తూ జిల్లాల ప్రగతిపై సమీక్షిస్తున్నారని తెలిపారు. వాటికి అనుగుణంగా జిల్లా ర్యాంకును మెరుగు పరిచేందుకు తమవంతు కృషి చేస్తున్నామని చెప్పారు. దీనికోసం ప్రతీనెలా జిల్లాలో సమీక్షా సమావేశాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా గతం కంటే 40 శాతం అధికంగా, ఈ ఏడాది సుమారు 4.53 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అంతేకాకుండా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం త్వరలో 100 టన్నుల పోర్టిఫైడ్ కెర్నర్ రైస్ రానుందని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు. వచ్చేవారం మరో 200 టన్నులు వస్తుందన్నారు. సుమారు వెయ్యి టన్నుల కెర్నర్ రైస్ అవసరమని, దానిని తెప్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు.

8-2 pg 9.2.qxd:8-2 pg 9.2.qxd 1/1/02 6:10 AM Page 1



# చికెన్‌తో కొత్త రుచులు.

ఇంట్లో చికెన్ ఉంటే.. దాంతో పులుసు పెట్టాలా లేదా వేపుడు చేయాలా అని ఆలోచిస్తాం లేదా గబగబా బిర్యానీ వండేస్తాం. కానీ చికెన్‌తో అవే కాదు మరికొన్ని రుచులూ చేసుకోవచ్చు.

## అచారీ చికెన్



**కావలసినవి :** చికెన్ : అరకేజీ, ఎండుమిర్చి: నాలుగు, ధనియాలు: రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు: పావు టేబుల్ స్పూను, జీలకర్ర : టేబుల్‌స్పూను, మెంతులు: పావు చెంచా, సోంపు : ఒకటిన్నర చెంచా, ఉల్లిముక్కలు-కప్పు, టొమాటో ముక్కలు: ముప్పావుకప్పు, నూనె : రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం వెల్లుల్లి: టేబుల్‌స్పూను, పసుపు: పావుచెంచా, కారం: ఒకటిన్నర చెంచా, చక్కెర: ఒకటిన్నర చెంచా, పెరుగు: అరకప్పు, ఆవకాయ గుజ్జు: టేబుల్‌స్పూను, కొత్తిమీర తరుగు: పావుకప్పు, అల్లం తరుగు-చెంచా.

**తయారీ విధానం :** ఎండుమిర్చి ధనియాలు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, సోంపు నూనె లేకుండా వేయించి తీసుకోవాలి. చల్లారాక మిక్సీలో పొడి చేసుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి నూనె వేసి, వేడయ్యాక ఉల్లిముక్కలు అల్లంవెల్లుల్లి ముద్ద, ముందుగా చేసుకున్న పొడి వేయాలి. రెండు నిమిషాలయ్యాక టొమాటో గుజ్జు, కారం, పసుపు, తగినంత ఉప్పు, చక్కెర వేసి బాగా కలిపాలి. అన్నీ వేగాక గిలకొట్టిన పెరుగు, దాని తరువాత చికెన్ ముక్కలు, అరకప్పు వేణ్నీళ్లు పోయాలి. చికెన్ పూర్తిగా ఉడికాక ఆవకాయ గుజున

## చెట్టినాడ్ పెప్పర్ చికెన్..

**కావలసినవి :** చికెన్: అరకేజీ, జీలకర్ర: చెంచా, ధనియాలు: రెండు చెంచాలు, ఎండుమిర్చి: అయిదు, మిరియాలు: మూడుచెంచాలు, దాల్చినచెక్క: చిన్న ముక్క, యాలకులు: నాలుగు, సోంపు: చెంచా, ఎండుకొబ్బరిపొడి: పావుకప్పు. అల్లం: చిన్నముక్క, వెల్లుల్లి రెబ్బలు: పది, నూనె: అరకప్పు, బిర్యానీ ఆకులు: రెండు, ఆవాలు: చెంచా, ఉల్లిపాయ ముక్కలు : రెండు కప్పులు, పచ్చిమిర్చి తరుగు : చెంచాకరివేపాకు రెబ్బలు : రెండు, టొమాటోగుజ్జు: ఒకటిన్నర కప్పు, ఉప్పు : తగినంత, కారం: రెండు చెంచాలు, పసుపు: చెంచా, చింతపండుగుజ్జు: రెండు చెంచాలు, కొత్తిమీర తరుగు : రెండు చెంచాలు.



**తయారీ విధానం :** జీలకర్ర, ధనియాలు, ఎండుమిర్చి, మిరియాలు, దాల్చిన చెక్క, యాలకులు, సోంపు, ఎండుకొబ్బరి, అల్లం, వెల్లుల్లి రెబ్బలు వేయించి, చల్లారాక అన్నీ మిక్సీలో గ్రైండ్ చేయాలి. అదే బాణలిలో బిర్యానీ ఆకులు, ఆవాలు వేసి వేగాక ఉల్లిముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు వేసి వేయించాలి. చికెన్ ముక్కలు వేసి కాసేపు వేయించి రుబ్బిన మసాలా టొమాటో గుజ్జు, ఉడికించి దించేముందు కొత్తిమీర చల్లాలి.

## చికెన్ రోస్ట్

**కావలసినవి :** చికెన్: కెజి, పసుపు-పావుచెంచ్చా, కారం: పావు చెంచా, ధనియాలపొడి: పావుచెంచా, వెల్లుల్లి ఎంబ్బలు అయిదు, పచ్చిమర్చి : అయిదు, ఉప్పు: తగినంత, ఉల్లిపాయలు: మూడు, టొమాటో : ఒకటి (పేస్టులా చేసుకోవాలి) కరివేపాకు రెబ్బలు : మూడు, గరంమసాలా: పావుచెంచా, మిరియాలపొడి పావుచెంచా, నిమ్మకాయ: ఒకటి, నూనె : వేయించేందుకు సరిపడా.

**తయారీ విధానం :** చికెన్ కడిగి చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. తగినంత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రానినన చికెన్ ముక్కలపైన వేసి బాగా కలపాలి. గంటతరువాత స్టౌమీద బాణలి పెట్టి టేబుల్ స్పూను నూనె వేసి ఉల్లిపాయ ముక్కలు వేయించుకుని తీసుకోవాలి. అదే బాణలిలో కప్పు నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి తీసు కోవాలి. బాణలిలో రెండు టేబుల్‌స్పూన్ నూనె వేసి మిగిలిన పచ్చిమిర్చి, కరివేపాకు వేయించాలి. నిమిషం తరువాత టొమాటో గుజ్జువేసి, ముందుగా వేయించుకున్న చికెన్ ముక్కల్ని వేయాలి. చికెన్ ముక్కలకు టొమాటో గుజ్జు పట్టాక ఉల్లిపాయ ముక్కలు గరంమసాలా, మిరియాల పొడి మిలిగిన నిమ్మరసం చేసి బాగా కలిపి రెండు నిమిషాలయ్యాక దింపేయాలి. ◻



# పల్లె నుంచి కేన్స్ వరకూ..



నెలసరిలో సింథటిక్ ప్యాడ్స్ వాడటం వల్ల ఎన్ని సమస్యల్లో...ఆ బాధలు ప్రత్యక్షంగా అనుభవించిన గీత పోలంకి అవగతమే. అందుకే వీటికి ప్రత్యామ్నాయాలు వెతకడం మొదలు పెట్టింది. ఆ కారణంగా తనకు దొరికిన పరిష్కారమే 'యూనీప్యాడ్స్' సంస్థ ప్రారంభానికి కారణమైంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆమె ప్రయాణంలో విశేషాలివి..

గుజరాత్‌లోని ఓ వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగింది. ఇది నెలసరి సమయంలో తీవ్రమైన కడుపు నొప్పిని కలిగించి, నడవడం, కూర్చోవడం, చివరికి లోదుస్తులు ధరించాలన్నా కూడా ఇబ్బంది పడేదట గీత దీనికి తోడు సింథటిక్ ప్యాడ్స్‌ను ఉపయోగించడం వల్ల ఇన్ఫెక్షన్ పెరిగేది. గీత సమస్యను అర్థం చేసుకున్న ఆమె తల్లి పాతకాలపు పద్ధతిలో కాటన్ వస్త్రాన్ని వాడమంది. మొదట దానికి నిరాకరించినా వాడిన తర్వాత నొప్పి, దద్దుర్ల నుంచి కాస్త ఉపశమనం లభించిందట. దాంతో శానిటరీ ప్యాడ్స్ వల్ల తనకీ, పర్యావరణానికీ కలిగే హాని తగ్గించాలనుకుంది. అప్పుడే క్లాత్‌తో రీయూజబుల్ ప్యాడ్‌లను తయారుచేయాలనుకుంది. సొంత గ్రామమైన వెరావాల్లోనే తయారీని ప్రారంభించాలనుకుంది గీత. అందులో భాగంగానే గుజరాత్‌లోని మారుమూల గ్రామాలకు వెళ్లి అక్కడ సౌకర్యాల లేమి, ఇతర సమస్యల గురించి అవగాహన తెచ్చుకుంది. ఈ అవసరాలనే అక్కడి మహిళలు నెలసరి సమయంలో పాటించే అసురక్షిత శిక్షణను తెలుసుకుందామె. సింథటిక్ ప్యాడ్స్‌కి అంత ఖర్చుపెట్టలేక, రోజుమొత్తం ఒకే శానిటరీ నాప్కిన్లు ఉపయోగించేవారు కొందరైతే, ప్రయాణాలప్పుడు మాత్రమే ఉపయోగించేవారు. ఇంకొందరు. పైగా ధర కూడా ఎక్కువ అందుకే యూనీప్యాడ్స్ పర్యావరణహితంగానే కాక, సాధారణ మహిళలకూ అందుబాటులో ఉండాలనుకుంది. ఎన్నో రీసర్చ్‌లు చేసి తయారీ గురించి అవగాహన తెచ్చుకుంది. కానీ, ఎలాంటి అనుభవం లేని గ్రామీణ మహిళలతోనే వీటిని తయారుచేయాలి. కాబట్టి వాళ్లకి అర్థమయ్యేలా చెప్పేందుకు ఎక్కువ సమయం పట్టిందట. ఎన్నో ట్రయల్స్, టెస్టింగులు తర్వాత 2018లో మార్కెట్లోకి యూనీప్యాడ్స్ తీసుకొచ్చిందామె. గ్రామీణ మహిళలకు వీటిని కుట్టడంలో శిక్షణ ఇస్తూనే, వాడకంపై అవగాహన కల్పించే సదస్సులను ఏర్పాటుచేస్తుంది గీత. ఆ స్ఫూర్తితోనే.. యూనీప్యాడ్ మొత్తం ప్రయాణాన్ని ఒక డాక్యుమెంటరీగా రూపొందించినది. అది 'కేన్స్ క్రియేటివిటీ సిల్వర్ గ్లాస్ లయన్' అవార్డును గెలుచుకుంది. ఆ స్ఫూర్తితోనే స్కూల్ మైల్స్ పేరుతో గుజరాత్, రాజస్థాన్‌లోని 1000 మంది స్కూలు బాలికలకు బ్యాగ్స్, రీయూజబుల్ ప్యాడ్స్, సబ్బు, హాట్‌వాటర్ ప్యాక్, లోదుస్తులతో కూడిన ఓ కిటును అందిస్తోంది. పీరియడ్పై అవగాహన కల్పిస్తుంది. దీంతోపాటు కాలేజీ, స్కూళ్లలో ఆన్‌లైన్ సెమినార్లు అవగాహన సదస్సులను ఏర్పాటుచేస్తుంది గీత. ◻

# ఆత్మహత్య వద్దు..ప్రార్థించు చాలు

ఇటీవల ఆత్మహత్యలు అధికం అవుతున్నాయి. వారం రోజుల క్రితం హైదరాబాద్‌లో ఓ తల్లి తన ఇద్దరు టీనేజ్ పిల్లలతో ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిణి, పిల్లలు ఇంటర్ చదువుతున్నారు. ఆర్థికపరమైన, కుటుంబపరమైన సమస్యలు ఏమీ లేవు. మరి ఎందుకని ఆత్మహత్యకు పాల్ప డిందో తెలియదు. విచారణలో వాస్తవం ఎప్పుడైనా బయట పడుతుంది సరే. కారణాలు ఏవైనా ఈమధ్యకాలంలో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు సమస్యకు పరిష్కారం చావేననుకుంటున్నారు. సమస్య ఉంటే దానికి పరిష్కారం ఉంటుంది. పరిష్కారం లేని సమస్య అంటూ ఏదీ లేదు. సరే బైబిల్ 'ఆత్మహత్య' ను ఏమాత్రం సమర్థించదు. 'అధికముగా దుర్మార్గపు పనులు చేయకుము, బుద్ధిహీనముగా తిరుగవద్దు, నీ కాలమునకు ముందుగా నీ వేల చనిపోదువు?' (ప్రసంగి 7:17). దేవుడు ప్రతివారికి ఒక కచ్చితమైన ఆయుష్షును ఇస్తాడు. ఎంతవరకు బతకాలినో అంతవరకే జీవిస్తాం. కానీ మన దేహానికి మనం ఎలాంటి హాని తలపెట్టకూడదు. బైబిల్‌లో యోనా అనే ప్రవక్త ఉన్నాడు. దేవుడికి అవిధేయంగా ప్రవర్తించినప్పుడు దేవుడు సముద్రంలో తుఫానును పుట్టించాడు. యోనాకు తెలుసు ఆ తుఫాను తన అవిధేయతవల్లే వచ్చిందని. ఓడ నాయకులతో తనను ఎత్తి సముద్రంలో పడేవేయమన్నాడు (యోనా 1:12). ఎందుకని యోనా తానే ఓడ నుంచి సముద్రంలో దూకేయవచ్చు కదా? యోనాకు తెలుసు, ఆత్మహత్య చేసుకోకూడదని. అలాగే ఏలీయా కూడా చనిపోవాలను కున్నప్పుడు దేవుడికే ప్రార్థించాడు. 'ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్థన చేసెను' (1 రాజులు 19:4). అని ప్రార్థించాడు. యోనా, ఏలీయా ఇద్దరూ గొప్ప ప్రవక్తలే. చనిపోవాలను కున్నప్పుడు ఆత్మహత్య చేసుకోలేదు. దేవుడికే విన్నవించుకున్నారు. కాబట్టి ప్రభువును విశ్వసించే వారు ఎవరైనా కష్టాలు, బాధులు ఎన్ని ఎదురైనా ఆత్మహత్య అనే ఆలోచన రాకుండా చూసు కోవాలి. దేవుడిపై ఆధారపడాలి. ఆత్మహత్యను యేసుప్రభువు ఎట్టిపరిస్థితులో కోరుకోడు. మరణం వరకు మనం పోరాడాల్సిందే. కష్టాలు వచ్చినప్పుడు ప్రభువుపై విశ్వాసంతో ప్రార్థించాలి. అప్పుడే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. చావు పరిష్కారం కాదని, యేసుక్రీస్తే మన పరిష్కారకర్తని గుర్తించి, ఆయనపై ఆధారపడి జీవిద్దాం.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## 3-3-3 బ్రషింగ్

ఫ్యాషన్ నుంచి ఆరోగ్యం వరకూ ప్రతిదాంట్లోనూ వెల్నెస్ ట్రెండ్‌లు అనుసరిస్తారు కొరియన్లు. కెరటమాలు, పుయెన్సర్ల ప్రభావంతో మనమూ వాటిని అనుసరిస్తున్నాం. వాటిలో ఒకటే ఈ బ్రషింగ్ ట్రెండ్ నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి 3-3-3 పద్ధతిని అనుసరించారట కొరియన్లు. ఈ పద్ధతిలో రోజుకు మూడుసార్లు... అంటే మూడు పూటలా తిన్న తరువాత మూడు నిమిషాల బ్రష్ చేసుకుంటారు. దీనివల్లే కొరియన్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ క్రానిక్ డిసీజ్ నిర్వహించిన సర్వేలో నోటి అనారోగ్యాలు తగ్గినట్లు తేలింది. ముఖ్యంగా తరవాత నిద్రకి ముందు పళ్ల తోముకోవడం వల్ల చిగుళ్ల ఇన్‌ఫెక్షన్, వాపు నిద్ర అదుపులోకి వచ్చాయట. ఇలా రోజులో మూడుసార్లు బ్రష్ చేయడంవల్ల పంటిపై ఉంటే ఎనామిల్ పోతుందనే భయం అవసరం లేదంటున్నారు శాస్త్రవేత్తలు. మనం తినే ఆహారంలో ఉల్లి, వెల్లుల్లి వంటివీ తీపి తాలూకా అవశేషాలూ పళ్ల మధ్యలో ఇరుక్కుంటాయి. అవి మనం ఆహారం తిన్న కొన్ని నిమిషాల్లోనే కనిపించను వృద్ధి చేస్తుంది. దాంతో పంటి నొప్పి, చిగుళ్ల వాపులు, నోటి అల్సర్లు వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి, ఈ పాటిస్తే నోటి ఆరోగ్యం మెరుగుపడు తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ◻



## కుంగుబాటువల్లే అధిక నొప్పి !



పీరియడ్స్ సమయంలో భరించలేని నొప్పికి డిప్రెషనే కారణం అంటోంది ఓ రాజు అధ్యయనం. రుతుక్రమ సమయంలో నొప్పి, కుంగుబాటు... ప్రపంచవ్యాప్తంగా మహిళలపైన తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కానీ వాటి మధ్య సంబంధం ఏంటో అర్థం కాకుండా ఉండేది. ఆ విషయాన్ని తెలుసుకునేందుకు యూకే, చైనాకు చెందిన శాస్త్రవేత్తల బృందం ప్రయత్నించింది. డిప్రెషన్కు కారణమయ్యే కొన్ని రకాల జన్యువులే రుతుక్రమంలో నొప్పికి కారణమవుతున్నాయా అనే కోణంలో పరిశోధన చేపట్టింది. అందుకోసం ఐరోపా, తూర్పు ఆసియాకు చెందిన ఆరు లక్షల మంది నుంచి జన్యు డేటా సేకరించారు. తర్వాత బయోఇన్ఫర్మేటిక్స్ సాయంతో డిప్రెషన్, రుతుక్రమ నొప్పికి దారితీసే నాడీకణ వ్యవస్థల్ని అన్వేషించారు. ఈ అధ్యయనంలో డిప్రెషన్కి కారణ మవు తున్న జన్యువుల్లో కొన్ని పీరియడ్స్ సమయంలో నొప్పినీ కలిగిస్తున్నట్లు గుర్తించారు. భావోద్వేగాల్లో మార్పు వచ్చినప్పుడు పొత్తుకడుపులో నొప్పి 50 శాతం పెరుగుతున్నట్లు చెబుతున్నారు. నిద్రలేమితో బాధపడే వారిలో వీటిమధ్య సంబంధం ఇంకాస్త ఎక్కువనీ తెలిపారు. తద్వారా మానసిక ఆరోగ్యం, రుతుక్రమ సమయంలో నొప్పి మధ్య సంబంధం ఉన్నట్టు తేల్చారు. ★

# 'నాగబంధం' పవర్ ఫుల్ ఫస్ట్ లుక్



పాన్ ఇండియా మూవీ ఖినాగబంధంఖి నుంచి అబ్దాలిగా ఫైటర్ ఫేమ్ రిషబ్ సాహ్నీ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్ విరాట్ కర్ణ హీగా అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'నాగబంధం' ఈ వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నెల15న మహా శివరాత్రి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ చిత్ర టీజర్ విడుదల కానుంది. దీనికి ముందు, ఈ ఇతిహాస కథనంలోని మరో కీలక పాత్ర ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారుబాలీవుడ్ 'ఫైటర్'లో తన అద్భుత మైన ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్న రిషబ్ సాహ్నీ నాగబంధంలో ఆఫ్ఘన్ సుల్తాన్ అబ్దాలి పాత్రను పోషించాడు. 1750లో బ్యాక్ డ్రాప్ లోని ఈ చిత్రంలో భారత్‌లో అబ్దాలీ చేసిన దండయాత్రలు, దేవాలయాల దోపిడీ, అపార సంపద కోసం అతడు చేసిన క్రూర ప్రయత్నాలను చూపించబోతున్నారు.ఫస్ట్ లుక్ పోస్టర్ పవర్ ఫుల్ గా వుంది. మంచుతో కప్పబడిన యుద్ధభూమిలో తుఫాన్ వాతావరణం మధ్య, భారీ రక్తంతో మచ్చలపడ్డ గొడ్డలిని చేతబట్టి యుద్ధానికి దూసుకెళ్తున్న అబ్దాలీగా రిషభ్ కనిపిస్తారు. అతని వెనుక భారీ సైన్యం, 'నాగబంధం'లో అబ్దాలీని ఆశ, క్రూరత్వంతో నడిచే వ్యక్తిగా కనిపించనున్నారు. హిమాలయాల్లో దాగి ఉన్న మిథికల్ నాగబంధాన్ని స్వాధీనం చేసుకోవడానికి, బ్రాహ్మణులు, పిల్లలు సహా ఎందరి ప్రాణాలనైనా బలి చేయడానికి వెనుకాడని వ్యక్తిగా ఈ పాత్ర ఉండబోతోంది. రిషభ్ నటనపై దర్శకుడు అభిషేక్ నామా ప్రశంసలు కురిపించారు."రిషభ్ చేసిన నటన చూస్తే, అబ్దాలీనే తెరపై జీవించినట్టుగా అనిపిస్తుంది. ఈ క్లిష్టమైన పాత్రలో అతడు అద్భుతంగా నటించారు"

# 'శ్రీ చిదంబరం గారు' హృదయాలకు హత్తుకుంటుంది: ఆనందం వ్యక్తం చేసిన టీమ్




శ్రీమతి. చింతా వరలక్ష్మీ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన 'శ్రీ చిదంబరం' వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా వినయ్ రత్నం దర్శకుడు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం అందరి హృదయాలను హత్తుకుంటూ ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఈసందర్భంగా చిత్ర యూనిట్ బ్లాక్‌బస్టర్ థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు వినయ్ రత్నం మాట్లాడుతూ ఈ రోజు నా సక్సెస్‌కు కారణం నా టీమ్. ఈ వేదికపై ఈ రోజు నేను ఉండటానికి, సినిమా జనాల్లో రావడానికి ప్రధాన కారణం మా నిర్మాత గోపాల కృష్ణారెడ్డి గారు. ఈసినిమాకు ప్రీమియర్స్ దగ్గర నుంచే మంచి ఫీడ్‌బ్యాక్ వస్తుంది. ఇప్పుడు సినిమా విడుదల తరువాత అందరి నుంచి మంచి స్పందన వస్తోంది. కానీ ఇంకా ఆడియన్స్ నుంచి మరింత సపోర్ట కావాలి. ఈ సినిమా చూసి మలయాళం నుంచి అప్రిషియేషన్ వస్తుంది. ఇంతకు ముందు తెలుగు నుంచి మలయాళ వాళ్లకు ప్రశంసలు వచ్చేవి. ఇప్పుడు మా సినిమాకు మలయాళం నుంచి ఫోన్స్ వస్తున్నాయి. సినిమా చూసిన వాళ్లు మీ మౌత్‌టాక్‌తో మరింత మందికి చెప్పండి. ఈ సినిమా ఈరోజు ఇంత అప్రిషియేషన్ వస్తుందంటే మా టెక్నిషియన్స్ కూడా కారణం. వాళ్లకు నా కృతజ్ఞతలు అన్నారు.చింత గోపాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొత్త టీమ్‌తో చేసిన సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తే నాకే ఆశ్చర్యమేసింది. సినిమా చూసిన వాళ్లు బాగుందని ఫోన్ చేస్తున్నారు. కొత్త టీమ్ అంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేశారు. ఈ విజయానికి కారణమైన అందరికి థ్యాంక్స్. నిర్మాతగా ఈ సినిమా కమర్షియల్‌గా కూడా హ్యాపీగా ఉన్నాను. మా ప్రయత్నంలో ఉన్న నిజయితీని గుర్తించారు. త్వరలో మరో కొత్త దర్శకుడితో మరో సినిమాతో మీ ముందుకు వస్తాను అన్నారు.

తెర

# 'యుఫోరియా'ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు: డైరెక్టర్ గుణశేఖర్



భూమిక ప్రధాన పాత్రలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం'యుఫోరియా. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాతలుగా సెన్సేషనల్ డైరెక్టర్ గుణ శేఖర్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న విడుదలైంది. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సక్సెస్ సెలబ్రేషన్స్‌లో.. .డైరెక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ 'యుఫోరియా' మూవీ సినిమాకు మార్నింగ్ షో నుంచే మంచి ప్రశంసలు వస్తు న్నాయి. ఈ టైటిల్ చూసి యూత్ వస్తారని అనుకు న్నాను. అయితే ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా వస్తున్నారు. అన్నారు.పృథ్వీ అడ్డాల మాట్లాడుతూ ఉదయం నుంచి 'యుఫోరియా' మూవీకి వస్తోన్న రెస్పాన్స్ చూసి చాలా హ్యాపీగా చూసిన ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్ అందరూ సినిమాను ఎంజాయ్ చేస్తున్నామని అప్రిషియేట్ చేస్తు న్నారు. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ 'యుఫోరియా' సినిమా చూసిన తర్వాత ఆడియెన్స్ నాకు చేస్తోన్న ఫోన్స్ చూసి చాలా హ్యాపీగా అనిపిస్తుంది. అన్నారు. ◻

# 'గాయపడ్డ సింహాం' టీజర్ 9న రిలీజ్



డిఫరెంట్ ఎంటర్టైనర్స్‌తో అలరిస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్ డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి మరో యూనిక్ మూవీతో రావోతున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ నటిస్తున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న పవన్ సాదినేని సమర్పి స్తున్న ఈ చిత్రాన్ని కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్ , జీ స్టూడియోస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. గాయపడ్డ సింహం అనే టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం ఆకట్టుకునే పోస్టర్ ద్వారా సినిమా మూడ్ , నేపథ్యాన్ని ప్రజెంట్ చేస్తోంది. రివాల్వర్, డొనాల్డ్ ట్రంప్‌ను పోలి ఉన్న క్యారికేచర్, నటరాజ కాంపస్ బాక్స్ ఇవన్నీ ఆసక్తికరంగా వున్నాయి. ఈ అంశాలు పొలిటికల్ సెటైర్, క్రైమ్, హాస్యం కలగలిసిన ఎంటర్టైనర్ ని సూచిస్తున్నాయి. "నవ్వకండి! ఇది చాలా సీరియస్ మేటర్!"అనే ట్యాగ్‌లైన్ మరింత హిలేరియస్ గా వుంది. టీజర్ ఫిబ్రవరి 9న విడుదల కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటిస్తుండగా, విష్ణు ఓయి, హర్షవర్ధన్ ,శుభలేఖ సుధాకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.విద్యా సాగర్ చింత సినిమాటోగ్రఫీని, స్వీకర్ అగస్తి సంగీతాన్ని అందిస్తున్నారు, విప్లవ్ నైషధం ఎడిటర్ ప్రొడక్షన్ డిజైన్ చంద్రిక గొర్రెపాటి, కథను సూర్య ప్రకాష్ జోస్యుల అందించారు.

# 'అమరావతికి ఆహ్వానం' పాట విడుదల




అమరావతికి ఆహ్వానం సినిమా నుండి దుం దుం డియ్యాల పాట విడుదల లుంబిని పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సాంగ్ రిలీజ్ చేసిన చిత్ర యూనిట్ శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, హరీష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన సినిమా 'అమరావతికి ఆహ్వానం' ఈ మూవీలో సీనియర్ నటులు అశోక్ కుమార్, భద్రమ్, జెమిని సురేష్, నాగేంద్ర ప్రసాద్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డైరెక్టర్ జీవీకే ఈ మూవీని తెరకెక్కించారు. ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి గారి నిర్మాణ సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణ లో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ సినిమాను నిర్మిం చారు. 'అమరావతికి ఆహ్వానం' సినిమా ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల Exactly రాబోతుంది.జెమినీ సురేష్ మాట్లాడుతూ "అమరావతికి ఆహ్వానం మూవీలో ఫస్ట్ టైమ్ ఒక డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమాలో ఒక పిచ్చివాడి పాత్రలో నేను కనిపి స్తాను..మ్యూజిక్ డైరెక్టర్ పద్మనాబ్ భరద్వాజ్ మాట్లాడుతూ ఈ సినిమాలో దుం దుం డియ్యాల సాంగ్ ఒక సెలబ్రేషన్ మోడ్‌లో వచ్చే పాట...లిరిసిస్ట్ ఉమా వంగూరి యూఎస్ లో ఉంటారు. అమరావతికి ఆహ్వానం మా లైట్ హౌస్ బేనర్‌లో వస్తోన్న ఆరవ చిత్రం..దర్శకుడు జీవీకె చెప్పిన బడ్జెట్‌లో సినిమా కంప్లీట్ చేశారు.

# 'ఇట్లు అర్జున' స్పెషల్ పోస్టర్ రిలీజ్



స్టార్ డైరెక్టర్ వెంకీ కుడుముల ఖిఇట్లు అర్జునఖితో నిర్మాణంలోకి అడుగుపెడుతున్నారు, వాట్ నెక్స్ట్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఇది అతని మొదటి వెంచర్. 'న్యూ గై ఇన్ టౌన్' అనిష్ హీరోగా మహేష్ ఉప్పల దర్శకత్వంలో, అనస్వర రాజన్ హీరోయిన్ గా ఈ సినిమా రూపొందుతోంది. అక్కినేని నాగార్జున వాయిస్ ఓవర్ ఇచ్చిన టైటిల్ గ్లింప్స్‌తో ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. అనిష్ పుట్టిన సందర్భంగా ఒక ప్రత్యేక పోస్టర్, వీడియో విడుదల చేశారు.పోస్టర్‌లో అనీష్ కూల్ అండ్ చార్మింగ్‌గా కనిపించారు. కొత్తగా విడుదలైన వీడియోతో మేకర్స్ ఆ పాత్ర వెనుక ఉన్న యాక్టర్ పై ఫోకస్ చేశారు. ఫైండింగ్ అర్జున వాల్యూమ్ 1 వీడియో ఒక క్యారెక్టర్‌ను పరిచయం చేయడమే కాదు ఆ క్యారెక్టర్‌లోకి వెళ్ళడానికి అనీష్ చూపించిన కమిట్మెంట్ మైండ్‌సెట్‌ను ఆవిష్కరిస్తుంది. ఫైండింగ్ అర్జున వాల్యూమ్ 1 అనీష్‌ను మరో డెబ్యూ నటుడిగా మాత్రమే కాదు తన కళపై ఉన్న నిజాయితీని, నటన ద్వారానే తనను తాను నిరూపించుకోవాలనే తపనను ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రానికి ఎస్ తమన్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రఫీని రాజా మహదేవన్ నిర్వహిస్తున్నారు, అనీష్ కేవలం అర్జున్ పాత్రలో నటించలేదు, అర్జున్‌గా మారేందుకు పూర్తిగా తనను తాను సిద్ధం చేసుకున్నాడని అర్జున వాల్యూమ్ 1 వీడియో స్పష్టం చేస్తోంది.



## ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ బోధన

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉత్తమ బోధన సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి అన్నారు. 2026 ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు గాను శనివారం పురపాలక బాలికోన్నత పాఠశాల, ఇచ్ఛాపురం మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇచ్ఛాపురంలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నవ్యశ్రీ మాట్లాడుతూ గతంతో పోలిస్తే తమ కళాశాలలో మెరుగైన విద్య అందుతుందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన కారణంగా జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నట్లు చెప్పారు. కేవలం బాలికలకు మాత్రమే తమ కళాశాలలో ప్రవేశాలుంటాయని ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులతో పాటు వృత్తి విద్య కోర్సు ఎంపీహెచ్‌డబ్ల్యు ఉందన్నారు. అధ్యాపకులు ఎన్.బాపూజీ, ఆర్.యుగంధర్ చౌదరి, బి.కరుణాకరరావు, ఎస్.రజనీకుమారి, వై.జనార్ధనరావు పాల్గొన్నారు.

## తారు రోడ్డు పనులు ప్రారంభం



కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

కంచిలి మండలం మకరాపురం గ్రామపంచాయతీ కొరికానపుట్టుగ నుండి జన్నిపుట్టుగ గ్రామం మెయిన్ రోడ్ వరకు తారు రోడ్ పనులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు ప్రారంభించారు. తెలుగుదేశం నాయకులు తమరాల శోభన్‌బాబు, బంగారు కూరయ్య, జగదీష్ పట్నాయక్, అశోక్, జ్ఞానారావు, పిలక చిన్నబాబు, బొడ్డ హరిబాబు గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.



## రేషన్ డిపో డీలర్‌పై చర్యలు తీసుకోండి

కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ బోనమాలి రేషన్ డీలర్ డిపోను ప్రభుత్వం ఆదేశించిన సమయానికి తెరవకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని డీలర్‌పై చర్యలు తీసుకోవాలని భోగబేని సర్పంచ్ గణప సింహాచలం, గ్రామస్తులు వినతిపత్రంను తహసిల్దార్ ఎన్.రమేష్‌కు అంద జేశారు. ఈ డీలర్ రేషన్ డిపోను సమయానుసారంగా తీయకుండా రేషన్ కార్డుదారులకు ఇబ్బందులకు గురి చేస్తుందని సరుకులు సరైన సమయంలో అండగా నిరుపేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రేషన్ డిపో డీలర్‌పై చర్యలు తీసుకోవాలని అలాగే ఫిర్యాదును ఉన్నతాధికారులకు కూడా పంపుతున్నట్లు తెలిపారు.

## సహలాలపుట్టుగ మాజీ సర్పంచ్ ఊర్మిళ మృతి



కవిటి, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

మండలం సహలాలపుట్టుగ పంచాయతీ మాజీ సర్పంచ్ గొనియా ఊర్మిళ ప్రధాన్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఊర్మిళ ప్రధాన్ గతంలో ఐదు సంవత్సరాలు పాటు సర్పంచ్‌గా పని చేశారు. ఈమె భర్త కూడా గతంలో సహలాలపుట్టుగ పంచాయతీ సర్పంచ్‌గా ఉండడంతో పాటు ప్రస్తుతం దునియా ఊర్మిళ ప్రధాని కోడలు లక్ష్మీ ప్రధాని కూడా ప్రస్తుత సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నారు. ఊర్మిళ ప్రధాని మృతి పట్ల పంచాయతీ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈమె మృతి తీరని లోటు అన్నారు. ఈమె మృతి పట్ల వైసీపీ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు భగవాన్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బాలల హక్కులపై చట్టసభల్లో సుదీర్ఘ చర్చలు జరపాలి



### శాసన సభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

బాలల హక్కులపై చట్టసభల్లో సుదీర్ఘ చర్చలు జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం ఆమదాలవలస లోని ఆయన కార్యాలయంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కమిటీ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తమ్మినేని సీతారాం చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం తమ్మినేని సీతారాం మాట్లాడుతూ బాలల సంరక్షణ దేశానికి కీలకమన్న విషయాలను యావత్ సమాజంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఏ కోణంలో పరిశీలించినా పిల్లల హక్కుల ఉల్లంఘనలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అలాగే వావి వరుసలు మర్చిపోయి స్వంత కుటుంబ సభ్యులే లైంగిక వేధింపులు, దాడులు జరుపుతుండడం సభ్యసమాజం తలదించుకునేలా చేస్తోందని అన్నారు. పెద్దలకు ఎటువంటి హక్కులు కల్పించబడ్డాయో పిల్లలకు అవే మాదిరి సమాంతర హక్కులున్నాయన్నారు. ఇవి పూర్తిగా అమలు జరగాలంటే కేంద్ర, రాష్ట్రాల చట్టసభల్లో పూర్తి సమయం కేటాయించేందుకు చర్యలు ముమ్మరం చేయాలని కోరారు. అలాగే చట్టబద్ధ కేంద్ర, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్లపై రాజకీయ నీడలు,ఒత్తిడులు లేనప్పుడే వారి సంపూర్ణ హక్కులు కాపాడవచ్చని అన్నారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రూపొందించిన వార్షిక క్యాలెండర్ వినూత్నంగా ఉందని అన్నారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు గొండు ధనలక్ష్మి మాట్లాడుతూ తమ ఫోరం పిల్లల హక్కుల పరిరక్షణలో భాగంగా ముందస్తు అనుమతుల్లో ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలకు దరఖాస్తులు చేశామన్నారు.అలాగే ఫోరం సేవలను త్వరితగతిన రాష్ట్ర వ్యాప్తం చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ పిల్లలు వారి మనసుల్లో దాగి ఉన్న అనేక సమస్యలను ఎవరికీ చెప్పుకోలేం న్నారు. అటువంటి వారిని దగ్గరయ్యేందుకు ప్రణాళికా చట్టబద్ధ అడుగులుతో ముందడుగు వేస్తామని, పిల్లలకు ఉపయుక్తంగా ఉండే ఈ వార్షిక క్యాలెండర్‌ను వివిధ జిల్లాల్లో ఆవిష్కరణకు చేసి విద్యార్థులకు చేరువ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తొగరాం గ్రామ పంచాయతీ సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ, వైఎస్సార్ సీపీ యువ నేత తమ్మినేని చిరంజీవి నాగ్,చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం శ్రీకాకుళం ప్రతినిధులు కొత్తకోట శ్రీనివాస్, మొదలవలస వాసుదేవ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టువదలని విక్రమార్కుడు రామారావు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఏపీపీఎస్సీ ఫలితాలలో ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన సంతబొమ్మాళి మండలం, శివరాం పురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టు రామారావు మాస్టర్ పట్టు వదలని విక్రమార్కుడని ఏపీసీపీసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టర్ అన్నారు. శనివారం రామారావును దుశ్శాలువతో సన్మానించి భగవద్గీత పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాస్టర్ మాట్లాడుతూ రామారావు తన పట్టుదలతో కృషితో ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించి అందరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. విద్యారంగంలో ఉంటేనే ఉంటూనే పట్టు వదలకుండా శ్రమించి ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. తన ఎదుగుదలకు సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు సన్మానించిన ఏపీసీపీసే రాష్ట్ర ఉపాధ్యక్షులకు రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 2.24 కోట్లతో ఏడు పంచాయతీ భవనాల నిర్మాణం : పిఆర్ ఎఈ కళ్యాణదుర్గ

వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

మండలంలో 2 కోట్ల 24 లక్షల రూపాయలతో ఏడు పంచాయతీ భవనాల నిర్మాణం జరుగుతున్నా యని పంచాయతీ రాజ్ ఎఈ డి.కళ్యాణదుర్గ తెలిపారు శనివారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మూలలంక, కంబరవలస, ఎం.రాజపురం, కుంబిడి, ఇచ్ఛాపురం, యు. వెంకంపేట, కుమ్మరి గుంట, పెదగదబవలస గ్రామాలలో పంచాయతీ భవనాలు మంజూరయ్యవ న్నారు. ఈ నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 12 లక్షలు ఆర్ ఏఆర్‌వైపె ఎస్ఏ పథకం కింద 20 లక్షలు మొత్తం ఒక్కో భవనానికి 32 లక్షల రూపాయల వంతున నిధులు మంజూరయ్యమన్నారు. అయితే ఇంతవరకు కంబర వలస, ఎంరాజపురం, కుంబిడి ఇచ్ఛాపురం, పెదగదబవలస గ్రామాలలో నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. మిగిలిన చోట్ల ప్రారంభం కావాల్సి ఉందన్నారు. అలాగే మండలానికి 8 వెల్నెస్ సెంటర్లుకు భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యామన్నారు. ఇందులో పనస నందివాడ, తెట్టంగి, వీరఘట్టం 2, 3, 4 సచివాలయాలు చినగోర కాలనీ దశమంతపురం చిదిమి గ్రామాలు ఉన్నాయన్నారు. వీరఘట్టం నాలుగవ సచివాలయంలోని వెల్నెస్ సెంటర్‌కు 36 లక్షలు మంజూరు కాగా, మిగిలిన వాటికి ఒక్కొక్క దానికి 55 లక్షల రూపాయలు వంతున నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారు. వీటన్నిటికీ టెండర్లు పూర్తి కాగా వీరఘట్టం నాలుగో సచివాలయంలో వెల్నెస్ సెంటర్ భవన నిర్మాణం పనులు ప్రారంభమయ్యామన్నారు. మిగిలినవి ప్రారంభం కావలసి ఉందన్నారు. ఈ పనులన్నీ మార్చి 15 నాటికి పూర్తి కావాల్సి ఉందని కళ్యాణదుర్గ తెలిపారు.

## పెద్దలోగిడిలో రూ.11.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు



పాతపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) చొరవతో మండలంలోని పెద్దలోగిడి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా సుమారు రూ.11.50 లక్షల ఉపాధి హామీ (ఎంజీఎన్ ఆర్ఈజీఎస్) నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సీనియర్ టీడీపీ నాయకులు ధర్మాన దశరథ పర్యవేక్షణలో ఈ నిర్మాణపు పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చిరకాలంగా ఉన్న మురుగునీటి సమస్యను పరిష్కరించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్యే గోవిందరావు ఆదేశాల మేరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల్లో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు ఇప్పుడు పరిష్కారం అవుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గోవిందరావుకు, దశరథకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్‌లో జీఎంఆర్ఐటి విద్యార్థులకు ప్రథమ బహుమతి



రాజాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

విజయవాడలో నిర్వహించిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ గ్రాండ్ ఫైనల్స్‌లో జీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రాజాం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారని ఎంఎంఆర్ఐటి ప్రిన్సిపాల్ డా. సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి. ప్రసాద్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఏపీఎస్‌సీహెచ్ఈ పది ప్రాబ్లెమ్ స్టేట్మెంట్లపై నిర్వహించిన ఈ పోటీలలో దేశం నలుమూలల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొనగా, ఒక్కొక్క ప్రాబ్లెమ్ స్టేట్మెంట్ నుంచి 12 టీంలను ఫైనల్ పోటీలకు ఎంపిక చేశారని, అందులో తమ విద్యార్థులు రూపొందించిన క్వాంటమ్ స్టేట్ విజులైజర్ అనే ప్రాజెక్ట్‌కు ప్రథమ బహుమతి లభించిందని, ఈ ప్రాజెక్ట్ ద్వారా క్విబిట్స్, సూపర్‌పొజిషన్, ఎంటాంగిల్‌మెంట్ వంటి క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక భావనలను సులభంగా, దృశ్యరూపంలో అర్థం చేసుకోవచ్చునని, తమ విద్యార్థుల ప్రాజెక్ట్ ద్వారా సామాన్యులు సైతం క్వాంటం టెక్నాలజీ అంశాన్ని అర్థం చేసుకోగలరని జ్యూరి సభ్యులు అభిప్రాయపడినట్లు అయన తెలిపారు. శుక్రవారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్‌సిహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి విజేతలకు జ్ఞాపికలను అందజేయగా, శనివారం జరిగే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.50,000 నగదు బహుమతి, పతకాలు తమ విద్యార్థులకు అందజేశారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు జ్యూరీ నుంచి విశేష ప్రశంసలు లభించడంతో తమ విద్యార్థులకు ఐబీఎం ద్వారా 6 నెలల ఇంటర్న్‌షిప్‌తో పాటు క్వాంటమ్ వ్యాలీ ఐబీఎం ప్లేస్‌మెంట్ అవకాశాలు కూడా దక్కాయని తెలిపారు. ఈ పోటీలో తమ విద్యార్థులు ఆర్.సాయి వివేక్, వి.దినేష్, కె.శివ శంకర్, ఎం.వెంకట కృష్ణ, అబ్దుల్ యూనస్, పి.రాజేశ్వరి పాల్గొన్నారని, ఈ ప్రాజెక్ట్‌కు సీఎస్ఈ అధ్యాపకుడు డి.గణేష్ మెంటార్‌గా వ్యవహరించారని తెలిపారు. జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.జె.గిరీష్, సీఎస్ఈ విభాగాధిపతి డా. ఏ.వి.రమణ విద్యార్థులను అభినందించారు.

## ఎమ్మెల్యే రవికుమార్ స్క్రిప్ట్ చదవడం కాదు అంతరాత్మను ప్రశ్నించుకోండి

### వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్



ఆముదాలవలస, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

తిరుమల లడ్డు ప్రసాదంపై కూటమి ప్రభుత్వం చేసిన నీచమైన రాజకీయాలు ఇప్పుడు సీబీఐ విచారణతో బట్టబయలయ్యాయని, ఈ పాపంలో భాగస్వాములైన వారు ప్రజలకు సమాధానం చెప్పలేక అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ మండిపడ్డారు. శనివారం వైయస్సార్ కార్యాలయంలో రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ అబద్ధాల పునాదులపై కూటమి రాజకీయం చేస్తోందని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు కేవలం రాజకీయ లబ్ధి కోసం కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రసాదంపై విషం చిమ్ముతున్నారని అన్నారు. లడ్డులో జంతువుల కొవ్వు, పంది మాంసం, చేప నూనె కలిశాయని వారు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని నేడు కేంద్ర సంస్థల దర్యాప్తులో తేలిపోయిందని అన్నారు. కూటమి నాయకులు తిరుమల లడ్డు విషయంలో చేసిన ఈ మహా పాతకాన్ని వారి స్వార్థపూరిత రాజకీయం కోసం ప్రజలకు అంటిస్తున్నారని, అందులో భాగంగానే మీరు వారిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని ఎమ్మెల్యే రవికుమార్‌పై మండిపడ్డారు. మీ అంతరాత్మకు తెలుసు మీరు చేస్తున్నది మహాపాపమని, ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను గమనించి, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి వైఎస్సార్ సీపీపై ఎదురుదాడి చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు తన పద్ధతి మార్చుకోవాలని, అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టడం మానేసి, తిరుమల ప్రతిష్టను దిగజార్చేలా తప్పుడు ప్రచారం చేసినందుకు భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. రాజకీయం కోసం దేవుడిని వాడుకోవడం మహాపాపమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస మున్సిపాలిటీ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు పొదుగు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి సత్యం, దకరవలస పంచాయతీ సర్పంచ్ సురవరపు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## మన్యం కళావేదికపై 'కథా సమ్మేళనం', 'థింసా' నృత్య పోటీలు

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి

వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మన్యం కళావేదికపై ఈ నెలలో రెండు ప్రధాన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడించారు. గిరిజన సంస్కృతిని, కళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని అన్నారు. మన్యం సంస్కృతి, అభ్యుదయ భావాలు, నైతిక విలువలను ప్రతిబింబించేలా లఘు కథల పోటీ కథా సమ్మేళనం ఈ నెల 13వ తేదీన సాయంత్రం 4:00 గంటలకు మన్యం కళావేదికపై ఉంటుందన్నారు. ఆసక్తి గల రచయితలు తమ కథలను 2 పేజీలకు మించకుండా రాయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు తమ వివరాలను మరియు కథలను ఈ నెల 10వ తేదీలోపు నోడల్ ఆఫీసర్ రాజు ఫోన్/వాట్సాప్ నంబర్ : 99499 64997కు పంపాలని తెలిపారు. వచ్చిన కథలలో ఉత్తమమైన వాటిని సమ్మేళనానికి ఎంపిక చేస్తామని తెలిపారు. అలాగే ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి థింసా నృత్య పోటీలు మన్యం కళావేదికపై జరగనున్నాయని అన్నారు. ఈ పోటీలు కేవలం గ్రామ స్థాయి బృందాలకు మాత్రమే నిర్వహించబడతాయని అన్నారు. కావున ప్రతీ గ్రామం నుంచి థింసా బృందాలు తమ వివరాలను నోడల్ ఆఫీసర్ రాజు ఫోన్/వాట్సాప్ నంబర్ : 99499 64997కు పంపి నమోదు చేసుకోవడంతో పాటు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఈ పోటీల్లో పాఠశాల బృందాలకు, విద్యార్థులకు అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కావున ఈ రెండు పోటీల్లో ఆసక్తి గల గిరిజన కళాకారులు, రచయితలు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## 50 సెంట్లు చెరుకు పంట అగ్నికి ఆహుతి



సంతకవిటి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

మండలంలో గరికపాడు గ్రామంలో వావిలపల్లి రమణ చెరుకు పంట మూడు ఎకరాలలో వేశారు. అందులో 50 సెంట్లు చెరుకు అగ్నికి ఆహుతి అయింది. అదే గ్రామానికి చెందిన సింహాచలం అనే రైతు తన చెరుకు పంటను కోసి వేశారు. చెరుకు తొక్కుకి అగ్గిపెట్టడంతో గాలికి పక్కనున్న రైతు రమణ చెరుకు పైకి అగ్గి కొనసాకడంతో రమణ చెరుకు కాలిపోవడం జరిగింది. చెరుకు కాలిపోవడంతో రైతు లబోదిబోమంటూ ఏడుస్తున్నాడు. సుమారు 50,000 నష్టం జరిగి ఉంటుందని గ్రామస్తులు అంచనా వేస్తున్నారు.



## రైతులకు సంపూర్ణ భద్రత

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు ద్వారా రైతులకు సంపూర్ణ భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని సీనియర్ టీడీపీ కార్యకర్త నక్క కృష్ణ అన్నారు. శనివారం దంత గ్రామ సచివాలయం ఆవరణలో పలువురు రైతులకు డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. గత ప్రభుత్వంలో తప్పుగా వచ్చిన పాస్ పుస్తకాలు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎలాంటి తప్పిదాలు లేకుండా పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వీఆర్వో షణ్ముఖరావు, కార్యకర్తలు శిమ్మ వెంకటరావు తదితరులు ఉన్నారు.

## చెరువులు, కుంటలు నింపుకోండి...వృథా చేయవద్దు

### జిల్లా అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని వంశధార ప్రాజెక్టు నీటిని వినియోగించుకోవాలని, ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, వంశధార ప్రాజెక్టు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టు నీటిని విడిచి పెట్టాక చెరువులు, కుంటలు నింపుకుని కేవలం తాగునీటికే వాడుకోవాలని రైతాంగానికి స్పష్టం చేశారు. ఈ విషయమై క్షేత్ర స్థాయిలో రైతాంగానికి అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత విషయమై సానుకూలంగా ఆలోచించాలని ప్రజలను కోరారు. ప్రాజెక్టు నుంచి విడిచిపెట్టిన నీటితో చెరువులు, కుంటలు నింపుకోవాలని తద్వారా రానున్న వేసవి ఎద్దడి నివారించుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటలు నిండడంతో తాగునీటి అవసరాలు తీర్చుకునే నిమిత్తం మూగ జీవాలకు సైతం ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటిని వెంటనే విడిచిపెట్టాలని చెప్పారు. తద్వారా రానున్న కాలంలో నీటి ఎద్దడి నివారణ సాధ్యం కానుందని, అలానే నీటి వనరుల లభ్యత తక్కువగా ఉండడంతో ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కేవలం తాగునీటి అవసరాలకే ప్రాజెక్టు నీటిని వాడుకోవాలని, వ్యవసాయ అవసరాలకు వాడుకోవద్దని స్పష్టం చేశారు.

## మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు

రాజాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



డా.బి.ఆర్.అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా రాజాం బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజన సమాజ్ పార్టీ రాజాం నియోజకవర్గం ఇంచార్జ్ బొచ్చ బుద్ధుడు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు సిద్ధాంతాలకు, ఎంతగానో కష్టపడి కృషి చేసిన త్యాగమూర్తిగా గుర్తింపు తెచ్చుకున్న వీర వనిత అని కొనియాడారు. అంబేద్కర్ లండన్‌లో చదువు నిమిత్తం ఆర్థికంగా ఇబ్బం దుల కారణంగా పిడకలు అమ్మి ఆ సొమ్మును అంబేద్కర్ చదువుకు సమకూర్చిన మహా త్యాగిగా కొని యాడారు. ఆమె త్యాగాలను, స్ఫూర్తిని నింపే విధంగా ప్రతి భారత స్త్రీ ఆమె అడుగుజాడల్లో నడవా లని సూచించారు. బామ్సెప్ రాష్ట్ర కోఆర్డినేటర్ పేకేటి రామారావు, విశ్రాంతి ఎమ్మార్వో డి.రామ ప్పుడు, విశ్రాంతి ఏఏఓ జి.తవిటయ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు వి.పాపారావు, ఉపాధ్యాయులు ఎద్దు మురళి, జర్నలిస్టు కే.అన్నారావు, అంబేద్కర్ వాది, యన్.తిరుపతిరావు, అంబేద్కర్‌వాదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## శ్రీ సీతారామాలయ అభివృద్ధికి శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.15 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే



పాతపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలోని రౌతులక్ష్మీపురం గ్రామంలో శ్రీ సీతారామాలయం అభివృద్ధికి శ్రీవాణి ట్రస్టు ద్వారా 15 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రకటన ద్వారా తెలియజేశారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు గతంలో ఎమ్మెల్యే గోవిందరావును కలిసి ఆలయ అభివృద్ధి కొరకు వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు వెంటనే స్పందించి టీటీడీ దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా 15 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారు. ఈ నిధులతో భజన మండప నిర్మాణం చేపట్టనుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న గోవిందరావు నాయకత్వం ఆదర్శప్రాయమని వారు కొనియాడారు.

## శ్రీశ్రీశ్రీఎండల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు

### ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహా శివరాత్రి ఉత్సవాల బ్రోచర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, రవాణా, భద్రత వంటి అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవాల సమయంలో క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు చేయడంతో పాటు శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. మహా శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ, పోలీస్, రెవెన్యూ సహా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు



కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

కొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో విషాదంలో ఉన్న కుటుంబాలను లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు శనివారం పరామర్శించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల పరిధిలోని నేరడి పంచాయతీలోని జోగిపాడు గ్రామంలో కాగితాపల్లి నంబెళ్ళ తల్లి ఇటీవల మరణించగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే కంటి ఆపరేషన్ చేయించుకున్న రాయల సూర్యనారాయణను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన లుకలాపు నీలయ్య భార్య ముత్యాలమ్మ ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. అలాగే మెట్టూరుకి చెందిన కిల్లి కుమారస్వామి తండ్రి అనారోగ్యంతో మరణించిన భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన పప్పు అమ్మాయమ్మ మృతి పట్ల కూడా విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కొత్తూరు మండల కేంద్రానికి చెందిన తాటికొండ భగవాన్ తండ్రి ప్రసాద్, బ్రెయిన్ ట్యూమర్‌తో మరణించిన విషయం తెలుసుకున్న ప్రసాదరావు, వెంటనే వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోయిలాపు సంజీవరావు, బోర శ్రీరాములు, గేదెల భాస్కరరావు, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, బుద్ద ఆదినారాయణ, మడపాన రామరాజు మరియు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ

### మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో టెక్కలి నియోజకవర్గంలో 25రహదారులకు నిధులు మంజూరు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలలోని గ్రామీణ మహర్దశ వచ్చింది. ముఖ్యంగా పల్లె దారులకు పండుగొచ్చిందని చెప్పాలి. నియోజక వర్గంలోని నాలుగు మండలాలలో సుమారు రూ 22కోట్లుతో 25గ్రామీణ రహదారులు అభివృద్ధికి మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో నిధులు మంజూర య్యాయి. గ్రామాలు అభివృద్ధికి రహదారులు అభివృద్ధి ధ్యేయంతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముందు చూపుతో ప్రతి పల్లె రహదారికి నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల విషయమై జరిగిన ఆందోళనలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారులు ఛిద్రమై ప్రమాదాలకు నిలయంగా మారాయి. కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు అందుకున్నాక రహదారులపై దృష్టి పెట్టింది. నియోజక వర్గంలో నాలుగు మండలాల గ్రామాల పరిధిలో అనుసంధాన రహదారులకు ప్రభుత్వం 22 కోట్ల రూపాయలు మంజూరు చేయడం శుభపరిణామం. మొత్తం 25 బీటీ రహదారులు నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫలితంగా పల్లెల రహదారుల పునర్నిర్మాణంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. పల్లెల ముఖచిత్రం మార్పు, ప్రగతి అన్నవి సాధ్యమై సానుకూల ఫలితాలు కనపడనున్నాయి. ఇందుకు తగ్గ రీతిలో యంత్రాంగాన్ని సమన్వయ పరుస్తూ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకుంటున్న చొరవ కారణంగా టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఇకపై మరింత జోరందుకుని, ఇక్కడి గ్రామీణ రహదారులకు మహర్దశ వచ్చింది.

## అనారోగ్యంతో ఉన్న టీడీపీ కార్యకర్తను పరామర్శించిన కలమట

కొత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త :



పార్టీ కార్యకర్తలే తమ కుటుంబ సభ్యులని, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలమట వెంకటరమణమూర్తి అన్నారు. మండలంలోని సిరుసువాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రామచంద్ర పాత్రో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న కలమట, శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రామచంద్ర పాత్రో ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న కలమట, చికిత్సకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి వస్తారని రామచంద్ర పాత్రోకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తమ నాయకుడు స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల రామచంద్ర పాత్రో కుటుంబ సభ్యులు కలమట కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలమట వెంకటరమణ మూర్తి వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధిని కలిసిన నారాయణమూర్తి

పాతపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.శ్యామల విశాఖపట్నం వచ్చిన సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు బి.నారాయణ మూర్తి మర్యాదపూర్వకంగా ఆమెను కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిస్థితుల గురించి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడం కోసం పలు అంశాలను ప్రస్తావించినట్లు నారాయణమూర్తి ప్రకటన ద్వారా తెలిపారు.

08-02pg10.qxd:08-02pg10.qxd 1/1/02 6:17 AM Page 1



# టెన్నిస్ ఆసియా కప్‌లో ఆకాష్ ఓటమి

**న్యూఢిల్లీ:** 2026 ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటిటిఎఫ్), ఆసియన్ టేబుల్ టెన్నిస్ యూనియన్ (ఎటిటియు) ఆసియా కప్‌లో నాకౌట్ దశలో ఉన్న భారత ఏకైక ప్యాడ్లర్ ఆకాష్ పాల్ 16వ రౌండ్‌లోనే నిష్క్రమించాడు. దీంతో ఆసియా కప్ నుండి భారత్ నిష్క్రమించినట్లయింది. శనివారం



చైనాలోని హైకౌలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఆకాష్ చైనాకు చెందిన ప్రపంచ నంబర్ 2 ఆటగాడు లిన్ షిడాంగ్ చేతిలో 9-11, 5-11, 9-11 తేడాతో వరుస గేమ్‌లతో ఓటమి పాలయ్యాడు. దీంతో వరుసగా రెండో ఎడిషన్‌లో భారతదేశం పతకం సాధించలేకపోయింది. ఖండాంతర పోటీలో భారత్ ప్లేయర్ల ప్రదర్శన ఖండాంతర పోటీలో భారత్ ప్లేయర్లు అంత ఆశాజనకమైన ప్రదర్శన ఇవ్వలేకపోతున్నారు. చేతన్ బాబూర్ (1997, 2000), మానికా బాత్రా (2022) మాత్రమే పతకాలు గెలుచుకున్నారు. దీనికి తగినట్లుగా ఈ సంవత్సరం భారతదేశం తమ అత్యుత్తమ జట్టును ఈ ఈవెంట్‌కు పంపలేదు. ఆకాష్ పాల్ వంటి యువకులకు అవకాశం ఇచ్చింది. ఆకాష్ టోర్నమెంట్‌లో మంచి ప్రదర్శన ఇచ్చాడు, గ్రూప్ దశలో ప్రపంచ 55వ ర్యాంకర్ చైనీస్ తైపీకి చెందిన ఫెంగ్ యిషిన్‌పై 3-2 తేడాతో విజయం సాధించి నాకౌట్ దశకు అర్హత సాధించాడు. చివరి గ్రూప్ మ్యాచ్‌లో ప్రపంచ 27వ ర్యాంకర్ చెన్ యువాన్యుపై అంకుర్ భట్టాచార్జీ అద్భుతమైన విజయం సాధించడం భారతదేశానికి మరో ప్రకాశవంతమైన అంశం, అయినప్పటికీ అతను గ్రూప్ దశ దాటి ముందుకు సాగలేకపోయాడు. మానికా బాత్రా, స్వస్తిక ఘోష్, స్నేహిత్ సురవాజ్జుల్లా కూడా గ్రూప్ దశ నుంచే నిష్క్రమించారు.

# విండీ సిటీ ఓపెన్‌లో.. అనహాత్, అభయ్ ఓటమి




**న్యూఢిల్లీ:** విండీ సిటీ ఓపెన్‌లో భారతదేశపు ప్రముఖ సింగిల్స్ ఆటగాళ్ళు అనహత్ సింగ్ మరియు అభయ్ సింగ్ రెండో రౌండ్‌లో నిష్క్రమించారు. భారత్ టీనేజ్ సంచలనం, 17 ఏళ్ల అనాహత్ బెల్జియంకు చెందిన ఏడో సీడ్, ప్రపంచ 10వ ర్యాంక్ క్రీడాకారిణి టిన్నే గిలిస్ చేతిలో ఐదు గేమ్‌ల ఉత్కంఠభరితమైన పోరాటంలో ఓడిపోయింది. బెల్జియన్ నంబర్ 1 ప్లేయర్ 49 నిమిషాల్లో 3-2 (6-11, 9-11, 11-4, 11-6, 11-4) తేడాతో ఓడించే సమయానికి అనాహత్ 2-0 ఆధిక్యంలో ఉంది. తొలి రౌండ్‌లో అనాహత్ 3-1 తేడాతో ఈజిప్టుకు చెందిన జీనా మికావీపై విజయం సాధించింది. గత వారం, అనాహత్ వాషింగ్టన్‌లో జరిగిన స్క్వాష్ ఆన్ ఫైర్ ఓపెన్ 2026ను గెలుచుకుంది, ఇది ఆమె తొలి పిఎస్ఎ స్క్వాష్ టూర్ కాంస్య స్థాయి టోర్నమెంట్. ఆమె మహిళల సింగిల్స్‌లో ప్రపంచ 19వ ర్యాంక్‌ను సాధించి కెరీర్‌లో అత్యధిక ర్యాంక్‌ను కూడా సాధించింది. మరోపక్క ప్రపంచ 29వ ర్యాంకర్ అభయ్ సింగ్ 0-3 తేడాతో ఈజిప్ట్‌కు చెందిన ప్రపంచ నం.1 ముస్తఫా అసల్ చేతిలో 8-11, 5-11, 7-11 తేడాతో 43 నిమిషాల పాటు జరిగిన పోటీలో పరాజయంపాలయ్యాడు. తొలి రౌండ్‌లో, అభయ్ ఈజిప్ట్‌కు చెందిన ఫేర్స్ డెస్సోకీని 3-1 తేడాతో ఓడించాడు. చికాగోలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న భారతీయులు అనహత్ మరియు అభయ్ మాత్రమే. అయితే ఈ ఇరువురు ఓటమితో నిష్క్రమించడంతో ఈ టోర్నీలో భారత్ ప్రచారం ముగిసినట్లయింది.

# బాక్సమ్ ఎలైట్‌లో ఫైనల్స్‌కు భారత్

## స్వర్ణం కోసం 12 మంది పోటీ

**న్యూఢిల్లీ:** స్పెయిన్), ఫిబ్రవరి 7, 2026 బాక్సమ్ ఎలైట్ ఇంటర్నేషనల్ 2026 చివరి రోజున భారత్‌కు చెందిన ఎనిమిది మంది మహిళా బాక్సర్లు, మరో నలుగురు పురుషులతో సహా 12 మంది ఫైనల్ పోరుకు అర్హత సాధించి, స్వర్ణ పతకాల కోసం పోటీపడతారు. స్పెయిన్‌లోని అలికాంటేలోని లా నుసియాలో శనివారం జరిగిన పురుషుల విభాగంలో సచిన్ సివాచ్ (60 కిలోలు) ఇంగ్లాండ్‌కు చెందిన జాక్ డ్రైడెన్‌పై మరో ఆధిపత్య విజయంతో తన అద్భుతమైన ప్రదర్శన కొనసాగించాడు. మహిళల విభాగంలో, ఒలింపిక్ పతక విజేత లవ్లీనా బోర్గోహైన్ (75) వేల్స్‌కు చెందిన రోజీ ఎక్లెస్‌పై ఏకగ్రీవ విజయంతో



ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఇక భారత మహిళలు అన్ని విభాగాలలో సెమీఫైనల్ విజయాలతో అద్భుతమైన ప్రదర్శనను కొనసాగించారు, ప్రీతి, పూనమ్ (5) విభాగంలో స్వర్ణం నిర్ధారించడంతో పాటు, టైటిల్ కోసం తలపడనున్నారు. మిగతా చోట్ల, మంజు రాణి (48), నీతు (51), ప్రియ (60), అరుంధతి చౌదరి (70), నైనా (80 కిలోలు) అందరూ అద్భుతమైన విజయాలతో ఫైనల్స్‌కు చేరుకున్నారు. అలాగే పురుషుల పోటీలో, దీపక్ (70), ఆకాష్ (75), అంకుష్ (80)



ఆధిపత్య ప్రదర్శనల ద్వారా ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఇక కజకిస్తాన్ ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ రజత పతక విజేత నూర్బెక్ ముర్సల్‌పై మొదటి రౌండ్‌లో ఆర్ఎస్‌సిని ఓడించడం ద్వారా దీపక్ సెషన్‌లో అత్యుత్తమ క్షణాలలో ఒకటి సృష్టించాడు.




# హిస్టరీలో 3 రికార్డులు

## టి 20 ప్రపంచకప్‌లో 172 రన్స్ తేడాతో భారీ గెలుపు

**న్యూఢిల్లీ:** అందరూ ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న టీ20 ప్రపంచకప్-2026 ప్రారంభమైంది. ఈ మెగా టోర్నీ కోసం భారత జట్టు డిపెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతుంది. ఈ పొట్టి ఫార్మాట్ లో ఒక్క ఇన్నింగ్స్, ఒక చిన్న స్పెల్, లేదా కేవలం ఒకే ఒక్క ఓవర్ కూడా రికార్డులను శాశ్వతంగా మార్చేయగలవనే సంగతి తెలిసిందే. అయితే, ఈ క్రమంలో ప్రస్తుతం అందరి చూపు టీ20 వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ బద్దలు కాని కొన్ని స్పెషల్ రికార్డులు ఉన్నాయి. తొలి ఐసీసీ టీ20ఐ ప్రపంచకప్ 2007లో జరిగింది. ఈ సమయంలో శ్రీలంక జట్టు కెన్యాపై 172 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. టీ20 చరిత్రలోనే అత్యంత ఏకపక్ష విజయాన్ని నమోదు చేసి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 6 వికెట్ల నష్టానికి 260 పరుగులు చేసింది. ఈమ్యాచ్ లో సనత్ జయసూర్య 44 బంతుల్లో 88 పరుగులతో విశ్వరూపం చూపించగా, మహేల జయవర్ధనే కేవలం 27 బంతుల్లో 65 పరుగులు సాధించాడు. చివర్లో జెహాన్ ముబారక్ 13 బంతుల్లోనే 46 పరుగులు చేసి స్కోరును మరింత పెంచాడు. అనంతరం లక్ష్య ఛేదనలో కెన్యా జట్టు శ్రీలంక బౌలర్ల ధాటికి తట్టుకోలేక 88 పరుగులకే కుప్పకూలింది. చమిందా వాస్, లసిత్ మలింగ, తిలకరత్నే దిల్షాన్ తలో రెండు వికెట్లు తీశారు. అలాగే మరో రికార్డ్ గురించి చెప్పాలంటే అదే సంవత్సరం అంటే 2007లో జరిగిన టీ20ఐ ప్రపంచకప్‌లో టీమిండియా స్టైలిష్ ప్లేయర్ యువరాజ్ సింగ్ చరిత్ర సృష్టించాడు. డర్బన్ వేదికగా టీ20 ప్రపంచకప్ హిస్టరీలో భారీ రికార్డ్ నమోదు చేశాడు. క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే స్పష్టమైన ఉద్దేశంతో ఆడిన యువరాజ్, కేవలం 12 బంతుల్లోనే తన అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. దాదాపు రెండు దశాబ్దాలు గడుస్తున్నా ఈ రికార్డు నేటికీ చెక్కుచెదరకుండా ఉంది. స్టువర్ట్ బ్రాడ్ వేసిన ఒకే ఓవర్‌లో వరుసగా 6 సిక్సర్లు బాదడం ఈ ఇన్నింగ్స్‌ను క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిపివేసింది. ఇక టీ20 క్రికెట్ అంటేనే పరుగుల వరద, భారీ సిక్సర్లు అని అందరూ అనుకుంటారు. కానీ, వీటికి భిన్నంగా న్యూజిలాండ్ పేసర్ లాకీ ఫెర్గూసన్ 2024 టీ20 ప్రపంచ కప్‌లో పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్‌లో ఒక అసాధ్యమైన రికార్డును నెలకొల్పాడు. తన కోటాలోని 4 ఓవర్లను వరుసగా మెయిడిన్లుగా వేసి ఆశ్చర్యపరిచాడు. అలాగే అసద్ వాలా, చార్లెస్ అమినీ, చాడ్ సోపర్ల వికెట్లను పడగొట్టిన ఫెర్గూసన్, ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా మ్యాచ్ ముగించాడు. టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఇలా నాలుగు ఓవర్లు వేసి ఒక్క పరుగు కూడా ఇవ్వని తొలి బౌలర్‌గా అతను చరిత్ర సృష్టించాడు.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో

# వలరివన్‌కు మహిళల రైఫిల్ కిరీటం

## టీమ్ విభాగంలో మరో స్వర్ణం



**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ 2026, మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ కిరీటాన్ని ఎలావెనిల్ వలరివన్ గెలుచుకుంది. శనివారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్వర్ణంలో ఎలావెనిల్ వలరివన్, మేఘనా సజ్జనార్ డబుల్ పోడియంను సాధించారు. ఫైనల్‌లో ఎలావెనిల్ 252.0 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలవగా, మేఘన 229.5 పాయింట్లు సాధించి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. జపాన్‌కు చెందిన మిసాకి నోబాటా 251.5 పాయింట్లతో రజతం గెలుచుకుంది. ఫైనల్‌లో మరో భారతీయుడు ఆర్య బోర్సే 209.0 పాయింట్లతో నాల్గవ స్థానంలో నిలిచాడు. ఎలావెనిల్, మేఘన, ఆర్య కలిసి జట్టు స్వర్ణం గెలుచుకున్నారు. సీనియర్ ఈవెంట్‌లో ఇషా సింగ్ (ఎయిర్ పిస్టల్) మరియు రుద్రాంక్ష పాటిల్ (ఎయిర్ రైఫిల్) తర్వాత ఎలావానిల్ భారతదేశానికి మూడవ వ్యక్తిగత బంగారు పతక విజేతగా నిలిచింది.

# అతి కష్టంపై పాకిస్థాన్ గెలుపు

**న్యూఢిల్లీ:** పసికూన నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో అతికష్టం మీద విజయం సాధించింది. ఒకానొక దశలో నెదర్లాండ్స్ విజయం ఖాయమని భావించినా, పాక్ లోయర్ ఆర్డర్ బ్యాటర్ అద్భుతం చేయడంతో కథ అడ్డం తిరిగింది. కొలంబోలో శనివారం 148 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ 18వ ఓవర్ ముగిసే సమయానికి 7 వికెట్లు కోల్పోయి కేవలం 119 పరుగులు మాత్రమే చేసింది. చేతిలో కేవలం 3 వికెట్లు మాత్రమే ఉండటం, క్రీజులో స్పెషలిస్ట్ బ్యాటర్లు లేకపోవడంతో పాక్ ఓటమి ఖాయమని అంతా అనుకున్నారు. అయితే 8వ నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఫహీమ్ అష్రఫ్ కేవలం 11 బంతుల్లో 29 పరుగులు బాది పాక్‌ను గట్టెక్కించాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (37) ఒంటరి పోరాటం చేశాడు. పాక్ బౌలర్లలో సల్మాన్ మీర్జా 3, మొహమ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్, సయ్యద్ అయూబ్ తలో 2 వికెట్లు పడగొట్టారు. స్టార్ పేసర్ షాహీన్ అఫ్రిదికి ఒక వికెట్ దక్కింది. లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ ఓపెనర్లు సాహిబ్‌జాదా ఫర్హాన్ (47), సయ్యద్ అయూబ్(24) ధాటిగా ఆడినప్పటికీ మిడిలార్డర్ కుప్పకూలింది. కెప్టెన్ బాబర్ ఆజం (15) మరోసారి నిరాశపరిచాడు. 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న పాకిస్థాన్‌ను ఫహీమ్ అష్రఫ్ తన మెరుపు ఇన్నింగ్స్‌తో గట్టెక్కించాడు. మూడు బంతులు మిగిలి ఉండగానే పాక్ లక్ష్యాన్ని ఛేదించింది.



**కిలో వెండి రూ.20 వేలు పెంపు**




# పసిడి ప్రియులకు ధరల షాక్

**ముంబయి, ఫిబ్రవరి 7:** పసిడి ప్రియులకు ధరలు మళ్లీ షాకిచ్చాయి. బంగారం, వెండి ధరలు రోజుకోలాగా హెచ్చు తగ్గులు అవుతున్నాయి. ఒకరోజు పెరుగుతుంటే ఇంకోరోజు తగ్గుతున్నాయి. ఇలా ధరలు దోబూచులాడుతున్నాయి. ఈరోజు మరోసారి భారీగా పుత్తడి ధరలు పెరిగిపోయాయి. శనివారం తులం గోల్డ్‌పై రూ.2,890 పెరిగితే కిలో వెండిపై రూ.10,000 పెరిగింది. దీంతో కొనుగోలుదారులు హడలెత్తిపోతున్నారు. తులం గోల్డ్‌పై రూ.3,150 పెరగడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,61,150దగ్గర ట్రేడ్ అయింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.2,650 పెరగడంతో రూ.1,43,550 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,170 పెరగడంతో రూ.1,17,450 దగ్గర ట్రేడ్ అవుతోంది. వెండి ధర కూడా భారీ షాకిచ్చింది. కిలో వెండిపై ఏకంగా బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2.80 లక్షల దగ్గర అమ్ముడవుతోంది. ఒకే రోజు రూ.20వేలు పెరిగింది. దేశంలోని ఇతర మార్కెట్లలో కూడా ఇవే ధరలు కొనసాగాయి. హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో కూడా కిలో వెండి ధర రూ.2. 80లక్షలుగానే ట్రేడ్ అవుతోంది.

# ఎస్‌బిఐ నికరలాభం రూ.21,876.04 కోట్లు!

**ముంబయి, ఫిబ్రవరి 7:** దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్బీఐ అక్టోబర్ డిసెంబర్ త్రైమాసికం ఫలితాల్ని వెల్లడించింది. శనివారం రోజు ఫలితాల్ని ప్రకటించగా ఏకీకృత ప్రాతిపదికన చూస్తే ఎస్బీఐ లాభం 14.08 శాతం పెరిగి రూ. 21,876.04 కోట్లుగా వచ్చింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో ఇది కేవలం రూ. 19,175.35 కోట్లుగా ఉంది. ఇక్కడ ఏకీకృత ప్రాతిపదికన ఆదాయం 10.60 శాతం మేర పెరిగి రూ. 1,85,648.33 కోట్లుగా నమోదైంది. ఇక స్టాండలోన్




ప్రాతిపదికన ఎస్బీఐ నికర లాభం ఏకంగా రూ. 21,028 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే లాభం ఏకంగా 24 శాతం పెరిగింది. అప్పుడు లాభం కేవలం రూ. 16,891.44 కోట్లుగానే ఉండేది. ఇక ఎస్బీఐకి ఒక త్రైమాసికంలో ఇదే అత్యధిక లాభం కావడం విశేషం. ఎస్బీఐ మొత్తం ఆదాయం ఈ సమీక్షా త్రైమాసికంలో 9.7 శాతం పెరిగి రూ. 1,40,914.65 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో ఆదాయం కేవలం రూ. 1,28,46739 కోట్లుగానే ఉండేది. ఇతర ఆదాయాల విషయానికి వస్తే ఎస్బీఐ నికర వడ్డీ ఆదాయం (వి॥) క్యూ3లో రూ. 45,190 కోట్లుగా నమోదైంది. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే 9 శాతం పెరిగింది. ఇక ఆపరేటింగ్ ప్రాఫిట్ 39.54 శాతం మేర పెరిగి రూ. 32,862 కోట్లుగా వచ్చింది. ఎస్బీఐ డిపాజిట్లు రూ. 57 లక్షల కోట్లకు చేరగా అడ్వాన్సెస్ రూ. 46 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇలా మొత్తం బిజినెస్ రూ. 103 లక్షల కోట్ల మార్కును దాటింది. ఎస్బీఐ షేరు విషయానికి వస్తే కొంత కాలంగా రాణిస్తూ వస్తోంది. మార్కెట్ ఒడుదొడుకులతో సంబంధం లేకుండా దూసుకెళ్తోంది. ఇటీవల ఫిబ్రవరి 3నే ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధరను రూ. 1089.80 వద్ద నమోదు చేసింది. ప్రస్తుతం షేరు ధర రూ. 1066 వద్ద ఉంది. స్టాక్ 52 వారాల కనిష్ఠ ధర చూస్తే రూ. 680 గా ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 9.84 లక్షల కోట్లుగా ఉంది. 6 నెలల్లోనే ఈ స్టాక్ ధర 32 శాతానికిపైగా పెరిగింది. ఏడాది వ్యవధిలో 45 శాతం పెరిగింది. ఈ క్రమంలోనే ఇన్వెస్టర్లకు మంచి లాభాలు వచ్చాయని చెప్పొచ్చు.



# ఇండో- యుఎస్ డీల్.. రెపోరేట్ ఎఫెక్ట్

## లాభాల్లోనే ఈ వారం మార్కెట్లు

**ముంబయి,ఫిబ్రవరి 7:** భారత స్టాక్‌మార్కెట్లు ఈవారం తీవ్ర ఒడిదొడుకులకు లోనైనప్పటికీ, చివరికి మంచి లాభాలతో ముగిశాయి. 2026-27 బడ్జెట్‌లో డెరివేటివ్‌లపై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ) పెంపుతో ఆరంభంలో బలహీనపడిన సూచీలు, అమెరికా భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం ప్రకటనతో అనూహ్యంగా పుంజుకున్నాయి. దేశీయ, అంతర్జాతీయ సానుకూల సంకేతాలు బడ్జెట్ భయాలను అధిగమించడంతో మదుపర్లలో విశ్వాసం పెరిగింది. ఫలితంగా వారం ముగిసేసరికి సెన్సెక్స్ 83,580.40 వద్ద, నిఫ్టీ 25,693.70 వద్ద స్థిరపడ్డాయి. అమెరికాభారత్ మధ్య ఉన్నత స్థాయి చర్చల అనంతరం భారత వస్తువులపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించడంతో మార్కెట్లలో కొనుగోళ్ల ఉత్సాహం పెరిగింది. దీనికి తోడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 5.25%వద్ద యథాతథంగా ఉంచుతూ, జీడీపీ వృద్ధి అంచనాలను పెంచడం సెంటిమెంట్‌ను మరింత బలపరిచిందని రెలిగేర్ బ్రోకింగ్ రీసెర్చ్ ఎస్‌వీపీ అజిత్ మిశ్రా తెలిపారు. 2026 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉంటుందని ఆర్బీఐ అంచనా వేయడం కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. దేశీయంగా కూడా సానుకూల సంకేతాలు అందాయి. జనవరి జీఎస్టీ వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 6.2 శాతం పెరిగి రూ.1.93 లక్షల కోట్లకు చేరాయి. మరోవైపు 2025లో భారత్‌చైనా ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయిలో 155బిలియన్ డాలర్లకు చేరినట్లు గణాంకాలు వెల్లడించాయి. రంగాల వారీగా చూస్తే, ధరల ప్రభావిత రంగాలు రియల్టీ, ఎనర్జీ, ఆటో షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. అయితే, ఐటీ రంగం మాత్రం ఈ వారంలో తీవ్రంగా నష్టపోయి మార్కెట్ కంటే బలహీనంగా నిలిచింది. మార్కెట్ విశ్లేషకుల ప్రకారం నిఫ్టీ 25,400 స్థాయి పైన ఉన్నంతవరకు సానుకూలంగానే కదలాడవచ్చు. ఒకవేళ ఈ స్థాయిని కోల్పోతే 25,100 వరకు దిగివచ్చే అవకాశం ఉంది. పైకి వెళ్తే, 26,000 స్థాయిని నిర్ణయాత్మకంగా అధిగమిస్తే 26,400 వద్ద ఉన్న రికార్డు గరిష్ఠాల వైపు పయనించవచ్చని వారు అంచనా వేస్తున్నారు. ఇక రానున్న రోజుల్లో, 2024ను బేస్ ఇయర్‌గా సవరించిన తర్వాత విడుదల కానున్న జనవరి వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) గణాంకాలపై ఇన్వెస్టర్లు దృష్టి సారించనున్నారు.

# సావరిన్ గోల్డ్‌బాండ్స్‌కు విమోచన ధరలు: ఆర్బీఐ




**ముంబయి, ఫిబ్రవరి 7:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సావరిన్ గోల్డ్ బాండ్స్ 2020-21 సిరీస్ ఎలెవెన్ బాండ్లకు ముందస్తు విమోచన ధర ప్రకటించింది. ఈ గోల్డ్ బాండ్లను 2021, ఫిబ్రవరి 9న జారీ చేయగా ఐదేళ్ల పూర్తయిన నేపథ్యంలో ముందస్తుగా విత్‌డ్రా చేసుకునే వారికి ఈ ధరల్ని ప్రకటించిందన్నమాట. సాధారణంగా గోల్డ్ బాండ్ స్కీమ్ కాల పరిమితి 8 సంవత్సరాలు అయినప్పటికీ ఐదేళ్ల తర్వాత ముందుగానే డబ్బులు తీసుకునేందుకు వీలు కల్పిస్తోంది. ఈ గోల్డ్ బాండ్లను కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్బీఐ జారీ చేస్తుంటుంది. ఇప్పుడు ఆ గోల్డ్ బాండ్లను రిడీమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇక్కడ బంగారం ధర ఈ కాల పరిమితిలో భారీగా పెరగ్గా ఆ మేరకు రిటర్న్లు వస్తాయని చెప్పొచ్చు. 2020-21లో ఈ సిరీస్ జారీ చేసినప్పుడు గోల్డ్ బాండ్ల ఇష్యూ ధర గ్రాముకు రూ. 4,912 గా ఉండేది. ఇక ఆన్‌లైన్‌లో అప్లై చేసి డిజిటల్ పేమెంట్ చేసిన వారికి గ్రాముపై రూ. 50 డిస్కౌంట్ లభిస్తుంది. ఈ లెక్కన గ్రాముకు రూ. 4,862 కే లభించింది. ఇప్పుడు ముందస్తు విమోచన ధరను గ్రాముకు రూ. 15,374 గా నిర్ణయించింది ఆర్బీఐ. ఇది మూడు రోజుల సగటు ధర ఆధారణంగా నిర్ణయిస్తుంటుంది.

ఇందుకోసం ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ ఐబిజెఏధరల్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ క్రమంలో గ్రాముపైనే రూ. 15,374 రూ. 4,862, రూ. 10,510 చొప్పున లాభం పొందారు. ఇది శాతం పరంగా చూస్తే ఏకంగా 216.2 శాతంగా ఉంటుంది. కనిష్ట ఒగ్రాము నుంచే గోల్డ్ బాండ్లను కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. అంటే అప్పట్లో రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ఈ క్రమంలో రూ. 3.16 లక్షలు వచ్చాయని చెప్పొచ్చు. ఇక్కడ ఇంకా వడ్డీని ప్రాతిపదికలోకి తీసుకోలేదు. అప్పట్లో ఈ గోల్డ్ బాండ్లపై వార్షిక ప్రాతిపదికన 2.50 శాతంగా వడ్డీ రేటును నిర్ణయించింది. ఈ లెక్కన రూ. 1 లక్షపై ఏటా రూ. 2500 వరకు వడ్డీ వస్తుంది. ఈ లెక్కన 5 సంవత్సరాలలో రూ. 12,500 కుపైనే వడ్డీ వచ్చింది. లక్ష పెట్టుబడిపై మొత్తంగా రూ. 3.30 లక్షలకుపైనే అందుకున్నారని చెప్పొచ్చు.

# వాణిజ్యం




## ఈ వారంలో ఐపిఒకు

# 2 కంపెనీలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఐపిఒల్లో ప్రైమరీ మార్కెట్‌లో రెండుమెయిన్ బోర్డు ఐపిఒలు వస్తున్నాయి. ఫ్రాక్టాల్ అనలిటిక్స్ రూ.2833.9 కోట్ల ఐపిఒకు వస్తోంది. ఆయేఫైనాన్స్ కూడా రూ.1010 కోట్లు నిధుల సమీకరించాలని నిర్ణయించింది. సోమవారం నుంచి మార్కెట్లకు రావచ్చని అంచనా. వచ్చేవారం ఈ మెయిన్‌బోర్డు ఐపిఒలపైనే ఇన్వెస్టర్ల నజర్‌పడింది. ఇకె ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో మరికొన్ని ఐపిఒలు మార్కెట్లకు వస్తున్నాయి. ప్రైమరీ మార్కెట్‌లో ఫ్రాక్టాల్ ఇష్యూదర రూ.857నుంచి రూ.900గా నిర్ణయించారు. కనీసంగా 16 షేర్లుకొనుగోలుచేయాలి. కనిష్టంగా రూ.14,400 పెట్టుబడులుపెట్టాలి. 12వ తేదీ షేర్లకేటాయింపులు జరుగుతుంది. 16వ తేదీ ఎక్చేంజిల్లో లిస్ట్ అవుతుంది. ఆయే ఫైనాన్స్ ఐపిఒపరంగా చూస్తే తొమ్మిదో తేదా ఇష్యూ ముగుస్తుంది. ఆఫర్‌ఫర్‌సేల్‌లో 23.3 మిలియన్ షేర్లు జారీచేస్తోంది. కొత్త ఇష్యూలో 55 మిలియన్ ఈక్విటీషేర్లుజారీచేస్తుంది. ఇష్యూదర రూ.122నుంచి రూ.129గా నిర్ణయించింది. కనిష్టంగా 116 షేర్లుకొనుగోలుచేయాలి. అంటే ఇన్వెస్టర్లు రూ.14,964 కనీసమొత్తం పెట్టుబడితో ఉండాలి. ఎస్ఎంఇ విభాగంలో మరుషికా టెక్నాలజీ రూ.26.97 కోట్లు ఇష్యూజారీ చేస్తోంది. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ లిస్టింగ్స్‌లోగ్రోవర్ జ్యూయెల్స్, బ్రాండ్‌మాన్ రిటైల్, బయోపాల్ కెమికల్స్ వస్తుంటే బిఎస్ఇలో పాన్ హెచ్ఆర్ సొల్యూషన్స్ వారాంతంలోనే ఎక్చేంజిల్లో లిస్ట్ అయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.